Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 210 Issue No : 210 | శుక్రవారం Friday | జూలై 17, 2026 17 JULY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



### పూరీ జగన్నాథుడి
## రథయాత్రలో తొక్కిసలాట

భువనేశ్వర్ : పూరీ జగన్నాథ రథ యాత్రలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా, సుమారు 200మందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. జగన్నాథుని రథయాత్ర బడా దండా (గ్రాండ్ రోడ్)కి చేరుకునే సమయానికి యాత్రికులు పోటెత్తారు శ్వాస తీసుకునేందుకు కూడా అవకాశం లేనంతగా జనాలు కిక్కిరిసి పోయారు. దీంతో పలువురు యాత్రికులు అస్వస్థతకు గురయ్యారు. స్పందించిన అత్యవసర సిబ్బంది పూరీ మెడికల్ ఆస్పత్రికి తరలించారు.

### ప్రతీ ప్రభుత్వ శాఖకూ
# ఓ ఫైనాన్షియల్ ప్లాన్



**నిరర్థకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం**

- మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు
- పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల
- పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధు,అమరావతి : భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదుపాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు చేపట్టి వేగంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు.

ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పరిశ్రమలు, మౌలికసదుపాయాలు, పురపాలక, టూరిజం, వైద్య కళాశాలలు, రహదారులు, సౌర విద్యుత్ లాంటి రంగాల్లో రూ. 1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టైయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని... ప్రతీ ప్రాజెక్టు వద్దా ఆర్థిక కార్యకలాపాలకు

2 పేజీలో..



### 'జగన్ 2.0 సూపర్ యాప్'ను ఆవిష్కరించిన
# వైఎస్ జగన్

**వైసీపీ కుటుంబ సభ్యుల కోసమే ఈ కొత్త యాప్ అన్న జగన్**

- తాడేపల్లిలో జరిగిన పార్లమెంటరీ పార్టీ భేటీలో ప్రారంభం
- యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- పార్టీ బలోపేతానికి డిజిటల్ వ్యూహంతో ముందుకెళ్తున్న వైసీపీ

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : వైసీపీ తమ శ్రేణులను బలోపేతం చేసే దిశగా డిజిటల్ బాట పట్టింది. ఇందులో భాగంగా, పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'జగన్ 2.0 సూపర్ యాప్'ను గురువారం ప్రారంభించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన ఈ యాప్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.ఈ యాప్‌ను వైసీపీ కుటుంబం కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు పార్టీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది.

2 పేజీలో..




### సిబిఎస్ఇ మూడు భాషల విధానం అమలుపై
## సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : సిబిఎస్ఇ మూడు భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది. 9వ తరగతి నుండి సిబిఎస్ఇ మూడు భాషల విధానం అమలు చేయడం సరైనదికాదని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

2 లో




## వైఎస్ఆర్‌సిపి నేత అంబటిపై కేసు

ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ : వైఎస్ఆర్‌సిపినేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదైంది. ముద్రగడ అంత్యక్రియల సమయంలో పోలీసుల విధులను ఆటంకం కలిగించినట్లు ఆయనపై కేసు నమోదు చేసినట్లు కిర్లంపూడి పోలీసులు గురువారం తెలిపారు.

2 లో



### ఎపి లిక్కర్ స్కాం కేసు నిందితులకు
## ఈడి కస్టడీ

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : ఎపి లిక్కర్ స్కాం కేసులో నింది తులకు నాంపల్లి కోర్టు మూడు రోజుల ఈడి కస్టడీ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు ఎపిఎస్ బిసిఎల్ మాజీ ఎండి వాసుదేవ రెడ్డి, రాజ్ కసిరెడ్డి, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్‌లను గురువారం నుండి ఈడి కస్టడీలోకి తీసుకుని విచారించనుంది.

- మిగతా 2లో..

### గొల్లప్రోలు, మూలపేట ఘటనలపై పవన్
# సీరియస్

- సమగ్ర దర్యాప్తు జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోండి
- కాకినాడ జిల్లా పోలీసులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశం



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో జరిగిన ఘటనలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం మత్తులో, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా, సంబంధిత వ్యక్తుల భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెడతాయని పేర్కొన్నారు. గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో చోటుచేసుకున్న సంఘటనలే ఇందుకు నిదర్శనమని చెప్పకొచ్చారు.

ఈ రెండు ఘటనలపై కాకినాడ జిల్లా పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సున్నితమైన ప్రాంతాలు గుర్తించి అవగాహన సదస్సులు నిర్వహించాలని పవన్ కల్యాణ్ సూచించారు.కాగా, కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేటలో ఓ వ్యక్తితో కొంతమంది యువకులకు గొడవ జరిగింది. ఈ ఘటనలో పెదపూడి మండలం రామేశ్వరానికి చెందిన రాకేశ్ (25) అనే యువకుడు మృతిచెందాడు.

2 పేజీలో..

### ఆధ్యాత్మికత ఒక్కటే ఒత్తిడి తగ్గించే
# మంత్రం

**సమాజాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలు దేవాలయాలు**

- అమరావతి విశ్వనగరిగా ఎదగాలని కోరుకున్న ముఖ్యమంత్రి
- రాజధానిలో జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- జగన్నాథస్వామి నామస్మరణతో హోరెత్తిన అమరావతి




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రోజువారీ జీవితంలో ఒత్తిడి తగ్గించే అత్యుత్తమ మంత్రం ఆధ్యాత్మికత ఒక్కటేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సమాజాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలు మన దేవాలయాలని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజంలో మానవ సంబంధాలు తగ్గి సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం పడుతోందని ఆయన అన్నారు. ఈ కారణంగా కొన్ని కుటుంబాల్లో ఆత్మహత్యలు, చిన్నారులపై అఘాయిత్యాల లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. అందరి జీవితాల్లో ఒత్తిడి దూరమై మానసిక ప్రశాంతత చేకూరేందుకు ఆధ్యాత్మికతే మార్గమని ఆయన వివరించారు.

2 పేజీలో..

వివరాలు లోపల పేజీలో



### విశాఖలో
## మొదటి కోవిడ్ కేసు నమోదు

ప్రజాభూమి ప్రతినిధి, విశాఖ : విశాఖ నగరంలో తొలి కోవిడ్ కేసు నమోదైంది. జ్వరం,ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్న 33 సంవత్సరాల వ్యక్తికి నగరంలోని ప్రైవేట్ లేబరేటరీతో పాటు కెజిహెచ్‌లో పరీక్ష?లు నిర్వహించారు. ఆ వ్యక్తికి పరీక్షల్లో కోవిడ్‌గా తేలింది. ఆ వ్యక్తి కలెక్టరేట్ సమీపంలో ఉన్న అఫీషియల్ కాలనీలో నివసిస్తున్నారు. గత అర్ధరాత్రి నుంచి హోం ఐసోలేషన్‌లో సేవలు అందిస్తున్నారు.

### ఆక్వా రైతుల సబ్సిడీకి తిలోదకాలు ఇచ్చిన జగన్ ఇప్పుడు
# నీతులు చెప్పడం విడ్డూరం

- ఆక్వా, నాన్ ఆక్వా ప్రాంతంగా విడదీసింది జగన్ ప్రభుత్వమే
- కూటమి ప్రభుత్వం రాగానే అందరికీ విద్యుత్ సబ్సిడీ పునరుద్ధరించాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆక్వా రైతుల విద్యుత్ సబ్సిడీ విధానాన్ని నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు ఆక్వా రైతుల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఈ మేరకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఓ నోట్‌ను విడుదల చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆక్వా ప్రాంతాన్ని ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లుగా విభజించి వేలాది మంది రైతులను విద్యుత్ సబ్సిడీకి దూరం చేశారని మంత్రి పేర్కొన్నారు.

2 పేజీలో..





### ఆక్వా రంగం బలపడడం జగన్‌కు
## ఇష్టం లేదు

- గతంలో ఆర్థికంగా రాష్ట్రాన్ని దెబ్బతీసిన ఘనత
- జగన్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి యనమల

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : జగన్ ఆక్వా రంగాన్ని పూర్తిగా నాశనం చేయాలని కోరుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ

- మిగతా 2లో..

### దేశీయ మార్కెట్‌లో స్వల్పంగా పెరిగిన
# బంగారం ధరలు

- తెలుగు రాష్ట్రాల్లో రూ.1,43,580కి చేరిన 24 క్యారెట్ల తులం బంగారం
- కిలో వెండి ధర రూ.100 తగ్గి రూ.2,40,100కి చేరిక

వెబ్‌డెస్క్ : దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. మరోవైపు వెండి ధరలో స్వల్ప తగ్గుదల నమోదైంది. గురువారం రోజు ఉదయం వెల్లడైన ధరల ప్రకారం..విజయవాడ, హైదరాబాద్ మార్కెట్లలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,43,580 వద్ద స్థిరపడింది.

- మిగతా 2లో..




# ప్రతీ ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి

అవకాశం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమర్థంగా నడిపేందుకు అవసరమైన మెకానిజమ్ సిద్ధం చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టుల్లో స్థానిక మత్స్యకారులను కూడా భాగస్వాములను చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆర్థిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలన్నారు. విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు రూ.178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని.. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు.

**వచ్చే కేబినెట్‌కు నూతన విధానం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం-వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు



అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సరఫరా చేసే నీటి ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం వస్తుందని... సాగునీటి సంఘాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా ఉంటాయన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆదాయ మార్గాలను నిర్దేశించుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు పెట్టుబడిదారుల నుంచి విశ్వాసాన్ని కలిగించేలా పీపీపీ ప్రాజెక్టులను చేపట్టాలని సీఎం సూచించారు. ఏ రంగమైనా ఏపీకి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజి రావాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

**ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం**

ప్రభుత్వం వద్ద నిరర్థకంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మలచుకోవాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ల వద్ద ప్రభుత్వానికి ఉన్న భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పంప్డ్ స్టోరేజీ, సౌరవిద్యుత్ ప్రాజెక్టులు కూడా పీపీపీ కింద చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గనులు, నెడ్ క్యాప్, పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో భారీగా ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేసేందుకు ఆలోచన చేస్తున్నామని.. పట్టణ ప్రాంతాల్లో రహదారులకు సమీపంలోనే మినీ టౌన్‌షిప్‌లా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లోనూ చదివేలా వీరిని తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆ శాఖ ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, వి.వినయ్ చంద్, రోనాల్డ్ రోస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఐఅండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.

## సంపాదకీయం

### దేశంలో డీ లిమిటేషన్ రాజకీయాలు !

మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ దృష్టి అంతా ఇప్పుడు డీలిమిటేషన్‌పై ఉంది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఈసారి ఎలాగైనా గండం గట్టెక్కేందుకు అవసర మైన వ్యూహాలతో సిద్ధం అవుతోంది. ఆయా రాష్ట్రాల్లోని రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగబోతున్నట్లు తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సమావేశాలు బహుశా నిరూపించనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు మళ్లీ చర్చకు రావచ్చన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇటీవల మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలను మరింత పెంచుతున్నాయనే చర్చ సాగుతోంది. గతంలో ఈ బిల్లుకు తగిన మద్దతు లభించక పోవడంతో అది ఆమోదం పొందలేదు. అయితే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న పరిణామాలు, శివసేనలో జరిగిన మార్పులు, అలాగే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం నుంచి వస్తున్న సంకేతాలు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై కొత్త చర్చకు దారితీశాయి. డీలిమిటేషన్ విషయంలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా లోక్‌సభ సీట్లను 50 శాతం వరకు పెంచితే తమ పార్టీ సానుకూలంగా ఆలోచించే అవకాశముందని సుప్రియా సూలే వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సీట్ల పెంపుపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొనడం ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు వస్తోంది. ఇటీవల ఎన్సిపి అధినేత శరద్ పవార్‌ను మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఏక్‌నాథ్ షిండే కలుసుకుని చర్చించారు. బయటకు సాదాసీదా భేటీ అయినా రేపటి పార్లమెంట్ సమావేశాల్లో మద్దతుకు సంబంధించిన వ్యవహారం సాగిందనే అంటున్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్డీఏకు ఇప్పటికే ఉన్న బలానికి అదనంగా తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, శివసేన నుంచి మారిన సభ్యులు, శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో డీఎంకే వైఖరి అత్యంత కీలకంగా మారింది. డీఎంకేకు చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే ప్రభుత్వం లక్ష్యానికి మరింత చేరువ అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ద్వారా 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాలు వేగవంతం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అందుకే ఈ బిల్లుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ఇంకా పూర్తి స్థాయిలో తమ వైఖరిని వెల్లడించలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశాలపై గతంలో వ్యక్తమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి చర్చ జరుగుతుంది..ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజారిటీని సమీకరించగలదా.. శరద్ పవార్ వర్గం, డీఎంకే వంటి పార్టీల తుది నిర్ణయం ఎలా ఉంటుంది.. అనే అంశాలపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సమావేశాల్లో జరిగే పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె బయటకు వచ్చింది.దీంతో డిఎంకె కూడా కొంత మెత్తబడి ఎన్‌డిఎకు అనుకూలంగా మారనుందన్న సమాచారం. మరోవైపు తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం.. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికారంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తంగా ఇప్పుడు బిజెపి గేమ్‌ప్లాన్ బాగా వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది.

## ఆక్వా రైతుల సబ్సిడీకి తిలోదకాలు ఇచ్చిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరం

జగన్ రెడ్డి తీసుకొచ్చిన ఈ విధానంతోనే ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ విధానాన్ని సరిదిద్దుతూ అర్హులైన ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించి ప్రతి అర్హులైన రైతన్నలకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతులతో పాటు ఆక్వా రైతులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, నాయి బ్రాహ్మణులకు కూడా విద్యుత్



సబ్సిడీలు అందిస్తోందని మంత్రి గొట్టిపాటి వివరించారు. వివిధ వర్గాల జీవనోపాధికి అండగా నిలిచేలా విద్యుత్ రాయితీలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో విద్యుత్ రంగంతో పాటు ఆక్వా రంగం, ఇతర కీలక వ్యవస్థలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తూ జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న యాత్రలు, పర్యటనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ స్వలాభం కోసమేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## సిబిఎస్ఇ మూడు భాషల విధానం అమలుపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

బోర్డు పరీక్షలకు కేవలం ఏడాది ముందు ఈ విధానాన్ని అమలు చేస్తే విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతారని డివిజన్ బెంచ్‌కు నేతృత్వం వహిస్తున్న జస్టిస్ బి.వి. నాగరత్న మౌఖికంగా వ్యాఖ్యానించారు. 6వ తరగతి నుంచే త్రిభాషా విధానాన్ని ఎందుకు అమలు చేయకూడదని ప్రశ్నించారు. 8వ తరగతి నుంచే విద్యార్థులపై బోర్డు పరీక్షల ఒత్తిడి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. తాము పాఠశాలలో చదువుతున్న రోజుల్లో 10వ తరగతి పాఠాలను 8వ తరగతి నుంచే బోధించడం ప్రారంభించేవారని గుర్తుచేశారు. "అది 1976 నాటి పరిస్థితి. ఇప్పుడు పిల్లలపై ఎంత ఒత్తిడి ఉంటుందో ఊహించుకోవచ్చు" అని వ్యాఖ్యానించారు. తమిళనాడులో నవోదయ విద్యాలయాల ఏర్పాటు అంశానికి సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న ఈ మౌఖిక వ్యాఖ్యలు చేశారు.

## వైఎస్ఆర్‌సిపి నేత అంబటిపై కేసు

గార్డ్ ఆఫ్ ఆనర్ ఇస్తుండగా అంబటి, అతని అనుచరులు పోలీసులను తోసేసినట్లు ఏఆర్ ఎస్ఐ వెలుదూటి అప్పలరాజు, పలువురు కానిస్టేబుళ్లు కిర్లంపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉద్దేశపూర్వకంగా తోసేశారని, తమ విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అంబటి రాంబాబు సహా మరికొందరిపై పలు సెక్షన్ల కింద కిర్లంపూడి పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఆధ్యాత్మికత ఒక్కటే ఒత్తిడి తగ్గించే మంత్రం

అందుకే రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాలు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. అమరావతి రాజధానిలోని వెంకటపాలెం నుంచి ఆయన జగన్నాథుడి రథయాత్రను ముఖ్యమంత్రి ప్రారంభించారు. పూరీ క్షేత్రంలో నిర్వహించే సంప్రదాయ క్రతువులను అనుసరిస్తూ జగన్నాథ, బలభద్ర, సుభద్రలతో కూడిన రథం ముందు సీఎం బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేసి స్వామివారి రథ యాత్రను తాడుతో లాగి ప్రారంభించారు. అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని శిరస్సుపై ధరించి విశ్వ నగరిగా అమరావతి ఎదగాలని ముఖ్యమంత్రి జగన్నాథ స్వామిని కోరుకున్నారు. అంతకు ముందు అక్కడే ఏర్పాటు చేసిన రథయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించారు. భారతీయ సంస్కృతిలో భాగమైన ఉమ్మడి కుటుంబాలు రావాలని మైక్రో ఫ్యామిలీలు కాదని సీఎం అన్నారు. పూరీ క్షేత్రంలో నిర్వహించే జగన్నాథ రథ యాత్రకు




ఎంతో ప్రత్యేకత ఉందని.. అలాంటి రథ యాత్రను అమరావతిలో తొలిసారి నిర్వహించటంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీ ఏటా జగన్నాథ రథ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ సంస్థ ప్రకటించిందని అన్నారు. ఆధ్యాత్మికత, ప్రజా సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్ లు పనిచేస్తున్నాయని తెలిపారు. దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 25 వేల పాఠశాలల్లో ఆహారం అందిస్తున్నాయన్నారు. ఏపీలోని 10 సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా 1.80 లక్షల మంది విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఆహారం అందిస్తోందన్నారు. భారతీయ సంస్కృతిని కాపాడేందుకు ఇస్కాన్ లాంటి సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. జగన్నాథ రథ యాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి పి.నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## 'జగన్ 2.0 సూపర్ యాప్'ను ఆవిష్కరించిన వైఎస్ జగన్

కార్యకర్తలు ఈ యాప్‌ను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరుతూ సంబంధిత లింక్‌ను కూడా పంచుకుంది. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లలో ఇది అందుబాటులో ఉంటుందని, సులభంగా డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రచార చిత్రాలను విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలో, జగన్ పార్టీ నేతలను ఉద్దేశించి యాప్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియాలో తమ కార్యకర్తలు పోస్ట్ చేసే కంటెంట్‌ను తొలగిస్తున్నారని, ఈ క్రమంలో పార్టీ కోసం ఒక ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ యాప్ ద్వారా కార్యకర్తలు తమ అభిప్రాయాలను నిరభ్యంతరంగా వ్యక్తం చేయవచ్చని, పార్టీతో నిత్యం అనుసంధానమై ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా నాయకులు, కార్యకర్తలు నిరంతరం సమన్వయంతో ఉండే అవకాశం ఉంటుందని జగన్ తెలిపారు. పార్టీ నిర్వహించే విలేకరుల సమావేశాలు, పర్యటనలు, అధికారిక ప్రకటనలు వంటి సమాచారం అంతా ఈ యాప్ ద్వారా ప్రతి కార్యకర్తకు చేరువవుతుందని అన్నారు. త్వరలోనే ఈ యాప్‌లో డిజిటల్ డైరీ సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు.


## గొల్లప్రోలు, మూలపేట ఘటనలపై పవన్ సీరియస్

తన అమ్మమ్మ వేమగిరి రమణమ్మ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బుధవారం మూలపేటకు రాకేశ్ వచ్చాడు. ఈ సందర్భంగా రాకేశ్ చెల్లి గ్రామంలోని ఓ దుకాణం వద్దకు వెళ్లగా, స్థానికంగా ఉన్న ఐదుగురు యువకులు ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధించారు. ఈ క్రమంలో తన అన్న రాకేశ్.. ఐదుగురు యువకులను మందలించాడు. వీరిలో వంశీ అనే యువకుడు కోపంతో రాకేశ్‌ను చాకుతో పొడవడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. గొల్లప్రోలు నగర పంచాయతీ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ సంధ్య భర్త లింగం అర్జునుడు, తన స్నేహితులతో కలిసి దారపల్లి వాటర్ ఫాల్స్‌కు వెళ్లాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన స్థానికుడు బచ్చల మారుతి పవన్ కల్యాణ్ అనే వ్యక్తితో అర్జునుడికి ఓ విషయంలో గొడవ జరిగింది. ఈక్రమంలో మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే అర్జునుడి కడుపులో బచ్చల మారుతి పవన్ కల్యాణ్ బలంగా పొడిచాడు. కత్తిపోట్లకు గురైన అర్జునుడిని పిఠాపురంలోని కార్తికేయ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అర్జునుడు ఆస్పత్రిలోనే మృతిచెందాడు. ఈ రెండు ఘటనలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పోలీసులు సమగ్ర దర్యాప్తు జరపాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

## ఆక్వా రంగం బలపడడం జగన్‌కు ఇష్టం లేదు

ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. తద్వారా ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయాలన్నదే ఆయన ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు.

ఈ మేరకు ఆక్వా రంగంపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. అంతర్జాతీయ మార్కెట్లు ఎప్పటికప్పుడు మారుతూ దేశీయ మార్కెట్‌పై చూపే గణనీయమైన ప్రభావాన్ని అర్థం చేసుకోవడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని యనమల ఎద్దేవా చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు సమగ్ర ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీసి.. ఆంధ్రప్రదేశ్‌ను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన ఘనత జగన్‌దేనని యనమల దుయ్యబట్టారు. నాడు అధికారంలో ఉన్న సమయంలో ఆక్వా రంగానికి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు, రాయితీలను తొలగించడం ద్వారా ఈ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అంతర్జాతీయ, దేశీయ మార్కెట్లు వృద్ధి చెందుతున్నప్పటికీ రాష్ట్రంలో ఆక్వా రంగం ఎందుకు భారీగా క్షీణించిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకనైనా జగన్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అడ్డంకిగా మారకుండా, బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుడిగా వ్యవహరించాలని యనమల హితవు పలికారు.



## ఎపి లిక్కర్ స్కాం కేసు నిందితులకు ఈడి కస్టడీ

చర్లపల్లి జైలులో ఉన్న ముగ్గురు నిందితులకు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం ఈడీ కార్యాలయానికి తరలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా టెండర్ల కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టింది. టెండర్ల నిబంధనలను నిబంధనలకు విరుద్ధంగా మార్చడం వల్ల ప్రభుత్వానికి సుమారు రూ.195 కోట్ల మేర నష్టం జరిగిందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో నిధుల మళ్లింపు, అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే కోణంలో అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.



## దేశీయ మార్కెట్‌లో స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర తులం రూ.1,31,610గా ఉంది.

తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, హైదరాబాద్, వరంగల్, ఖమ్మంలలో బంగారం ధరలు ఒకే రీతిలో కొనసాగుతున్నాయి. ఇక్కడ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.1,43,580, 22 క్యారెట్ల బంగారం రూ.1,31,610 కాగా, 18 క్యారెట్ల బంగారం రూ.1,07,680 చొప్పున విక్రయించబడుతోంది. దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లోనూ పసిడి ధరలు ఇంచుమించు ఇదే స్థాయిలో ఉన్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,790గా ఉండగా, న్యూఢిల్లీలో



రూ.1,43,730గా నమోదైంది. ఇక ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో తెలుగు రాష్ట్రాల్లో మాదిరిగానే ధర రూ.1,43,580 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి ధర విషయానికొస్తే, కిలోపై రూ.100 మేర స్వల్పంగా తగ్గి రూ.2,40,100కి చేరింది. అయితే, మార్కెట్‌లోని ఈ ధరలు కేవలం సూచిక మాత్రమేనని, కొనుగోలు సమయంలో స్థానిక పన్నులు, తయారీ ఛార్జీల (మేకింగ్ ఛార్జీలు) కారణంగా తుది ధరలో మార్పులు ఉండవచ్చని వ్యాపార వర్గాలు సూచిస్తున్నాయి.

# నగరపాలక సంస్థ పెండింగ్ కేసుల పరిష్కారంలో వేగం పెంచాలి

న్యాయస్థానాల్లో కౌంటర్లు త్వరగా దాఖలు చేసి పురోగతి చూపాలి
త్వరలోనే పట్టాభి స్మారక భవన నిర్మాణ పనులు ప్రారంభం

కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ స్పష్టీకరణ
కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ లీగల్ అడ్వైజర్ పుప్పాల ప్రసాద్, స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నగరపాలక సంస్థ (కార్పొరేషన్) పరిధిలో వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో త్వరితగతిన పురోగతి చూపాలని, కేసులు త్వరగా డిస్పోజ్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ సూచించారు.ఇటీవల నూతనంగా మచిలీ పట్నం నగరపాలక సంస్థ లీగల్ న్యాయవాదిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పుప్పాల ప్రసాద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్‌లు గురువారం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నగరపాలక సంస్థ లీగల్ న్యాయవాదిగా బాధ్యతలు అప్పగించినందుకు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అంద జేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేషన్‌కు సంబంధించిన లీగల్ వ్యవహారాలు, స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ పనులపై కలెక్టర్‌తో చర్చించినట్లు వారు మీడియాకు వెల్లడించారు.న్యాయస్థానాల్లో వేగం గా సమాధానాలు దాఖలు చేయాలి:ఈ సంద ర్భం గా కలెక్టర్ డి.కె. బాలాజీ మాట్లాడు తూ.. కార్పొరేషన్ తరఫున న్యాయస్థానాలలో ఆన్సర్లు (కౌంటర్లు) దాఖలు చేయాల్సిన కేసులను గుర్తించి, త్వరగా సమాధానాలు దాఖలు చేయాల న్నారు. తద్వారా విచారణ వేగవంతమై కేసులు త్వరగా కొలిక్కి వస్తాయని నూతన న్యాయవాది పుప్పాల ప్రసాద్‌కు దిశానిర్దేశం చేశారు.త్వరలో 'భోగరాజు పట్టాభి' స్మారక భవన నిర్మాణం!దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రతిష్ఠాత్మక ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకుడు అయిన స్వర్గీయ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ డి.కె. బాలాజీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. భవన నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేసి ముందుకు వెళ్తున్నట్లు ఆయన వెల్లడించారు.మచిలీపట్నం కీర్తిని చాటేలా ఈ స్మారక భవన నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్నట్లు ఈ సందర్భంగా పుప్పాల ప్రసాద్, పి.వి. ఫణి కుమార్ కలెక్టర్ వ్యాఖ్యలను ఉటంకిస్తూ మీడియాకు వివరించారు.

కృష్ణాజిల్లా
పరిషత్ స్థాయి సంఘ సమావేశం..

## ప్రజల గొంతు ఎండనివ్వొద్దు

తాగునీటి సమస్యలపై జెడ్పీ చైర్పర్సన్ ఉప్పల హారిక సీరియస్





**సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం**
**అధికారుల నిర్లక్ష్యంపై నిలదీసిన జెడ్పీ సభ్యులు**
**జెడ్పీ భూముల్లో విరివిగా మొక్కల పెంపకం సీఈవో అరుణ వెల్లడి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
కృష్ణాజిల్లాలో నెలకొన్న తాగునీటి ఎద్దడిపై జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం తీవ్రంగా స్పందించింది. గురువారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పల హారిక అధ్యక్షతన ఈ సమీక్షా సమావేశం ఉత్కంఠభరితంగా సాగింది. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించినప్పటికీ, ప్రధానంగా తాగునీటి సమస్యే ఈ సమావేశంలో హాట్ టాపిక్‌గా మారింది.అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులుసమావేశం ప్రారంభం కాగానే జిల్లా పరిషత్ సభ్యులు తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను అధికారుల దృష్టికి తెచ్చారు. పలు గ్రామాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, ప్రజలు మైళ్ల దూ రం వెళ్లాల్సి వస్తోందని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి, ఎండల తీవ్రత దృష్ట్యా తా గు నీటి సరఫరాలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అధికారులను నిలదీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తక్షణమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలని, ప్రతి ఇంటికీ శుద్ధమైన నీరు అందేలా చూడాలని చైర్‌పర్సన్ ఉప్పల హారిక అధికా రులను గట్టిగా ఆదేశించారు.శాశ్వత పరిష్కారానికి చర్యలు: అధికారులుసభ్యుల ప్రశ్నలపై అధికారులు స్పందిస్తూ.. జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. తీవ్ర నీటి కొరత ఉన్న గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని, పైప్‌లైన్ల మరమ్మ తులు పూర్తి చేసి శాశ్వత పరిష్కారానికి నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వ భూముల సంరక్షణే ధ్యేయం..తాగునీటి అంశంతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా సమావేశంలో కీలక చర్చ జరిగింది. జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహణ (సీఈవో) జె అరుణ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్‌కు చెందిన భూముల ను గుర్తించి, వాటి ఆక్రమణలను అడ్డుకునేందుకు విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల పచ్చదనం పెరగడమే కాకుండా, విలువైన ప్రభుత్వ భూములకు రక్షణ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి సంఘం సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు మరియు జెడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం

**షేర్ మహమ్మద్ పేట గ్రామంలో అధికారులు, స్థానిక నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

జగ్గయ్యపేట, ప్రజాభూమి
ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని గ్రామ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట మం డ లం, షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమ స్యలను ఎమ్మెల్యే రాజగోపాల్ ఓపికగా ఆలకించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరితగతిన చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామస్తులు ఆర్ అండ్ బి బంగ్లా వద్ద బోరు ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే బోరు తవ్వించి 3 హెచ్‌పీ మోటార్‌ను ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే మోడల్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్త సీసీ రోడ్లు నిర్మించాలని, పాత డ్రైనేజీలను శుభ్రం చేయించాలని, అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ కొత్త సీసీ రోడ్లు, కొత్త



డ్రైనేజీల నిర్మాణంతో పాటు ఉన్న డ్రైనేజీల మరమ్మ తులు, శుభ్రపరిచే పనులను కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, గ్రామ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద లకు ఆరోగ్య పరిరక్షణలో అండగా నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

జగ్గయ్యపేట, ప్రజాభూమి
పేద ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి మంజూరైన రూ.22, 41,368 విలువైన చెక్కులను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను గురువారం పంపిణీ చేశారు. ఆయన సిఫారసుతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన బాధితులకు ఈ ఆర్థిక సహాయం అందింది. ఉదయ భాను తన స్వగృహంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు_ .ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నప్పటికీ పేద ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎన్‌డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరమైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ క్లిష్ట సమయంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయానికి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన శేషం శ్రీనివాసరావుకు రూ.4, 60, 546, పతివాడ సురేష్‌కు రూ.3,3 4,364, సనకపల్లి నాగలక్ష్మికి రూ.1,32, 046, దేవిరెడ్డి విఘ్నేశ్వరరావుకు రూ.1,66,324, మరిశెట్టి లలితకు రూ.88,390, షేక్ మీరా బీకు రూ.47,734, మహమ్మద్ పైఇస్ట్‌కు రూ.27, 795, కృష్ణ త్రిషకు రూ.56, 459, గణితి రాజేష్‌కు రూ.41, 101, దూరిశెట్టి జయలక్ష్మికి రూ.15,800 మంజూర య్యాయి. అదేవిధంగా జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్‌పేట గ్రామానికి చెందిన షేక్ మౌలా బీకు రూ.22,000, బండిపాలెం గ్రామానికి చెందిన జవ్వాజి లక్ష్మి త్రికన్యకు రూ.48,042, జవ్వాజి లావణ్యకు రూ.50,897, బలుసుపాడు గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ళ భూషయ్యకు రూ.32,100, నందిగామ మండలం దాములూరు గ్రామానికి చెందిన బొప్పూడి శివమ్మకు రూ.30,000, గోళ్ళమూడి గ్రామానికి చెందిన హరి రాజేశ్వరికి రూ.20, 000 చొప్పున మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు సామినేని ఉదయభాను అందించారు._ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, నేతలుకాశీ కిషోర్, తిరుమలగిరి ట్రస్ట్ బోర్డు సభ్యులు చిలుకూరి శిరీష, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి నాగ బ్రహ్మం, కోసూరి ప్రహ్లాద్, శేషం ప్రసాద్, జనసేన నాయకులు అవాల భవానీ ప్రసాద్, ఈమని కిషోర్ కుమార్, మేడూరి వెంకటాద్రి, లింగాల అరవింద్ కుమార్, ప్రొద్దుటూరి రాజశేఖర్, బండి నరేష్, గడ్డం శ్రీనివాసరావు, కమటాల సతీష్, గడ్డం శ్రీకాంత్, గుడ్ల రామారావు, పెద్దపురపు సుధీర్, ముత్యాల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.







ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, జులై 17, 2026



## మరణంలోనూ 'మహా' దాత.. ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన రోజువారీ కూలీ

నేత్రదానం చేసి మానవత్వానికి చిరస్మరణీయ ఆదర్శంగా నిలిచిన మైనంపూడి శ్రీనివాస్
అంతిమ కోరికను నెరవేర్చిన కుటుంబ సభ్యులు
మచిలీపట్నం బలరామునిపేటలో విషాదం.. శ్రీనివాస్ అమరత్వానికి స్థానికుల నీరాజనాలు



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
ఆయన బతికినంత కాలం రెక్కాడితే గానీ డొక్కాడని సామాన్య రోజువారీ కూలీ. కానీ, మరణంలో మాత్రం ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన అసాధారణ 'మహా' దాత అయ్యాడు. తను కన్నుమూసినా.. మరో ఇద్దరికి చూపునై జీవించాలని భావించి, నేత్రదానంతో సమాజానికి చిరస్మరణీయమైన ఆదర్శాన్ని చాటాడు మచిలీపట్నం బలరామునిపేటకు చెందిన మైనంపూడి శ్రీనివాస్ (60).చివరి శ్వాస వరకు మానవత్వమే శ్వాసగా..బలరామునిపేటకు చెందిన మైనంపూడి శ్రీనివాస్ బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆర్థికంగా ఎంతో సామాన్యమైన స్థితిలో ఉన్నప్పటికీ, మనసు మాత్రం ఎంతో విశాలమైనదని ఆయన నిరూపించారు. తాను మరణించిన తర్వాత తన నేత్రాలను దానం చేయాలని, తన కళ్లతో మరొకరు ఈ సృష్టిని చూడాలని ఆయన బతికి ఉండగానే కుటుంబ సభ్యులకు తన చివరి కోరికగా వెల్లడించారు."మనిషి మరణించినా.. అతడి నేత్రాలు మరొకరి జీవితంలో వెలుగులు నింపగలవు అని నేత్రదాత మైనంపూడి శ్రీనివాస్ ఆశయం అనికుటుంబ సభ్యులతో తెలిపాడు.

ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులు...శ్రీనివాస్ మరణించిన బాధలో ఉన్నప్పటికీ, ఆయన ఆశయానికి కుటుంబ సభ్యులు ప్రథమ ప్రాధాన్యతనిచ్చారు. వెంటనే కృష్ణా జిల్లా అంధత్వ నియంత్రణ సంఘం ప్రతినిధులకు సమాచారం అందించారు. వారి సహకారంతో శ్రీనివాస్ నేత్రాలను సేకరించి, హైదరాబాద్‌లోని ప్రసిద్ధ అగర్వాల్ నేత్రాలయానికి సురక్షితంగా పంపించారు. ఈ మహోన్నత దానం ద్వారా అంధత్వంతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు త్వరలోనే చూపు రానుంది.ఘనంగా అంతిమ వీడ్కోలు..మరణానంతరం కూడా సమాజానికి వెలుగులు పంచిన శ్రీనివాస్ పార్థివ దేహానికి పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అశ్రునయనాల మధ్య ఘనంగా నివాళులర్పించారు. 'ధనం లేకపోయినా.. మానవత్వమే గొప్ప సంపద' అని నిరూపించిన శ్రీనివాస్ సేవలు మరువలేనివని స్థానికులు కొనియాడారు. నేటి సమాజానికి ఆయన చేసిన నేత్రదానం ఒక గొప్ప సందేశం, ఆదర్శం అని పలువురు అభిప్రాయపడ్డారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ద ర్శించుకున్నారు. దర్శనం అనంతరం ర ంగ నాయ కుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరి పై ఆ స్వామివారి అనుగ్రహం ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు 'జ్యూట్ బ్యాగుల తయారీ'లో ఉచిత శిక్షణ

**కానూరులో కార్యక్రమాన్ని ప్రారంభించిన యూబీఐ రీజినల్ మేనేజర్, డీఆర్‌డీఏ అధికారి**
**శిక్షణ పొందిన వారికి బ్యాంక్ రుణాలు, మార్కెటింగ్ సదుపాయం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
గ్రామీణ నిరుద్యోగ యువతకు, అర్బన్ ప్రాంతాల వారికి స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కృష్ణా జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ (DRDA) శాఖ ఆధ్వర్యంలో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'ఆర్‌సెట్టీ' (RSETI) పథకం ద్వారా ఉచిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పెనమలూరు నియోజకవర్గం కానూరు గ్రామంలోని 'సుజాత బ్లూమ్స్' సంస్థలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు "జ్యూట్ బ్యాగుల తయారీ" శిక్షణ శిబిరాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ జోగారావు, డీఆర్‌డీఏ కృష్ణా జిల్లా అధికారి హరిహరనాథ్, సుజాత బ్లూమ్స్ కర స్పాండెంట్ డా. అనుష ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు."గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత సొంత కాళ్లపై నిలబడాలనే ఉద్దేశంతోనే ఈ జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణను ప్రారంభించడం జరిగింది. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలి."– వక్తలుమార్కెటింగ్ సదుపాయం: శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువత తయారు చేసే జ్యూట్ బ్యాగులకు డీఆర్‌డీఏ 'వెలుగు' శాఖల ద్వారా మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పిస్తామని అధికారులు భరోసా ఇచ్చారు.
బ్యాంకు రుణాల సదుపా యం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో, యువత సొంతంగా ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా బ్యాంకు లింకేజీ స్కీముల ద్వారా సబ్సిడీ రుణాలను అందించడానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఈ శిక్షణను నిరుద్యోగులు విజయవంతంగా పూర్తి చేసుకుని, లబ్ధి పొందాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 17 జూలై 2026


## సెల్ సిగ్నల్స్ లేక ఉపాధి కూలీలు అవస్తలు



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

జీడిగుప్ప గ్రామంలోని కొండరెడ్డి గిరిజనులు వీబీ జి రామ్ జి పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని, ఆదివాసీ కొండ రెడ్ల సంఘం పోలవరం జిల్లా నాయకుడు ముర్ల కనకా రెడ్డి అన్నారు. జీడిగుప్ప గ్రామం వద్ద గురువారం ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా కొండరెడ్లు నివసించే ఈ జీడిగుప్ప ప్రాతంలో సెల్ సిగ్నల్స్ సరిగా లేక జీడిగుప్ప పంచాయతీలో ఉన్న ఆదివాసీ కొండరెడ్లు, ఇంక ఇతర ప్రజలు ఉపాధి పని చేయాలంటే చాలా ఇబ్బందులు పడుతూ, వి బి జి రామ్ జి పథకనీ సద్వినియోగం చేసుకోలేకపోతున్నారనీ, ఈ విషయంపై సంబందిత అధికారులు పరిష్కారం మార్గం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కొండరెడ్ల నాయకులు, కనుగుల జోగిరెడ్డి, ముర్ల శివ శంకర్ రెడ్డి, కనుగుల చిన్న శ్రీనువాసు రెడ్డి, కోట్లఆనంద్ రెడ్డి, అందెల ప్రసాద్ రెడ్డి, కదలబాలు రెడ్డి, అందెల కృష్ణ రెడ్డి, కొండ్ల నాగబాల, కదల సుభద్రమ్మ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నాటికి 1,920 టిడ్కో ఇళ్ల పంపిణీ లక్ష్యం

### –ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

పేదవారి సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు పోణంగి రోడ్డులో నిర్మితమవుతున్న టిడ్కో గృహ సముదాయాల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 500 ఎంఎల్‌డీ ఎస్ఎల్ఆర్ సంపు నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం టిడ్కో గృహాల నిర్మాణాలను పరిశీలించి, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన టిడ్కో గృహాల నిర్మాణాలను కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో వేగవంతం చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను తిరిగి గాడిలో పెట్టి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇల్లు అందించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. అక్టోబర్ నాటికి కొంతమంది లబ్ధిదారులకు ఇళ్లను అందజేసి, డిసెంబర్ నెలాఖరుకు 40 టవర్లలోని 1,920 టిడ్కో గృహాలను అన్ని సౌకర్యాలతో పూర్తి చేసి పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్, టీడీపీ, జనసేన నాయకులు, టిడ్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు - నర్సాపురం రహదారిపై ప్రయాణం ఎంతో హాయి



పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు– నర్సాపురం రహదారి పై ప్రయాణం ప్రయాణికులకు ఎంతో హాయిని గొలుపుతోంది. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం హయాంలో మంచి రహదారిని నిర్మించారు. దీనికి తోడు ఇరువైపులా పచ్చటి చెట్లు ఇచ్చే నీడ వెరసి ప్రయాణం ఎంతో ఇష్టం కలిగిస్తోంది. ఒకవైపు నీడ మరోవైపు చక్కటి గుంతలు లేని రహదారి ఫలితంగా వాహనాలు కుదుపులు లేకుండా ప్రయాణం సాగుతోందని ద్విచక్ర వాహనదారులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొట్లాది రూపాయలతో నిర్మించిన రహదారులు దమ్ము చక్రాల వాహనాలను నడపడం ద్వారా కొంత రహదారులు నాశనం అవుతున్నాయని, అలాగే ఇలాంటి రహదారులపై వాహనాలు నీళ్లతో కడుగు తున్నారని ఇలాంటివి జరగకుండా చూడాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇలాంటి రహదారి అయితే ఎంత దూరమైన హేపీ గా ప్రయాణం చేయచ్చు అని వాహన దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సాక్షి భాస్కర్ ఆకస్మిక మృతి

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సాక్షి విలేకరి ధనిశెట్టి వెంకట భాస్కరరావు ఏ సాక్షి భాస్కర్ (59) గురువారం ఉదయం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. సీనియర్ జర్నలిస్టు భాస్కర్ జంగారెడ్డిగూడెం ప్రాంతంలో అనేక ప్రజా సమస్యలపై ఎన్నో కథనాలు ప్రచురించి వాటి పరిష్కారానికి దోహదపడ్డారు. 1996లో ఈనాడు పత్రికలో చేరడం ద్వారా జర్నలిస్టు జీవితం ప్రారంభించారు. తరువాత దీర్ఘకాలం వార్త దినపత్రికలో జంగారెడ్డిగూడెం విలేకరిగా పని చేశారు. తరువాత సాక్షి పత్రిక ప్రారంభం కావడంతో సాక్షిలో విలేకరిగా పని చేస్తూ వస్తున్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని గౌరీశంకరపురం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు, జిల్లా పరిషత్ హైస్కూల్ లో పదవ తరగతి వరకు, శ్రీ దామోదరం సంజీవయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, సీ.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ చదివా రు. ఆర్టిస్టుగా చిత్రాలు గీసేవారు. తరువాత స్టిక్కరింగ్ వృత్తి కొంతకాలం కొనసాగించారు. 1996 నుంచి ఈనాడు పత్రికతో జర్నలిస్టు జీవితాన్ని ప్రారంభించారు. ఆయనకు భార్య, తల్లి ఉన్నారు. భాస్కర్ భౌతికకాయాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు, టిడిపి సీనియర్ నాయకుడు మండవ లక్ష్మణరావు, పరిమి సత్యనారాయణ, పెనుమర్తి రామ్ కుమార్, పాలపర్తి శ్రీనివాస్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

## ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్న వైన్ షాపును తొలగించండి

### ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

కాలినడకన పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందిగా ఉన్న స్థానిక వైన్ షాపును ఆ ప్రాంతం నుండి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. బుట్టాయగూడెం మండల కేంద్రంలో తహసిల్దార్, మండల పరిషత్, మండల విద్యాశాఖ, పంచాయతీ తదితర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, సచివాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హై స్కూల్ ప్లస్, జూనియర్ కాలేజ్, గర్ల్స్ హాస్టల్ కు సమీపంగా ఉన్న వైన్ షాపును తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసిల్దార్ ప్రమెద్వరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ బుట్టాయగూడెం సెంటర్లో ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్ కాలేజీల దగ్గర ఉన్నటువంటి వైన్ షాపును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు వెళ్లే బాల బాలికలు వైన్ షాప్ ముందు నుండి కాలినడకన వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అంతేకాకుండా ఎమ్మార్వో, తదితర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లడానికి మహిళలు, ప్రజానీకానికి కూడా ప్రధాన రహదారికి అనుకుని ఉన్న వైన్ షాప్ ముందే మద్యం సేవిస్తున్న వారితో తీవ్రమైన అసౌకర్యంగా ఉందన్నారు. ఎప్పుడు ఎవరికి ఏమవుతుందో అన్న భయాందోళనలో ఉన్నారన్నారు. ఈ వైన్ షాప్, వైన్ షాపుకు ఎదురుగా ప్రధాన రహదారిలోనే ఉన్న బెల్ట్ షాపులు, పర్మిట్ లేని సిట్టింగ్ రూములు మూలాన యువకులు మద్యానికి బానిస అయ్యి గొడవలు, ఘర్షణలు పడి ప్రమాదాలను తెచ్చుకుంటున్నారని అన్నారు. కావున తక్షణమే సెంటర్లో ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఉన్న వైన్ షాపును తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి. తేజ, కె. జంపన్న, ఎం.విష్ణు, వి. చరణ్ , సిహెచ్. కిరణ్, ఎన్ .రాజేష్ సిహెచ్. విశ్వం, జి .అజిత్, కే. నాగేంద్ర, ఎం. సాయి, కె. ప్రవీణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలేయ వ్యాధులు నిశ్శబ్ద శత్రువు.. లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

### ఏలూరులో యశోద ఆసుపత్రి వైద్యులచే సుదీర్ఘ అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు




కాలేయ సంబంధిత వ్యాధులు దేశవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో సకాలంలో గుర్తించి చికిత్స పొందితే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని హైదరాబాద్ యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఏలూరులో నిర్వహించిన కాలేయ ఆరోగ్య అవగాహన సదస్సులో గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ నిపుణుడు డాక్టర్ గోపి శ్రీకాంత్ మాట్లాడుతూ మధుమేహం, స్థూలకాయం, అధిక మద్యపానం, హెపటైటిస్–బి, సి ఇన్ఫెక్షన్లు, అశాస్త్రీయ నాటు వైద్యం వల్ల కాలేయం తీవ్రంగా దెబ్బ తింటుందని హెచ్చరించారు. ఫ్యాటీ లివర్‌ను నిర్లక్ష్యం చేస్తే సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందన్నారు. కళ్లు పసుపు రంగులోకి మారడం, పొట్ట లేదా కాళ్లలో వాపు, రక్తపు వాంతులు, నల్లటి మలం, మతిమరుపు, అకారణంగా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణులను సంప్రదించాలని సూచించారు. సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, మధుమేహ నియంత్రణ, మద్యపానానికి దూరంగా ఉండడం ద్వారా కాలేయాన్ని రక్షించుకోవచ్చన్నారు. చివరి దశలో ఉన్న రోగులకు ఆధునిక కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా అందుబాటులో ఉన్నాయని, అశాస్త్రీయ మూలికా వైద్యాన్ని నమ్మి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

## వాడపల్లి ఆలయ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి భూసేకరణపై రైతులతో ముఖాముఖి



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ కారణంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రహదారి విస్తరణ కోసం చేపట్టనున్న భూసేకరణ ప్రక్రియపై సంబంధిత రైతులతో అధికారులు ముఖాముఖి సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూసేకరణకు సంబంధించిన విధివిధానాలను అధికారులు రైతులకు వివరించారు. ప్రతిపాదిత రహదారి విస్తరణతో భక్తులకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో దేవాదాయ ధర్మదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాధరావు, జిల్లా సహాయ కమిషనర్ సత్యనారాయణ, రెవెన్యూ శాఖ ఏఈఓ, ఆత్రేయపురం తహసీల్దార్ రామచంద్రమూర్తి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ముదునూరు వెంకటరాజు, ఆలయ కార్యనిర్వహణాధికారి (డిప్యూటీ కమిషనర్) నల్లం సూర్య చక్రధరరావు పాల్గొన్నారు. అలాగే ధర్మకర్తల మండలి సభ్యులు పెండ్యాల భవాని, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, మసకపల్లి త్రిమూర్తులు, ఆలయ సిబ్బంది, సంబంధిత రైతులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం లక్ష్యంగా భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టు పర్యటనకు వచ్చిన ప్రముఖులకు ఘన స్వాగతం

- శ్రీ శ్రీ శ్రీ గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు
- అమ్మవారి చిత్రపటాన్ని అందజేసిన పోలవరం కలెక్టర్ కె. దినేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని గురువారం పరిశీలించేందుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఇతర ప్రజా ప్రతినిధులకు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా దేవిపట్నం మండలంలోని శ్రీ శ్రీ శ్రీ గండి పోచమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అధికారిక లాంఛనాలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేయగా, ఆలయ ఈవో ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలు అనుసరించి తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు, అనంతరం పోలవరం ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, పునరావాస కార్యక్రమాల పురోగతి, హైడ్రో పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యాంశాలను జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ కేంద్ర, రాష్ట్ర మంత్రులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, రంపచోడవరం ఆర్డీవో కె. స్వాతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## గోదావరి,కృష్ణా డెల్టాల శివారు భూములకు సాగునీరు అందించండి

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

గోదావరి,కృష్ణా డెల్టాల శివారు భూములకు సాగునీరు అందించే చర్యలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయం హాలులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలను చర్చించి తీర్మానాలు ఆమోదించారు. పంటలు ఎండిపోకుండా కాపాడాలని, వివిధ పంటల రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి డెల్టా కాలువలకు జూన్ 1న ఖరీఫ్ సాగు కోసం నీరు విడుదల చేశారని, రైతులు నారుమళ్లు వేశారని, అయితే ప్రస్తుతం నారుమళ్ళకు కూడా నీళ్లు అందక ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా డెల్టా భూములకు జూలై 1న నీరు విడుదల చేసినా ఇంత వరకు సాగునీరు అందక పంట భూములు బీళ్ళుగా ఉన్నాయని చెప్పారు. ఏలూరు జిల్లా పరిధిలో దెందులూరు, కైకలూరు,నూజివీడు, ఉంగుటూరు నియోజకవర్గాల పరిధిలో వరి పంట సాగుకు నీరు అందడం లేదని ఫలితంగా రైతులకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టిసీమ ఎత్తిపోతలు, తాడిపూడి ఎత్తిపోతలు పథకాలు ప్రారంభించామని, కాలువల్లో సమృద్ధిగా సాగునీరు ఉందని



ప్రభుత్వం చెబుతున్నా పంట భూముల్లో నీరు ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కృష్ణా, గోదావరి డెల్టాల శివారు భూములకు సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. భారతదేశ రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై మన కేంద్ర ప్రభుత్వం సంతకం చేయవద్దని ఈనెల 22న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాలలో నిరసన కార్యక్రమాలకు రైతాంగం సమయత్తం కావాలని కోరారు. అమెరికాతో వాణిజ్య ఒప్పంద వలన పాడి,పౌల్ట్రీ, మొక్కజొన్న, పత్తి తదితర పంటల రైతులు తీవ్రంగా దెబ్బతింటారని చెప్పారు. ఆయిల్ పామ్ రైతుల సమస్యలు పరిష్కరించాలని, వర్జీరియా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు జీవీ కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం రాంబాబు, వెలగలేటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపయోగపడే అత్యవసర ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలి

### పెదపాడు ఎస్ఐ ఆర్ శ్రీను విజ్ఞప్తి.

ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని పెదపాడు ఎస్ ఐ ఆర్ శ్రీను అన్నారు. ఏలూరు జిల్లా పెదపాడు మండలం సెంట్ అగస్టియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులతో ఎస్ఐ ఆర్. అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగస్టిన్ హై స్కూల్ ప్రాంగణంలో ఎస్ఐ ఆర్. శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ ఏలూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఏవైనా ఆపదల్లో ఉన్నప్పుడు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణ సహాయం పొందేందుకు



అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లపై గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డయల్ 112 ఇది దేశవ్యాప్త అత్యవసర సేవా నంబర్. ఆపదలో ఉన్నప్పుడు పోలీసులు, అగ్నిమాపక దళం లేదా అంబులెన్స్ సహాయం కోసం దీనిని సంప్రదించవచ్చునని. 181 మహిళా హెల్ప్‌లైన్ ఇది మహిళల రక్షణ కోసం పనిచేస్తుంది. వేధింపులు



లేదా గృహ హింస వంటి సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు , విద్యార్థినులు ఈ నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని విద్యార్థులకు సూచించారు. 1098 చైల్డ్ లైన్ ఇది పిల్లల కోసం ప్రత్యేకించిన నంబర్. బాలకార్మిక వ్యవస్థ, పిల్లలపై దాడులు లేదా ఇతర సమస్యలతో బాధపడే పిల్లలు ఈ నంబర్‌ను ఉపయోగపడుతుందన్నారు. 1930 సైబర్ క్రైమ్ ఎవరైనా గురైన సమయంలో వెంటనే పై నెంబర్కు కాల్ చేసిన యెడల సహాయ సహకారాలను అందిస్తారని, ఈ నంబర్లు కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఆపదలో ఉన్నప్పుడు భయపడకుండా, పేర్కొన్న నంబర్లకు డయల్ చేసి సమాచారం అందించడం ద్వారా తక్షణమే పోలీసుల సహాయం పొందవచ్చు అని,ప్రతి విద్యార్థి ఈ నెంబర్ లను తమ మొబైల్ ఫోన్లలో భద్రపరుచుకోవాలని , ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమము లో అగస్టిన్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించి, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శుక్రవారం 17 జూలై 2026

**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**

పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలనలో భాగంగా గురువారం పోలవరం ప్రాజెక్టు సైటుకు చేరుకున్న కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలు శాఖా సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బిజేపి అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, అనవర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అదోని ఎమ్మెల్యే డా.పి.వి. పార్థసారథి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే యన్.ఈశ్వర రావు, విశాఖపట్నం ఎమ్మెల్యే వి.విష్ణుకుమార్ రాజు, ఇరవై సూత్రాల కార్యక్రమం ( వికసిత్ భారత్- స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్, ఏపి ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, తెలుగుభాషా అకాడమీ చైర్మన్



రాయపాటి డేవిడ్ విల్సన్ లు కలిసి పోలవరం ప్రాజెక్టు పనులు ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రాజెక్టు వ్యూపాయింటు నుండి ప్రాజెక్టు పనులు ప్రగతిని ఇంజనీరింగు బృందం వివరించారు. అనంతరం పవర్ హౌసు, అండర్- స్కియరు కాఫరు డ్యామ్ నుండి గ్యాప్-1 గ్యాప్ -11, స్పిల్ వే, తదితర ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో ఇంజనీరింగు అధికారులు ప్రాజెక్టు పనులు పురోగతిపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్లు ద్వారా వివరించారు. పర్యటన ఆద్యంతం పనులు పురోగతికి ఇంజనీరింగు అధికారులను అడిగి తెలుసుకుంటూ, త్వరితగతిన పూర్తిచేసేందుకు అన్ని చర్యలను తీసుకుని నిర్ణీత సమయానికి పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు ఒ ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, రంపచోడవరం ఐటిడిఏ పీవో యస్.ప్రశాంత్ కుమార్, ఇంజనీరు ఇన్ చీఫ్ కె.నరసింహామూర్తి, పోలవరం ఇరిగేషన్ యస్ఇ ఆర్.రామచంద్రరావు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బొల్లిన నిర్మల కిషోర్, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షులు సి.హెచ్. విక్రమ్ కిషోర్, మెగా ప్రతినిధులు, ఇంజనీరింగు బృందం, అధికారులు, బిజెపి నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండలమీద ప్రజలకు సర్ అవగాహన చేసిన తాసిల్దార్

### ఇంతవరకు ఏ తాసిల్దార్ ఆ ప్రాంతాన్ని సందర్శించిన దాఖలాలు లేవు



**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం**

మండలంలోని కొండమీద నివాసం ఉంటున్న గబ్బిలాల గొందు కార్మన్ కొండ గ్రామస్తులకు స్థానిక మండలం తాసిల్దార్ ధర్మేందర్ స్వయంగా మూడుకొండలు దట్టమైన అడవి మార్గంలో సుమారు రెండు గంటలు కాలిబాటన కొండమీదకి చేరుకొని సర్ ఎన్యుమరేషన్ ఓటు యొక్క ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి ప్రతి ఒక్కరూ సర్ వినియోగించుకోవాల్సిందిగ వారు తెలియజేశారు తాసిల్దార్ ఆధ్వర్యంలో వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే అక్కడ వారు పడుతున్న సమస్యల గురించి తెలుసుకొని ఆ సమస్యను పరిష్కారానికి ఉన్నతాధికారులను దృష్టికి తెలియజేస్తాను అని కూడా వారు తెలియజేశారు మీకు ఏ సమస్య ఉన్నా అదేర్య పడకుండా నాకు సమస్యను తెలియజేయాలని కూడా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలోవిఆర్ఓ రాజారాం రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్స్ కోసం దరఖాస్తు

**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారు రూపొందించిన పారా లీగల్ వాలంటీర్స్ పథకం కింద ఒక సంవత్సరం కాలం పారా లీగల్ వాలంటీర్స్ గా పని చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని రామచంద్రపురం అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి బి హెచ్ వి లక్ష్మీ కుమారి పేర్కొన్నారు ఈమేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రపురం అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు పరిధిలో గల స్త్రీ పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాసుదారులు మెట్రిక్యులేషన్, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి 18 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 18ఆగస్టు 2026 తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ఎంపిక జరుగుతుందని ఈసందర్భంగా పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం , వివరాలు కొరకు చైర్మన్ మండల న్యాయ సేవాధికార సంస్థ రామచంద్రపురం వారిని సంప్రదించాలని ఈసందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## ఆదివాసులకు ఇచ్చిన హామీ ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి

**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

ఎన్నికల్లో ముఖ్యమంత్రి జి ఓ నెంబర్ 3 ను పునరుద్ధరించి చట్టబద్ధత కల్పిస్తానని ఆదివాసులకు ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని, ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రేకపల్లి ఏ ఎస్ డి ఎస్ కార్యాలయ ప్రాంగణం వద్ద గురువారం 1 /70 చట్టం రక్షణకై, జీవో నెంబర్ 3 పునరుద్ధరణకై ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 170 చట్టం పై ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా తెలియజేసి,1/70 చట్ట పరిరక్షణ కొరకు ప్రభుత్వం సుప్రీం కోర్టు లో పిటిషన్ వేయాలని, ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణ కొరకు ఈ నెల 20న రంపచోడవరం లో జరిగే ఆదివాసీ మహాగర్జన సభకు, ఆదివాసీలంతా తండోప తండాలుగా గూడెం, గూడెం నుంచి తరలిరావాలని సమావేశంలో తీర్మానించారు. ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనెం.ప్రదీప్



కుమార్ అధ్యక్షతన ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సి.పి. యం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సున్నం.రాజులు, వైసిపి ఆదివాసి నాయకులు పిట్టా.రామారావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, వై సి పి ఆదివాసీ నాయకులు నాయకపోడు జిల్లా నాయకులు, చిక్కాల.బాలు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ వైస్ ఛైర్మన్ వేటకాని. మల్లయ్య, కొండారెడ్ల సంఘం జిల్లా నాయకులు ముర్ల.కనకారెడ్డి, ఆదివాసీ సంఘాల నాయకులు సున్నం.రాజు,సీనియర్ నాయకులు పొడియం.రాజు, కోటం. జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోయం. చినబాబు, కార్మిక సంఘం నాయకులు గొర్రె రాజు, ఆదివాసి నాయకులు కుంజ.నాగిరెడ్డి, తోడం రాజు, పులి బొజ్జి, కారం సత్తిబాబు, కుంజ కన్నయ్య, నాయకపోడు సంఘం నాయకులు ఆత్మకూరి కాంతారావు, ప్రజా నాట్యమండలి మండల నాయకులు ఆసు. లక్ష్మయ్య, ఆదివాసీనాయకులు సోడి మల్లయ్య, గొందిదారయ్య, సోంది విశ్వనాథ్, బొప్పేన రాజు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

### ఎస్ ఐ ఎస్కే సాదిక్




**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం**

మత్తు మాదక ద్రవ్యాలకు యువతదూరంగా ఉండాలని మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే తగిన చర్యలు తప్పవని, విఆర్ పురం ఎస్ఐ ఎస్కే సాదిక్ హెచ్చరించారు. గురువారం చింతరేవుపల్లి గ్రామంలో మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలు, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాలు గురించి చింతరేపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత వక్రమార్గాలు గంజాయి సరఫరా సేవించడం వంటి వాటికి దూరంగా ఉండాలని, ఎక్కడైనా ఎవరైనా గంజాయి సరఫరా చేస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలు పట్ల వేధింపులు అసభ్యకారంగా మాట్లాడిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పెద్దలు పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ సూచించారు. రహదారి ప్రయాణంలో అతివేగంగా వెళ్లి ప్రమాదాలు బారిన పడొద్దుఅని హెల్మెంట్ లేకుండా ప్రయాణం చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్ఐ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పోలీస్ శాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు నాణ్యమైన వైద్యం చేరువ: ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి - ఏలూరు**

పేదలకు కూడా నాణ్యమైన విద్య, ఖరీదైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా టీడీపీ అధ్యక్షుడు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. గురువారం పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ శిబిరంలో వైద్యులు బీపీ,షుగర్‌తో పాటు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించగా,అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ మాలల ఫైనాన్స్ కార్పొరేష న్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, టీడీపీ నగర కార్యదర్శి రెడ్డి నాగరాజులు మాట్లాడు తూ ఎమ్మెల్యే బడేటి చంటి సేవా కార్యక్రమా లను అభినందించారు.అలాగే లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ అవసరమైన ఓ టీడీపీ కార్యకర్తకు సీఎం చంద్రబాబు సహకారంతో ఎల్‌వోసీ ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందేలా ఎమ్మెల్యే చొరవ తీసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, జిల్లా టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిపై జాయింట్ కలెక్టర్ సమీక్ష.. అధికారులకు పలు ఆదేశాలు



**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

రైతులకు సాగునీరు సరఫరాలో కలుగుతున్న ఇబ్బందులపై కాకినాడ జిల్లా జాయింట్ కలక్టర్ అపూర్వ భరత్ అధికారులతో సమీక్షించారు. ఈ మేరకు గురువారం ఆయన మండల కేంద్రమైన కాజులూరు తాహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ, వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ అధికారులతో సమావేశమై మండలంలో సాగునీరు సరఫరాపై ఆరాతీసి రైతులకు సాగునీరు విషయంలో కలుగుతున్న ఇబ్బందులు, పలువిషయాలు తెలుసుకున్నారు. తొలుత తాళ్లరేవు మండలంలో పలుచోట్ల నేరుగా వ్యవసాయ భూములు పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వభారత్ అనంతరం కాజులూరు చేరుకుని తాహసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలో గల సాగు నీరు సరఫరాపై అధికారులతో సమీక్షించిన అనంతరం రైతులకు సరఫరా చేసే సాగునీరు విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, ఎప్పటికప్పుడు పరిస్థితులను తమకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రస్తుతం వర్షాలు లేని కారణంగా రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందకపోవడంపై ప్రస్తుతం వస్తున్న సాగునీరుని రైతులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మండలంలో పలుచోట్ల సాగు నీరు అందక రైతులు అయోమయం పరిస్థితిలో ఉన్నారు. పలుచోట్ల భూములు భీటలు వారి రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఏది ఏమైనా ప్రకృతి సహకరిస్తే కానీ పూర్తిస్థాయిలో నీరు అందే పరిస్థితి ఇప్పట్లో లేదని అధికారులు సైతం ఈవిషయంపై స్పష్టం చేస్తున్నారు. ఈ సమీక్షలో తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, వ్యవసాయ అధికారి వి. అశోక్, ఇరిగేషన్ జేఈ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షుడిగా తల్లాడ శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాభూమి ప్రతినిధి - చాట్రాయి**

చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం (222/2019) వ్యవస్థాపక అధ్యక్షులు చలపాటి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పోసిన.చెంచు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరీదు శివరామకృష్ణ సమక్షంలో నూజివీడు నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షుడిగా తల్లాడ. శ్రీనివాసరావు నీ,చాట్రాయి మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా భూబత్తుల చెన్నారావు చాట్రాయి గౌడ సంఘం ఉపాధ్యక్షులుగా పలగాని లక్ష్మీనారాయణ, చింతగుంట్ల చిన్న రంగయ్య కార్యదర్శులుగా చింతా శ్రీనివాస రావు, కంటే అప్పారావు చాట్రాయి మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ



చాట్రాయి మండల పరిషత్ వైస్ ఎంపీపీ పరస వెంకటేశ్వరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికైన నాయకులకు నియామక పత్రాలు ఇచ్చి, ప్రమాణం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం నాయకులు కోనకళ్ల రెడ్డమ్మ, వీరంకి రామచంద్రరావు, మాధు శివయ్య, మట్ట రామాశంకర్, కొండేటి కొండ, కృష్ణ జిల్లా అధ్యక్షులు ఉయ్యూరు మురళి, ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు మాదాసు చంద్రకళ చిన్న పుల్లయ్య రాష్ట్ర యువత అధ్యక్షులు చింతా.అనిల్, చింత గుంట్ల వెంకటేశ్వరరావు మిద్దె శివాజీ బొర్రా నాగేశ్వరరావు మడుపల్లి సత్యనారాయణ, మల్లవల్లి రాధాకృష్ణ ,యూత్ నాయకులు సాయికృష్ణ, సాయిగౌడ్ పాల్గొనీ ప్రసంగించారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి: దళిత సేన



**ప్రజాభూమి - ఏలూరు**

రాష్ట్రంలోని ఎస్సీ లబ్ధిదారులకు అందించే సబ్సిడీ రుణాలను ఎాజు౯ా లేదా ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా కాకుండా నేరుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే మంజూరు చేయాలని దళిత సేన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.ఈ మేరకు గురువారం తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్, మాజీ తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది.ఎస్సీ కార్పొరేషన్ నిధులతో అమలు చేస్తున్న సబ్సిడీ రుణ పథకాలను నేరుగా కార్పొరేషన్ ద్వారానే లబ్ధిదారులకు అందిస్తే పారదర్శకత పెరిగి, అర్హులైన ఎస్సీలకు సకాలంలో ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర మహిళా కార్యదర్శి బేతాళ జయసుధ, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు దిరిసిపాం కృష్ణమూర్తి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి పింగుల ఇదియా పాల్గొన్నారు.అనంతరం దళిత సేన ప్రతినిధులు చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని శాలువాతో సత్కరించి,తమ వినతిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# చెరువుల అభివృద్ధితో గ్రామాల అభివృద్ధి సాధ్యం

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారది

**ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు**

నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో జలధార జలహారతి 100 డేస్ ప్రోగ్రాం లో భాగంగా ఈ వంటకాలువ పనులు చేపట్టామని రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు.నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో కాంతమ్మ చెరువు నుండి పల్లెర్లమూడి సప్లై ఛానల్ కింద సి ఎస్ ఆర్ ప్రోగ్రాం లో ఈ పనులు ప్రారంభించామని మంత్రి అన్నారు. గ్రామంలో కాంతమ్మ చెరువు నుండి సప్లై ఛానల్ సుమారు ఐదు కిలోమీటర్ల దూరం గల కాలువ పనులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.గతంలో రెండు కిలోమీటర్లు పనులు చేయగా మిగిలిన మూడు కిలోమీటర్ల మట్టి పూడిక పనులను సిఎస్ఆర్ ప్రోగ్రాంలో ప్రారంభించమన్నారు.మొదటిగా టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. గతంలో పెద్ద చెరువు నుండి చిన్న చెరువులకు నీరు అందించే ప్రక్రియ ఉండేదని ఒకదానికి ఒకటి అనుసంధానం చేస్తూ లింక్ ఉండేదని పెద్దచెరువులు పూర్తిగా నిండి దిగువ ప్రాంతచెరువు వారికి సాగు నీరు లేని సమయంలో వేరే చెరువు నుండి ఒక చెరువుకి ఒకదాని వెంబడి ఒక చెరువుకి నీరు అందేదని కానీ ఆధునిక టెక్నాలజీతో ఫ్రీ విద్యుత్ ద్వారా బోర్లుతో సాగుచేయడం అలవాటైందని అన్నారు. పూర్వీకులు మనకు అందించిన చెరువులు మరియు చెరువుల లింక్అప్ కెనాల్లు మొత్తం పూడ్చివేతకు గురైనవి అన్నారు. జలదార జల హారతి 100 డేస్ ప్రోగ్రాం లో భాగంగా ఈ పనులు ప్రారంభించామని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో ప్రతి ఒక్క ఎకరానికి సాగు నీరు అందే ఉద్దేశంతో ఈ ప్రోగ్రాం చేపట్టామన్నారు. చెరువులు మరియు కాలువ పూడిక పనులు అవసరం మేరకు ఆసక్తి గల రైతులు 100 డేస్ ప్రోగ్రాములు పూర్తి చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో త్రాగు సాగునీరు ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరికి త్రాగునీరు సాగునీరు అందేలా మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళిక బద్ధంగా 100 డేస్




జలధార జల హారతి కాలువ పనులు చేపడుతున్నారని. పోలవరం ప్రాజెక్ట్ వచ్చే ఆగస్టు ఆగస్టు 15కి లెఫ్ట్ మెయిన్ కెనాల్ను అనకాపల్లిలో ప్రారంభించాలని నిశ్చయించారన్నారు. వినుకొండ ప్రాజెక్ట్ ఆగస్టు 30వ తేదీ లోపు పూర్తి చేయాలని ఇలా ఒక ప్రణాళిక బద్ధంగా ,కూటమి ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టులను చేపడుతుందన్నారు. నూజివీడు నియోజకవర్గం రైతులంతా మెట్ట ప్రాంతం వారని వీరివి వర్షాధార పంటలని చెరువుల నీరు ఆధారమని దాని కనుగొనగా చెరువులో పూడుకలు కాలువ పూడికలు మరమ్మతులు జరుగుతుందన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి గాద్రేజ్ సంస్థ ద్వారా వారి ప్రతినిధులతో ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు గాద్రెజ్ సంస్థ ప్రతినిధులు మరియు తెలుగుదేశం నూజివీడు పార్టీ అధ్యక్షులు వై, శ్రీనివాసు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన వీడి వైసీపీ లో చేరిక

### -కండువాలు వేసి ఆహ్వానించిన దీపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్



లేపాక్షి మండలానికి చెందిన పలువురు టిడిపి, జనసేన నాయకులు గురువారం వైకాపాలోకి చేరారు. పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి సమక్షంలో లేపాక్షి మండల కన్వీనర్ సయ్యద్ నిస్సార్, పార్టీ సీనియర్ నాయకులు శేషాద్రి రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, విజయ్ కుమార్, తిప్పన్న ,నరసింహ మూర్తి ఆధ్వర్యంలో నాయనపల్లి పంచాయతీ ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జయకృష్ణ, నరసింహ, మూర్తి, ప్రవీణ్, శివకుమార్, మధుసూదన్, నారాయణ స్వామి, లోకేష్, శివన్న, గోపీనాథ్, నవీన్ కుమార్, సాయి గంగాధర్, తదితరులు వైకాపాలోకి చేరగా దీపిక కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం పట్ల విసుగు చెందిన ఆయా నాయకులు జగన్మోహన్ రెడ్డిపై నమ్మకంతో వైకాపాలోకి స్వచ్ఛందంగా చేరాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ విభాగం కార్యనిర్వహణ అధ్యక్షులు శివ, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామాంజి, నాయనపల్లి పంచాయతీ కమిటీ ఉపాధ్యక్షుడు బాబు, నాయకులు కేశవ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### -ఆహార పదార్థాలను పరిశీలించిన ఎంఈవోలు


ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వం నిర్దేశించిన మేరకు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రకాష్, విద్యా కమిటీ చైర్మన్ సుధాకర్ సూచించారు. గురువారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎంఈఓ లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన తో పాటు భోజన వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో పాటు కూర్చుని భోజనం చేశారు. భోజన పదార్థాలు నాణ్యతగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఇదే తరహాలో భోజనం నాణ్యతగా ఉంటుంది విద్యార్థులు అధికారులతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థినిలు చదువుతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రకాష్ సూచించారు. గురువారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 14 సంవత్సరాలు నిండిన విద్యార్థినులకు క్యాన్సర్ వ్యాధి రాకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా విద్యార్థినుల ఆరోగ్యంతో పాటు పోషకాహారాన్ని కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బాలికలకు క్యాన్సర్ వ్యాధి సోకకుండా 14 సంవత్సరాలు నిండిన వారందరికీ ఉచితంగా వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత విద్యార్థినులు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకొని ఆరోగ్యంగా విద్యాభ్యాసం సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఆరోగ్యశాఖ సిబ్బంది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎస్ పాయింట్స్ నుంచి రేషన్ షాపులకు నిత్యవసర వస్తువులు సక్రమంగా పంపిణీ జరగాలి

### ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



మండల్ లెవెల్ స్టాక్ పాయింట్స్ నుంచి రేషన్ షాపులకు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ జరగాలని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కళ్యాణదుర్గం మండలంలోని ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్ ను ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రేషన్ షాప్ డీలర్లకు నిత్యవసర సరుకుల పంపిణీలో ఎటువంటి తేడాలు లేకుండా సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం అక్కడ ఉన్న స్టాక్ వివరాలు అడిగి తెలుసుకొని నిత్యావసర వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శోభారాణి, పౌరసరఫరాల డిఎం రమేష్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్, ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో జగన్నాథ రథయాత్ర

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో గురువారం జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఒడిశాలోని పూరి జగన్నాథ రథయాత్ర స్ఫూర్తితో హిందూపురం పట్టణంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర భక్తి పారవశ్యానికి ప్రతీకగా నిలిచింది. ముద్దిరెడ్డిపల్లి నుంచి ప్రారంభమైన రథయాత్ర అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, రహమత్‌పూర్ సర్కిల్ మీదుగా సాగింది.సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, యువతులు చేసిన భక్తి నృత్యాలు, భజనలు, కీర్తనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అడుగడుగునా భక్తులు హారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి, మొక్కుబడులు తీర్చుకుంటూ జగన్నాథ స్వామి ఆశీస్సులు పొందారు.జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర అమ్మవారి దేవతామూర్తులను అలంకరించిన రథాన్ని వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. రథయాత్ర సాగిన మార్గమంతా "జై జగన్నాథ్" నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టడంతో రథయాత్ర ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ముద్దిరెడ్డిపల్లి, హిందూపురం తదితర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## హంద్రీ-నీవా రెండవ దశ కాలువ యాత్రను జయప్రదం చేయండి

### రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ పిలుపు!

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




అనంతపురం జిల్లా వైయస్సార్సీపి రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ జరుప తలపెట్టిన హంద్రీ-నీవా రెండవ దశ కాలువ యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నది. వక్తలు మాట్లాడుతూ వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, సాకే శైలజనాథ్, మాజీ మంత్రి మరియు రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ రాష్ట్ర కోఆర్డినేటర్, ఉరవకొండ మాజీ శాసనసభ్యులు వై విశ్వేశ్వర్ రెడ్డి, కెవి రమణ, రాయలసీమ జోనల్ అధికార ప్రతినిధి, ఈ యాత్రలో ప్రజలు, రైతులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరముల కాలంలో హంద్రీ-నీవా మొదటి దశ వెడల్పు పనులు, రెండవ దశ లైనింగ్ పనులకు సుమారు 3,850 కోట్లు వెచ్చించి ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ పనుల వల్ల ఇటు ప్రజలకు, అటు రైతులకు ఏమేరకు ప్రయోజనం జరిగింది? పనులలో నాణ్యతా లోపాలు ఏమైనా ఉన్నాయా? తదితర విషయాలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకొని,ఏవైనా లోపాలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలనే సదుద్దేశంతో జరుపతల పెట్టిన ఈ కార్యక్రమంలో ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ రాష్ట్ర నాయకులు, సాంకేతిక నిపుణులు, అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు జిల్లా పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం హంద్రీ-నీవా రెండవ దశ కింద గల స్థానిక ప్రజలు, రైతుల సమక్షంలో జరిగుతున్న కారణంగా సంబంధిత ప్రజలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి. ఈ సందర్భంగా హంద్రీ-నీవా లక్ష్యం,40 సంవత్సరంలలో ఏ ప్రభుత్వం ఏ మేరకు చేసింది? ఆ మేరకు ప్రయోజనం జరిగిందా, లేదా అనే సత్యాలను ప్రజల నుండి తెలుసుకోవడం జరుగుతుంది. ఒకవేళ లక్ష్యం నెరవేరక పోయి ఉంటే ఈ పనులన్నీ ఎవరి కోసం చేస్తున్నారు, వీటి వల్ల ఎవరి ప్రయోజనాలు నెరవేరుతున్నాయి, అనే విషయాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షంపై ఉంటుంది కాబట్టి, వైయస్సార్సీపి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో గల ప్రాజెక్టుల స్థితిగతులను తెలుసుకోవడంలో భాగంగా టాస్క్ ఫోర్స్ అన్ని ప్రాజెక్టుల యాత్రలను చేయ తలపెట్టింది. 40 సంవత్సరములుగా పూర్తి గాని రాయలసీమ ప్రాజెక్టుల స్థితిగతులను తెలుసుకోవడం కోసం, అన్ని ప్రాజెక్టులను సందర్శన చేయాలని ఈనెల 13వ తేదీన నెల్లూరులో జరిగిన వైయస్సార్సీపి రాయలసీమ టాస్క్ ఫోర్స్ సమావేశంలో తీర్మానించడం జరిగింది. అందులో భాగంగా అన్ని ప్రాజెక్టుల సందర్శించి, వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వాటిని సకాలంలో పూర్తి చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు రూపొందించబడతాయి. అలాగే వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టులను ఏ విధంగా సకాలంలో పూర్తి చేయాలో కార్యాచరణ కూడా రూపొందించబడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాక్షాత్కార వైభవోత్సవాలకు ముస్తాబైన శ్రీనివాసమంగాపురం ఆలయం..!

### వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం.. -మూడు రోజుల పాటు వైభవంగా వాహన సేవలు..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:





జూలై 17 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సాక్షాత్కార వైభవోత్సవాల సందర్భంగా శ్రీనివాసమంగాపురంలోని ఆలయంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఉదయం 6 గంటల నుంచి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షించి ఆలయాన్ని ఆధ్యాత్మికంగా ముస్తాబు చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు.

మూడు రోజుల పాటు దివ్య వాహన సేవలు..

సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా జూలై 17న పెద్దశేష వాహనం, జూలై 18న హనుమంత వాహనం, జూలై 19న గరుడ వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ప్రతిరోజూ రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనం ప్రసాదించనున్నారు.

స్వామివారికి పరదాల విరాళం..

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా తిరుపతికి చెందిన భక్తుడు నరసింహులు స్వామివారికి వరదాలను విరాళంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధులనుగుర్తిస్తే ఆరోగ్యవంతమైన జీవితం

### -కార్మికులు విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్




చాలామంది కార్మికులు తమకు ఎలాంటి వ్యాధులు లేవనే భరోసాతో ఉంటారని, అయితే ఆరోగ్యంగా కనిపించే వారిలో సైతం ఎన్నో వ్యాధులు దాగి ఉండే అవకాశం ఉందని, వాటిని ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే కార్మికులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతారని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ సూచనల మేరకు హిందూపురం మున్సిపాలిటీ, చైతన్య స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, వ్యాధులు తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ ఉద్యోగులు ప్రజల మధ్య నిరంతరం పనిచేస్తుండటంతో వారి ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని చెప్పారు. అందుకే మున్సిపాలిటీలోని కార్మికులందరికీ ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో మున్సిపల్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), సిఫిలిస్‌తో పాటు ఇతర రక్త పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్య సలహాలు అందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. చైతన్య స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సమత మాట్లాడుతూ, ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా చికిత్స సులభమవుతుందని, ఎయిడ్స్ నియంత్రణతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, కేశవ, చైతన్య సంస్థ ప్రాజెక్టు మేనేజర్ తిప్పేస్వామి, ఏఎన్ఎం మంజుల, చైతన్య సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ టెక్స్ 2026: 'ఆంధ్రప్రదేశ పెవిలియన్'ను సందర్శించిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత

### కళాకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం.. లేపాక్షి పెవిలియన్‌లో చేనేత కళల ప్రదర్శనను కొనియాడిన మంత్రి

ప్రజాభూమి, న్యూఢిల్లీ,



న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 'భారత్ టెక్స్ 2026' అంతర్జాతీయ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ (లేపాక్షి) పెవిలియన్‌ను రాష్ట్ర చేనేత, జౌళి, వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత పెవిలియన్‌లోని వివిధ స్టాళ్లను పరిశీలించి, ప్రదర్శనలో పాల్గొన్న హస్తకళాకారులతో ముచ్చటించారు. వారి అద్భుతమైన ప్రతిభను, నైపుణ్యాన్ని ఆమె ఎంతగానో అభినందించారు. రాష్ట్రానికి చెందిన సాంప్రదాయ చేనేత, హస్తకళల వైభవాన్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై చాటిచెప్పడంలో లేపాక్షి సంస్థ చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు.

ఆకట్టుకున్న ప్రత్యక్ష ప్రదర్శనలు: ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో రాష్ట్రానికి చెందిన నాలుగు ప్రసిద్ధ సాంప్రదాయ కళలైన క్రోచెట్ లేస్ , పెడన కలంకారీ కార్పెట్ వీవింగ్, కలంకారీ బ్లాక్ ప్రింటింగ్ రంగాలకు చెందిన మాస్టర్ కళాకారులు ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలు దేశ, విదేశాల నుంచి వచ్చిన డిజైనర్లు, ఎగుమతిదారులు, పరిశ్రమ ప్రతినిధులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

అద్భుతమైన స్పందన -- వ్యాపార అవకాశాలు: భారతదేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ ప్రదర్శనల్లో ఒకటైన 'భారత్ టెక్స్ 2026'లో ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌కు విపరీతమైన ఆదరణ లభించింది. ప్రదర్శన పొడవునా 3,000 మందికి పైగా సందర్శకులు ఈ పెవిలియన్‌ను సందర్శించారు. దీని ద్వారా దేశీయ, అంతర్జాతీయ కొనుగోలుదారుల నుండి 120కి పైగా ట్రేడ్ ఎంక్వయిరీలు వచ్చాయి. అంతేకాకుండా, ప్రొడక్ట్ సోర్సింగ్, డిజైన్ కొలాబరేషన్స్, ఎగుమతి భాగస్వామ్యాల కోసం పలు సంస్థలు ఆసక్తి కనబరిచాయి. ఇది ప్రపంచ మార్కెట్‌లో ఏపీ హస్తకళలకు ఉన్న డిమాండ్‌ను స్పష్టం చేస్తోంది.

కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అండ: పెవిలియన్‌కు వచ్చిన భారీ స్పందన పట్ల మంత్రి ఎస్. సవిత హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చేనేత, హస్తకళల రంగాన్ని బలోపేతం చేసేందుకు, కళాకారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు. సాంప్రదాయ నైపుణ్యాలను కాపాడుకుంటూనే, సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని, కళాకారులకు విస్తృతమైన మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు దేశ, విదేశీ ప్రదర్శనలలో పాల్గొనేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

భారత్ టెక్స్ 2026లో లేపాక్షి సాధించిన ఈ విజయం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని మరింత పెంపొందించడమే కాకుండా, కళాకారుల కుటుంబాల్లో స్థిరమైన ఉపాధి అవకాశాలకు సరికొత్త బాటలు వేశాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## పోగొట్టుకున్న బంగారు గొలుసు బాధితురాలికి అప్పగింత

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



తేదీన మహాశివరాత్రి పండుగ రోజున, రేణిగుంట మండలం వికలాంగుల కాలనీకి చెందిన రమీజా అనే మహిళ తన 8 గ్రాముల బంగారు గొలుసును గాజులమండ్యం ఇండి యన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద పోగొట్టుకుంది. అదే రోజు ఆమె గాజులమండ్యం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసి, పోగొట్టుకున్న తన 8 గ్రాముల బంగారు గొలుసును వెదికి ఇప్పించవలసిందిగా కోరింది. దీనిపై రేణిగుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వీ. మంజునాథ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది పీసీలు మహేంద్ర బాబు, మణిలు సంఘటన స్థలమైన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద ఉన్న సీసీటీవీ కెమెరా దృశ్యాలను పరిశీలించారు. పరిశీలనలో, క్రింద పడిపోయిన బంగారు గొలుసును ఒక మగ వ్యక్తి తీసుకున్నట్లు గుర్తించారు. తదుపరి విచారణలో, ఆ వ్యక్తి తిరుపతి, ఎస్వీ నగర్‌కు చెందిన ఏసు బాబు అని గుర్తించి, అతడిని ఈ రోజు అనగా 16-07-2026 వ తేదీన గాజులమండ్యం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారించగా, తనకు బంగారు గొలుసు దొరికిన విషయం అంగీకరించి, పోలీస్ స్టేషన్‌లో బంగారు గొలుసును అప్పగించాడు. అనంతరం, పోలీసు వారు పోగొట్టుకున్న 8 గ్రాముల బంగారు గొలుసును రమీజాకు అప్పగించారు. పోగొట్టుకున్న బంగారు గొలుసును గుర్తించి, బాధితురాలికి తిరిగి అప్పగించడంలో కృషి చేసిన రేణిగుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వీ. మంజునాథ రెడ్డి, అలాగే పీసీలు మహేంద్ర బాబు, మణిలను రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

## షిరిడి సాయిబాబాకి విశేష పూజలు

### - ప్రత్యేక అలంకారంలో సాయినాథుడు

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

### ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.



ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

ప్రజాభూమి,పులివెందుల



సమాజంలో లింగ వివక్షను నిర్మూలిం చి, బాలికల హక్కులను పరిరక్షించేం దుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహ రించాలి అని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. ఖాజా మొనుద్దీన్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పి.సి.,పి. ఎన్.డి.టి. చట్టం అమలుపై ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. ఖాజా మొనుద్దీన్ ఆధ్వర్యంలోసబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొనుద్దీన్ మాట్లాడుతూ, ఆడ శిశువుల రక్షణకు, లింగ సమానత్వ సాధనకు పి.సి., పి.ఎన్.డి.టి. చట్టం కీలకమని తెలిపారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా ల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీకాంత, ఆర్.ఎం.ఓ డాక్టర్ నవీన్ కుమార్, భాకరాపురం నాగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ శాంత కుమార్, డాక్టర్ స్నేహ ప్రత్యూష, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డుకు ఉషాకిరణ్ హైస్కూల్ విద్యార్థిని ఎంపిక

### - పదో తరగతిలో మండల ప్రథమ స్థానం సాధించిన షేక్ అఫ్సాన్‌కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందించే షైనింగ్ స్టార్ అవార్డుకు వేంపల్లెలోని ఉషాకిరణ్ హైస్కూల్ కు చెందిన విద్యార్థిని షేక్ అఫ్సాన్ ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.ఎస్. రమణారెడ్డి తెలిపారు. అఫ్సాన్ పదో తరగతి పరీక్షల్లో 592 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్ర ప్రభుత్వ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అఫ్సాన్‌ను కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డ్సుకు శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థినుల ఎంపిక

### - పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభతో షైనింగ్ స్టార్స్ అవార్డ్సుకు ఎంపిక- పాఠశాల కరస్పాండెంట్ బి చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమానికి వేంపల్లిలోని శ్రీ చైతన్య హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు జూటూరు రజిత, కె. షైనీ రోషిణి ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.తమ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినులు ఈ అవార్డులకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన బోధన ఫలితంగానే ఈ గౌరవం దక్కిందన్నారు. అనంతరం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, బి. చైతన్య రెడ్డి ఎంపికైన విద్యార్థినులు జూటూరు రజిత, కె. షైనీ రోషిణిలను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

## ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని రాణి తోపులో ప్రేమ విఫలమై ఉదయ్ కుమార్ (22) అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . కుటుంబ సభ్యులు,స్థానికులు తెలిపిన కథనం మేరకు వేముల మండలం చాగలేరు గ్రామానికి చెందిన నల్లబల్లె రాధ కుమారుడు నల్లబల్లె ఉదయ్ ప్రేమించిన యువతికి ఇటీవల మరో వ్యక్తితో వివాహం జరగడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో బుధవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని కుటుంబ సభ్యులు వెంటనే పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.అయితే చికిత్స పొందుతూ ఉదయ్ మృతి చెందాడు. ఈ ఘటనతో చాగలేరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## మూడు నెలలుగా నిలిచిన బోరు మరమ్మతులు..

- వెంకటేశ్వరాపురంలో తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులు
- త్వరగా నీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్థుల విజ్ఞప్తి
- వారం రోజుల్లో కొత్త మోటార్‌తో నీరు అందిస్తామని పంచాయతీ కార్యదర్శి హామీ



ప్రజాభూమి, సిద్ధవటం:

మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధి వెంకటేశ్వరాపురం గ్రామం రోడ్డు నెం.9లో శ్రీ భద్రావతి భావనారాయణ ఆలయం సమీపం లోని తాగునీటి బోరు మూడు నెలలుగా పనిచేయ కపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోరుకు సంబంధించిన పైపు లు, మోటార్‌ను మరమ్మతుల కోసం తొలగించినప్ప టికీ ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీటి కొరత కారణంగా విద్యార్థులు పాఠశాలలకు, పెద్దలు తమ ఉపాధి పనులకు సమయానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. బోరు పైపులు మూడు నెలలుగా బహిరంగ ప్రదేశంలోనే ఉండటంతో అవి దెబ్బతినే ప్రమాదం ఉందని, ఎవరైనా అపహరిస్తే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. పలుమార్లు మీడియా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని, వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మీనరసయ్యను వివరణ కోరగా, పాత మోటార్ పూర్తిగా పాడైపోవడంతో కొత్త మోటార్ మంజూరైందని, వారం రోజుల్లో బోరును పునరుద్ధరించి గ్రామానికి తాగునీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు.

## లక్ష్మమ్మకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని వేడుకోలు

### -నాలుగేళ్లుగా మంచానికే పరిమితమై ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నల్లు లక్ష్మమ్మ అనే వృద్ధురాలు గత నాలుగేళ్లుగా పక్షవాతంతో మంచానికే పరిమితమైనప్పటికీ వికలాంగుల పెన్షన్ మంజూ రు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, లక్ష్మమ్మకు నాలుగేళ్ల క్రితం పక్షవాతం రావడంతో శరీరంలోని ఒక చేయి, ఒక కాలు పనిచేయకుండా పోయాయి. వికలాంగుల పెన్షన్ కోసం సదరం ధ్రువీకరణ పత్రం నిమిత్తం దరఖాస్తు చేయగా, 2024 ఆగస్టు 12న రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి తాత్కాలిక సదరం సర్టిఫికెట్ జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. అనంతరం తిరుపతి రమాదేవి ఆసుపత్రిలో చికిత్స కోసం సుమారు రూ.7 లక్షలు ఖర్చు చేసినా ఆరోగ్యం మెరుగుపడలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మమ్మ కుమారుడు లక్ష్మీరమణ మాట్లాడుతూ, తమ తల్లి పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నందిపల్లె చెరువుకు చేరిన కృష్ణా జలాలకు జలహారతి

### - సాగునీటి పంపిణీ పనులపై అధికారులతో సమీక్ష

### - నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



నందిపల్లె చెరువుకు కృష్ణా జలాలు చేరిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), తుంగభద్ర ప్రాజెక్టు హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ మండల పరిశీల కుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కృష్ణా జలాలకు జలహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి నందిపల్లె చెరువును పరిశీలించి, సాగునీటి పంపిణీ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. కాలువల శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే వేంపల్లె పాపాగ్ని నదికి కూడా కృష్ణా జలాలు చేరనున్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టెయిల్ ఎండ్ వరకు సాగునీరు అందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ మహమ్మద్, షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, యాసిన్, గంగాధర్ రెడ్డి, రాజా నాయక్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మతో పాటు పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు టెట్ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) ఆధ్వర్యంలో రూపొందించిన టెట్ మెటీరియల్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరమని ఏఐఎఫ్ఇటిఓ జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి, ఎస్టీయు జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రమణ్యం తెలిపారు. ఎస్టీయు రాష్ట్రసంఘం రూపొందించిన టెట్ మెటీరియల్ ను గురువారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులందరికీ టెట్ తప్పనిసరి అన్న నిబంధనను పార్లమెంటులో చట్ట సవరణ ద్వారా రద్దు చేయించడానికి ఉద్యమాలు, పోరాటాలు చేస్తూనే,మరోవైపు ప్రత్యేక టెట్ నిర్వహణకు,అర్హత మార్కుల తగ్గింపునకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కోవలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ రాయడానికి ఉపయోగపడేలా అనుభవజ్ఞులైన నిపుణులతో రూపొందించిన ఈ మెటీరియల్ ను ఉపాధ్యాయులందరూ వినియోగించుకోవాలన్నారు. పార్లమెంటులో విద్యాహక్కు చట్ట సవరణ చేసి టెట్ తప్పనిసరి అన్న నిబంధనను ఉపసంహరించుకునే వరకు సంఘపక్షాన పోరాటాలు ఆపే ప్రసక్తే లేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి,గురయ్య, బాలరాజు,రాజగోపాల్ రెడ్డి, రీజనల్ ఆఫీస్ ఇంచార్జి కె. శ్రీనివాసులు,మండలశాఖల ప్రధానబాధ్యులు ఎ.జయరామిరెడ్డి,వి.వి.నారాయణ,బి.శ్రీనివాసులు,ప్రదీప్, నాగసుబ్బారెడ్డి,గురుప్రసాద్, పీర్ భాష,సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి,జిల్లాకమిటీ సభ్యులు,మండలకార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## చేనేత శాఖ సహాయ సంచాలకుడు పిచ్చేశ్వర్‌రావుకు ఘన వీడ్కోలు

### డిప్యుటేషన్‌పై విజయవాడ ఆప్కోకు బదిలీ నేపథ్యంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సన్మానం



ప్రజాభూమి, సిద్ధవటం: కడప చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బి. పిచ్చేశ్వర్‌రావు డిప్యుటేషన్‌పై విజయవాడ ఆప్కోకు వెళుతున్న సందర్భంగా గురువారం కడప చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీకి చెందిన నాలుగు, ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాధవరం, కొం డమాచుపల్లె గ్రామాలకు చెందిన మూడు చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి పిచ్చేశ్వర్‌రావును ఘనంగా సన్మానించారు. కడప జిల్లాలో 18 నెలలపాటు విధులు నిర్వహిస్తూ చేనేత సహకార సంఘాల బలోపేతం, చేనేత కార్మికుల సంక్షేమానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులోనూ ఉన్నత పదవుల్లో మరింత సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల శ్రీహరి, తిరువీధుల ఆంజనేయులు, శ్రీరాందాసు వెంకట్, జింకా శ్రీనివాసులు, ఆలూరు వెంకటసుబ్బయ్య, మునగపాటి సుబ్బరాయుడు, చీరాల సుబ్బరాయుడు తదితర సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డుకు శ్రీ నలంద విద్యార్థి ఎంపిక



ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే షైనింగ్ స్టార్ అవార్డుకు సిద్ధవటం శ్రీ నలంద పాఠశాలకు చెందిన విద్యార్థి కోటపాటి గోపి సునంద ఎంపికైనట్లు పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్. వెంకటేశు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో గోపి సునంద 565 మార్కులు సాధించి ఈ అవార్డుకు అర్హత సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, ప్రతి ఏడాది తమ పాఠశాల విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి విద్యార్థి పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో అభినందనీయమని చెప్పారు. అవార్డుకు ఎంపికైన కోటపాటి గోపి సునందను పాఠశాల కరస్పాండెంట్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆరు నెలల్లో 53 మందిపై ఎక్సైజ్ కేసులు



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సిద్ధవటం, అట్లూరు, ఒంటిమిట్ట మండలాల్లో ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ఆరు నెలల వ్యవధిలో 53 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. గురువారం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 41 మంది, అక్రమంగా మద్యం విక్రయించిన 12 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో 68 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని సీఐ రాజశేఖర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నారాయణ పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డుకు నారాయణ హైస్కూల్ విద్యార్థినులు ఎంపిక

### - పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రదానం చేసే షైనింగ్ స్టార్ అవార్డుకు వేంపల్లెలోని నారాయణ హైస్కూల్ విద్యార్థినులు కంభం కీర్తన (587 మార్కులు), దాసరి కీర్తన (579 మార్కులు) ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ కొట్టె నారాయణరెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర ప్రభుత్వ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డుకు ఎంపికైన విద్యార్థినులను కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నేషనల్ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన పల్లె ధృతి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఇటీవల 4రోజుల పాటు కాకినాడలో జరిగిన 13వ ర్యాంకింగ్ "ఓపెన్ నేషనల్ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్" 8-10 సంవత్సరాల వయస్సు విభాగంలో డి.తంబళ్లపల్లెకు చెందిన మాజీ సింగిల్ విండో సొసైటీ ప్రెసిడెంట్ పల్లె ఉమామహేశ్వర రెడ్డి మనవరాలు పల్లె ధృతి 2గోల్డ్ మెడల్స్,1సిల్వర్ మెడల్ మొత్తం 3 పథకాలు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు.ధృతి తండ్రి పల్లె శివక్రిష్ణారెడ్డి అనంతపురం జిల్లాలో ఆర్ డబ్ల్యు ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు.చిన్నప్పటి నుంచి తమ కుమార్తెకు స్కేటింగ్ పట్ల ఉన్న ఆసక్తిని గమనించి నిపుణులచే శిక్షణ ఇప్పించడం జరిగిందని ధృతి తండ్రి శివకృష్ణారెడ్డి తెలిపారు.గతంలో కూడా జిల్లా,రాష్ట్రస్థాయిలో పలు పథకాలు సాధించడం జరిగిందన్నారు.అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడమే తన లక్ష్యమని ధృతి ఈ సందర్భంగా తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ధృతి సమీప బంధువులు మాజీ జెడ్పిటిసి సభ్యుడు నందిగారి వెంకటసుబ్బారెడ్డి,ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్(ఏఐఎఫ్ఇటిఓ) జాతీయకార్యదర్శి పి.రమణారెడ్డి,ఉపాధ్యాయుడు పి.రామక్రిష్ణారెడ్డి,ధృతి పెదనాన్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ పి.హరి ఓబుల్ రెడ్డి,తడుకు చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ గంగసాని వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## బాలాజీ కాలనీ సర్కిల్ లో ఆధునిక బస్ షెల్టర్‌ను ప్రారంభోత్సవ తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కూటమి నాయకులు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా, ప్రముఖ దాత దివంగత వి. వెంకట ముని శెట్టి జ్ఞాపకార్థం తిరుపతి బాలాజీ కాలనీ సర్కిల్‌లో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొని, రిబ్బన్ కట్ చేసి బస్ షెల్టర్ ను ప్రజల వినియోగం కోసం అంకితం చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ: తిరుపతి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం సామాజిక బాధ్యతతో వి. వెంకట ముని శెట్టి స్మారకార్థం ఈ నూతన బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, తెదేపా తిరుపతి ఇంచార్జి జేబీ శ్రీనివాస్, గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు, శక్తి యాప్,, మాదకద్రవ్యాలపై, విద్యార్థులకు అవగాహన- సీఐ మంజునాథరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.(రూరల్)



తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ ఆదేశాలు, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ రోజు గాజుల మండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని వి.బి.ఆర్. కళాశాలలో గాజులమండ్యం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మంజునాథ రెడ్డి, గాజులమండ్యం ఎస్.ఐ.హరీష మరియు పోలీసు సిబ్బంది కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, శక్తి యాప్, మహిళలపై జరిగే నేరాలు, మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్ప్రభావాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాల నుండి ఎలా అప్రమత్తంగా ఉండాలి, మహిళల భద్రత కోసం శక్తి యాప్ ను వినియోగించాలన్నారు, ఎలాంటి నేరాలువిద్యార్థుల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు, అలాగే 7డ్రగ్స్‌కు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో, వి బి ఆర్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మురళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన : బియ్యపు వాణి రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి మండలం, నారాయణపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపి గౌడ్ వాళ్ళ అన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు మురళి ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి మృతి చెందారు. కావున నేడు వారి కర్మ క్రియల లో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు వాణి రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి,శ్రీరాములు గౌడ్,వెంకటేశ్వర్లు నాయుడు, మోహన్,అంకయ్య,పసల కృష్ణయ్య, హరినాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గుండూరు మునెమ్మ కి నివాళులర్పించిన జనసేన నాయకులు:దండి నరేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



జనసేన పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న క్రియాశీల జనసైనిక్ గుండూరు రాజు మాతృమూర్తి గుండూరు మునెమ్మ అనారోగ్యంతో పరమపదించారనే విషాద వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ సందర్భంగా పద్మా నగర్ గ్రామానికి వెళ్లి మునెమ్మ దేహానికి పుష్పాంజలి ఘటించి అశ్రునివాళులర్పించాను. వారి పవిత్ర ఆత్మకు సద్గతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని గుండూరు రాజు , మణి , వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు మరియు శ్రేయోభిలాషులకు ప్రసాదించాలని హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో నాతో పాటు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, రేణిగుంట మండల అధ్యక్షులు చిన్నతోటి నాగరాజు , టౌన్ అధ్యక్షురాలు ఆకుల భాగ్యమ్మ , ఐటీ కోఆర్డినేటర్ దీనదయాళ్ , మాజీ వార్డు సభ్యులు భాషా , బొక్కిసం వెంకటరామయ్య , అలాగే లోకేష్, మునికృష్ణ, వెంకీ, కార్తీక్ తదితర రేణిగుంట మండల జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొని మునెమ్మ కి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్లిష్ట సమయంలో గుండూరు కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు -- వెంట డాక్టర్ పనబాక లక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల



కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సతీమణి నారా భువనేశ్వరి తో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యురాలు డాక్టర్ పనబాక లక్ష్మి వారితో కలిసి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పనబాక లక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరిపై శ్రీవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, శాంతి, సుభిక్షాలతో అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.

## సమాన పనికి సమాన వేతనం 26,000 అమలు కై జూలై 30న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా జూలై 30న కలెక్టరేట్ ధర్నాని జయప్రదం కోరుతూ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆవరణలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు యస్.జయచంద్ర, ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. చిన్నబాబు, ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి గండికోట నాగవెంకటేష్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ తక్షణమే రెగ్యులర్ చేయాలని, అందరికీ మినిమమ్ టైమ్ స్కేల్ (మీూ) అమలు చేయాలని, యూనివర్సిటీలో పనిచేస్తున్న టైం స్కేల్ ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని, ఎన్.ఎం.ఆర్, టైం స్కేల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భద్రతా ప్రయోజనాలు అమలు చేయాలని, ఇటీవల ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే అమలు చేసి అందర్నీ రెగ్యులర్ చేయాలని పై తెలిపిన డిమాండ్లు పరిష్కారం కోసం జూలై 30న తిరుపతి కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాజేంద్ర, మురగయ్య, కోశాధికారి గణేష్, సుమతమ్మ, కళావతి, మీనా పద్మ, సెల్వి, ధరణి, సుజాత తదితరులు పాల్గొన్నారు. గండికోట నాగవెంకటేష్ రాష్ట్ర కోశాధికారి ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్.



## ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, డాక్టర్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధులు తిరుపతి.



ఆంధ్రప్రదేశ్ శాసనసభ వన్యప్రాణి మరియు పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్, చింతకాయల అయ్యన్న పాత్రుడు, కమిటీ సభ్యులు తో కలిసి సమావేశం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు .ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ,జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, డి ఆర్ ఓ , జి.నరసింహులు మరియు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేణిగుంట ప్రభుత్వ హాస్పిటల్ ను "కమ్యూనిటీ హెల్త్ సెంటర్"గా మార్చాలి...

### ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి.రేణిగుంట




రేణిగుంట ప్రభుత్వ హాస్పిటల్ ను "కమ్యూనిటీ హెల్త్ సెంటర్" గా మార్చాలని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని.. తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ డిమాండ్ చేశారు.గురువారం నాడు రేణిగుంట ప్రభుత్వ ఆసుపత్రిని పర్యటించి.డాక్టర్ చక్రపాణి ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ మాట్లాడుతూ..రేణిగుంట మండలం చుట్టుపక్కల గ్రామాల నుండి సోమ,బుధ,శనివారం రోజుల్లో సుమారు 200 మందికి పైగా రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారని ఇలా ప్రతి నెల 6వేల మంది రోగులు ప్రభుత్వ హాస్పిటల్ నందు వైద్యం పొందుతున్నారని రేణిగుంట ప్రభుత్వ హాస్పిటల్ ను "కమ్యూనిటీ హెల్త్ సెంటర్" గా మార్చాలని తెలిపారు.రేణిగుంట మండల జనాభా లక్ష మందికి చేరింది.రోగులు ప్రభుత్వ వైద్యం కోసం అధిక సంఖ్యలో వస్తున్నారు. రేణిగుంట ప్రభుత్వ హాస్పిటల్ 24 గంటలు ఉన్నదాన్ని 6 పడకల నుండి 30 పడకల ఆసుపత్రిగా "కమ్యూనిటీ హెల్త్ సెంటర్" హాస్పిటల్ గా మార్చాలి.నైట్ వాచ్ మెన్ ను, హాస్పిటల్ క్లీనింగ్ మహిళను ఇద్దరిని నియమించాలి. రోగులకు త్రాగునీరు కుళాయిలు, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించాలి. రోగులు,గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మించాలి. రేణిగుంట ప్రభుత్వ హాస్పిటల్ కు చెందిన ఖాళీ స్థలం 4 ఎకరాల భూమిలో "100 పడకల ఆసుపత్రి" గా అభివృద్ధి చేయాలి.108 వాహనం ను ప్రభుత్వ హాస్పిటల్ నందు అందుబాటులో ఉంచాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## వి.బి.ఆర్. కళాశాలలో విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో గురువారం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని వి.బి.ఆర్. కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మంజునాథ రెడ్డి, గాజులమండ్యం ఎస్.ఐ. హరీష్, పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్, మహిళలపై జరిగే నేరాల నివారణ, మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను వినియోగించాలని, ఎలాంటి నేరం జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వివరించారు. అలాగే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను పోలీసు అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## మునిక్రిష్ణయ్య మృతికి మోహిత్‌రెడ్డి నివాళులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామం ఆంధ్రా బ్యాంకు కాలనీలో నివాసముంటున్న బాలకృష్ణ తండ్రి నర్సింగ్ మునిక్రిష్ణయ్య గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతికి చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మునిక్రిష్ణయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తూ సంతాపం వ్యక్తం చేశారు. మోహిత్‌రెడ్డితో పాటు నివాళులు అర్పించిన వారిలో ఎంపీటీసీ హరికృష్ణారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ పంచాయతీ అధ్యక్షులు శ్రీనులు వున్నారు.

## ఆగస్టు 27న తిరుపతిలో సీనియర్ జర్నలిస్టులకు 'ప్రజా కళావేదిక' ఘన సన్మానం!

### 30 ఏళ్ల సేవలకుగానూ ఐదుగురికి 'జీవన సాఫల్య పురస్కారం'.. సాహిత్యం, వైద్య, వివిధ కళా రంగాల ప్రముఖులకూ సత్కారం.

### ఆగస్టు 22లోపు బయోడేటాలు పంపాలని చైర్మన్ అరవ జయపాల్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో రాబోయే ఆగస్టు 27న తిరుపతి జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులు, ఎడిటర్లు, ఫొటో మరియు వీడియో కెమెరామెన్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్, కవి, జర్నలిస్ట్ అరవ జయపాల్ తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళావేదిక మహిళా అధ్యక్షురాలు రాళ్లపల్లి రజని కూడా పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే పత్రికా రంగానికి చెందిన వారి సీనియారిటీ ఆధారంగా ఈ పురస్కారాలను అందజేయను న్నారు. మీడియా అక్రిడిటేషన్‌తో 25 సంవత్సరాల సేవలు పూర్తి చేసుకున్న జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, వీడియో కెమెరామెన్లు, ఎడిటర్లు ఈ సన్మానానికి అర్హులు. 30 సంవత్సరాలకు పైగా మీడియా రంగంలో సేవలందించి, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఐదుగురు ప్రముఖ సీనియర్ జర్నలిస్టులను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచి 'జీవన సాఫల్య పురస్కారం' ప్రదానం చేయను న్నారు. ఈసారి ప్రజా కళావేదిక మరో ప్రత్యేకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జర్నలిస్టులతో పాటు సాహిత్యం, నృత్యం, మినిక్రీ, వైద్య వృత్తి, నాటక రంగం, మరియు జానపద కళలు తదితర రంగాల్లో విశేష సేవలందించిన మరో 25 మంది ప్రముఖులను ఈ వేదికపై ప్రత్యేకంగా సన్మానించనున్నారు.

ఆగస్టు 22లోపు దరఖాస్తు చేయండి

ఈ పురస్కారాలకు అర్హులైన వారు తమ పూర్తి బయోడేటాను ఆగస్టు 22వ తేదీ లోపు 9885460041 మొబైల్ నంబర్‌కు పంపాలని కమిటీ కోరింది. వచ్చిన వివరాలను పరిశీలించిన అనంతరం, కమిటీ నిర్ణయం మేరకు ఎంపికైన వారికి సమాచారం అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా అండగుండల గోపి బాధ్యతల స్వీకారం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో అండగుండల గోపి తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అండగుండల గోపి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని, కార్యకర్తల ఆశయాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. పార్టీ కోసం జెండా మోసే కార్యకర్తలే కాంగ్రెస్‌కు వెన్నెముక అని, వారి త్యాగాలు, సేవలే పార్టీకి బలమని కొనియాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి, మహిళల సాధికారత, సామాజిక న్యాయం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని తిరిగి పూర్వ వైభవానికి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, ప్రజల ఆశయాల సాధనకు పార్టీ నిరంతరం పనిచేస్తుందని అండగుండల గోపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా గ్రీవెన్స్' ప్రజా సమస్యల పరిష్కార వేదిక: బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి




శ్రీకాళహస్తిలోని నా క్యాంప్ కార్యాలయం నందు 'ప్రజా గ్రీవెన్స్' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించాము. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున విచ్చేసిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. భూసమస్యలు, సంక్షేమ పథకాలు, స్థానిక మౌలిక వసతులకు సంబంధించిన పలు ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ.. వాటిని నిర్దేశిత గడువులోగా త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఆదేశాలు జారీ చేశాము. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరి సమస్యను పారదర్శకంగా పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.



## చుక్క నీటి కోసం కిలోమీటర్ల నడక.. అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట



సూళ్లూరుపేట మండలం నాదెండ్ల వారి కండ్రిగ గ్రామంలో నెలరోజులుగా తీవ్ర తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగేళ్ల క్రితం నిర్మించిన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌కు ఇప్పటికీ పైప్‌లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో ఒక్కరోజు కూడా నీటి సరఫరా జరగలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. వెంటనే వాటర్ ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి గ్రామానికి శాశ్వత తాగునీటి పరిష్కారం కల్పించాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## వారాహి దీక్ష స్వీకరించిన చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి



ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన శ్రీ వారాహి దేవి నవరాత్రుల సందర్భంగా, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ వారాహి దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, పూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని, అలాగే ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా, అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఈ వారాహి దీక్షను స్వీకరించినట్లు తెలిపారు. ఈ దీక్షా కాలంలో శ్రీ వారాహి అమ్మవారిని ప్రత్యేకంగా ఆరాధిస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, సుఖశాంతులు మరియు అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# అవిలాల బాధితుల సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- హాథీరాంజీ మఠం భూములు -- కొచ్చి కుటుంబ భూములపై సమగ్ర సర్వే అనంతరం న్యాయబద్ధమైన నిర్ణయం
- బాధితుల అభిప్రాయాలకు ప్రాధాన్యం... పారదర్శకంగా పరిష్కారం
- రెండు నెలల్లో అవిలాల బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

అవిలాల గ్రామానికి సంబంధించిన దశాబ్దాల నాటి భూ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి తొందరపాటు నిర్ణయాలకు తావులేకుండా, చట్టబద్ధంగా, పారదర్శకంగా, అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా పరిష్కారాన్ని అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ స్పష్టం చేశారు.

అవిలాల గ్రామ భూ సమస్యలపై జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) రామ్మోహన్, రెవెన్యూ, ఎండోమెంట్స్ శాఖల అధికారులు, కొచ్చి కుటుంబ ప్రతినిధులు, అవిలాల గ్రామ బాధితులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





### ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పెండింగ్ భూ సమస్యలకు ప్రాధాన్యం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జిల్లాల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఆ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాలో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న భూ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఎండోమెంట్స్ శాఖ నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే అవిలాల భూ సమస్యపై జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయి అధ్యయనం ప్రారంభించిందన్నారు. గతంలో ఇది ఎండోమెంట్స్ శాఖ, రెవెన్యూ శాఖ, ప్రైవేటు పట్టాదారుల మధ్య వివాదాస్పద అంశంగా ఉండటంతో అన్ని శాఖల అభిప్రాయాలు, న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. 22-ఏ సమస్యల పరిష్కారంలో తిరుపతి జిల్లా ఆదర్శంగా నిలుస్తోంది. జిల్లాలో 22-ఏ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని కలెక్టర్ తెలిపారు. భూములు కొనుగోలు చేసిన వేలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్, క్రయవిక్రయాలు చేయలేక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.

శెట్టిపల్లి ప్రాంతంలో సుమారు 50 సంవత్సరాలుగా కొనసాగిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి 2,100 మంది లబ్ధిదారులకు 225 ఎకరాలపై ఇంటి స్థలాల పట్టాలు, ఉచిత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించామని తెలిపారు. ప్రస్తుతం అక్కడ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, భవిష్యత్తులో ఆ ప్రాంత భూముల విలువ గణనీయంగా పెరిగి ప్రజల ఆస్తి విలువ మరింత పెరుగుతుందని చెప్పారు.

### ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు ప్రజలకు న్యాయం

దామినేడు ప్రాంతంలో ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూ న్యాయస్థానాల్లో ప్రభుత్వం విజయాన్ని సాధించిందన్నారు. సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని అంతర్జాతీయ క్రీడా సముదాయం, జిల్లా కోర్టు సముదాయం, పర్యాటక అభివృద్ధి వంటి ప్రజా అవసరాలకు కేటాయించినట్లు వివరించారు.

అదే సమయంలో దామినేడు ప్రాంతంలో 240 ఎకరాలకు సంబంధించిన మరో సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, సుమారు 1,400 మంది కొనుగోలుదారులకు సంబంధించిన భూములను 22-ఏ నుంచి విముక్తి కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఆటోనగర్ ప్రాంతంలో కూడా 22-ఏ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న సుమారు 500 కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేస్తూ విముక్తి కల్పించిందన్నారు.

### అవిలాల సమస్యపై సమగ్ర సర్వే

అవిలాల భూ సమస్యపై మాట్లాడుతూ, 1884 కాలం నుంచి జరిగిన భూ లావాదేవీలు, న్యాయపరమైన అంశాలు, ప్రభుత్వ రికార్డులను సమగ్రంగా పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఉత్తరాది మఠం, హాథీరాంజీ మఠం, కొచ్చి కుటుంబానికి సంబంధించిన భూములపై ఎండోమెంట్స్ శాఖ మార్గదర్శకాల మేరకు సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు.

సుమారు 175 ఎకరాల పరిధిలో హాథీరాంజీ మఠానికి చెందిన భూములకు సంబందించిన,కొచ్చి కుటుంబానికి చెందిన భూములు సంబందించిన అంశాన్ని ఖచ్చితంగా నిర్ధారించిన తర్వాత చట్టబద్ధమైన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

హాథీరాంజీ మఠానికి చెందిన భూములను పూర్తిగా పరిరక్షిస్తూనే, కొచ్చి కుటుంబానికి సంబంధించిన భూముల విషయంలో చట్టపరంగా 22-ఏ నుంచి విముక్తి కల్పించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

### ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం

ఈ సమస్యను అధికారులు కార్యాలయాల్లో కూర్చొని నిర్ణయించే ఉద్దేశం తమకు లేదని, బాధితుల అభిప్రాయాలు తెలుసుకుని, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. అవిలాలలో అనేక మంది తమ జీవితకాల పొదుపులతో స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నారని, వారి ఇబ్బందులను ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుందని చెప్పారు. ఎవరికి అన్యాయం జరగకుండా, అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి శాశ్వత పరిష్కారం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

జీపీఏ కొనుగోలుదారుల సమస్యలూ పరిష్కరిస్తాం

సమావేశంలో సుమారు 20 మంది బాధితులు తమ అభిప్రాయాలు వెల్లడించారని, అందరి సమస్యలను ఓర్పుతో విన్నామని తెలిపారు.

రైతుల నుంచి జీపీఏ ఆధారంగా భూములు కొనుగోలు చేసిన వారి సమస్యలు కూడా ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయని, వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అయితే ముందుగా అసలు బాధితుల సమస్యకు పరిష్కారం చూపి, అనంతరం జీపీఏ కొనుగోలుదారుల అంశాన్ని కూడా చట్టబద్ధంగా పరిష్కరిస్తామని వివరించారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సంబంధిత భూముల్లో 50 శాతం హాథీరాంజీ మఠానికి, 50 శాతం కొచ్చి కుటుంబానికి చెందినవిగా గుర్తింపు ఉన్న నేపథ్యంలో అదే ప్రాతిపదికన తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.

### న్యాయపరమైన కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

సామాన్య ప్రజలపై ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న కేసులు మంచిది కాదని, వాటి వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అంశంపై జిల్లా ఎస్పీతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, న్యాయపరమైన కేసులు, శాంతిభద్రతల అంశాలను సమన్వయంతో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెండు నెలల్లో పరిష్కారానికి ప్రభుత్వం కృషి

అవిలాల బాధితుల సమస్యను రెండు నెలల్లో పరిష్కరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఈ విషయాన్ని సభాముఖంగా హామీ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ స్పష్టం చేశారు.

### కొచ్చి కుటుంబం స్పందన

ఈ సందర్భంగా కొచ్చి కుటుంబానికి చెందిన కోచ్చి శేషగిరిరావు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

44 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సమస్య పరిష్కార దిశగా ప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఇది కేవలం తమ కుటుంబ సమస్య మాత్రమే కాదని, అక్కడ ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న ప్రజలు, అగ్రిమెంట్ హోల్డర్లు, తెలియక భూములు కొనుగోలు చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారందరికీ న్యాయం జరగాలని ఆకాంక్షించారు.

ఎండోమెంట్స్ కమిషనర్ ఉత్తర్వులు, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సంబంధిత భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని కోరారు. సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించిన బాధితులందరికీ జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, రెవెన్యూ, ఎండోమెంట్స్ శాఖల అధికారులు, అవిలాల గ్రామ బాధితులు, కొచ్చి కుటుంబ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బైండ్ఓవర్,కేసునిబంధనలుఉల్లంఘించిన రౌడీషీటర్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.


శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవు - రేణిగుంట పోలీసులు తెలిపారు, ప్రజల్లో శాంతిభద్రతలను పరిరక్షించడం, నేరప్రవృత్తిని నియంత్రించడం మరియు సంఘవిద్రోహ కార్యకలాపాలను సమర్థవంతంగా అరికట్టడం కోసం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక నిఘా మరియు చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, సేతు దిలీప్ కుమార్ ఏ తంబి (35), తండ్రి లక్ష్మయ్య, తారకరామ నగర్, కరకంబాడి పంచాయతీ, రేణిగుంట మండలం నివాసి, తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నిందితుడిగా ఉండటంతో అతనిపై రౌడీషీట్ నమోదు చేయబడింది. నేరప్రవృత్తికి దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించేలా చేయడానికి రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌ఎస్. జయచంద్ర 13-04-2026న ముద్దాయిని రేణిగుంట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి



ఎదుట బైండ్ ఓవర్ చేయించారు. అయితే, బైండ్ ఓవర్‌లో ఉన్నప్పటికీ సదరు రౌడీషీటర్ 06-07-2026న తారకరామ నగర్ ప్రాంతంలో జరిగిన ఘర్షణల,ఘటనలో మళ్లీ పాల్గొన్నట్లు గుర్తించిన పోలీసులు. బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో,గురువారం రోజు 16-07-2026న అతడిని రేణిగుంట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ శ్రీ శ్రావణ కుమార్ ఎదుట హాజరుపరచగా, విచారణ అనంతరం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రేణిగుంట డివిజన్ పోలీసులు వివరాల మేరకు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులు, రౌడీషీటర్లు, పునరావృత నేరస్థులు మరియు సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. బైండ్ ఓవర్, రౌడీషీట్ వంటి నిరోధక చర్యలను తేలికగా తీసుకొని నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. అదేవిధంగా, నేరాలకు పాల్పడే వ్యక్తులను చట్టం ముందు నిలబెట్టడమే కాకుండా, శాంతియుత సమాజ నిర్మాణం కోసం అవసరమైన ప్రతి చర్యను పోలీసులు చేపడతారని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ప్రశాంతత మరియు చట్టబద్ధమైన జీవన వాతావరణాన్ని కాపాడడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని, ఇందుకోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని విజ్ఞప్తి చేశారు. "చట్టాన్ని గౌరవించే వారికి పోలీసులు అండగాఉంటారన్నారు,చట్టాన్ని ఉల్లంఘించే వారిపై మాత్రం కఠినంగా, చర్యలు తీసుకుంటాం" అని రేణిగుంట అర్బన్,పోలీసులు హెచ్చరించారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

## -: ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్




ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను వేగవంతంగా పూర్తి చేసి, ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పురోగతిని ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షించగా జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జేసి.ఆర్.గోవింద రావు, డి ఆర్ ఓ నరసింహులుతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా పురోగతిని వివరించారు. జిల్లాలో ఏ ఎన్ డి ధృవీకరణ, రీ-వెరిఫికేషన్,కేసుల పరిష్కారం, లాజికల్ డిస్క్రిపెన్సీలు డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీస్ ఫోటోగ్రాఫ్ లోపాల సవరణ, కాలమ్స్ పూర్తి చేయడం తదితర అంశాలపై చేపట్టిన చర్యలను వివరించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు ద్వారా ప్రత్యేకంగా తనిఖీ చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే పంపిన ప్రతిపాదనలపై కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించారు. తాజా ఎస్ఐఆర్ జాబితా ఆధారంగా ఓటర్ల సంఖ్యలో మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో కొన్ని ప్రతిపాదనలను సవరించే అవకాశంపై జిల్లా అధికారులు ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.దీనిపై స్పందించిన ప్రధాన ఎన్నికల అధికారి ఇప్పటికే పంపిన ప్రతిపాదనలను సాధ్యమైనంత వరకు యథాతథంగా కొనసాగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పరిమిత మార్పులు చేసి అదే రోజు సాయంత్రంలోపు




పంపాలని తెలిపారు. విస్తృత స్థాయిలో మార్పులు చేస్తే మొత్తం ప్రక్రియను తిరిగి ప్రారంభించాల్సి వస్తుందని, దీంతో సాంకేతికపరమైన జాప్యం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పెండింగ్ అంశాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి పారదర్శకమైన, విశ్వసనీయమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్‌మాండ్, డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబు, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మామండూరు గంగమ్మ జాతరలో తుడా ఛైర్మన్ డా॥డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి, రేణిగుంట

రేణిగుంట మండలం, మామండూరు గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న గంగమ్మ (గ్రామ దేవత) జాతర మహోత్సవంలో తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఆలయానికి విచ్చేసిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు,ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారలి ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ మండల నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా శ్రీసిటీలో నిర్వహించబోయే మెగా జాబ్ మేళాను నియోజకవర్గ పరిధిలోని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో



ఈనెల 17వ తేదీ (శుక్రవారం) జరగనున్న ఈ జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ.. శ్రీసిటీలోని 14 ప్రముఖ బహుళ జాతీయ కంపెనీలలో 500కు పైగా ఉద్యోగాల భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేపు ఉదయం 8 గంటల నుంచి శ్రీసిటీ ఫైర్ స్టేషన్ వెనుక ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ (సిఐఐ ఎంసీసీ ట్రైనింగ్ సెంటర్)లో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణులైన స్థానిక యువతీ యువకులకు ఇదొక సువర్ణ అవకాశమని, ఎంపికైన వారికి కంపెనీల వారీగా ఏడాదికి రూ. 2 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు ఆకర్షణీయమైన జీతభత్యాలు ఉంటాయని వివరించారు.తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్. లోకనాథం మాట్లాడుతూ.. అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని తెలిపారు. అయితే వచ్చే అభ్యర్థులు ముందస్తుగా వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు మండల డిప్యూటీ ఎంపీడీఓ షణ్ముగం, కూటమి నాయకులు బాలరాజు, ఈశ్వర్, జయశంకర్ రెడ్డి, రమణ, దళిత నేత భరణి బాస్, ఎంపీఎస్ఎస్‌డీసీ సిబ్బంది చైతన్య మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల టాస్క్ ఫోర్స్ తోనే ప్రభుత్వ భూములు పరిరక్షణ

**ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అందరం నడుం బిగిద్దాం.**

**ప్రభుత్వ భూముల ఆక్రమణలకు గుర్తింపు, తొలగింపు పై ప్రత్యేక దృష్టి పెడదాం.**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



రామచంద్రపురంమండలంలోని అధికారుల టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను పరిరక్షించుకుందామని తహశీల్దార్ యు మధుసూదన్ రావు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేసిన,



ఆక్రమణకు పాల్పడిన ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మండలంలో సి రామాపురం, అనుపల్లి గ్రామపంచాయతీలలో ప్రభుత్వ భూముల ఆక్రమణ ఎక్కువగా జరుగుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లాస్థాయి అధికారుల ఆదేశాలతో 40 నుండి 50 మందితో ఎన్ఫోర్స్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి వారంలో ఒకరోజు ప్రభుత్వ భూముల ఆక్రమణ గుర్తించి, వెంటనే వాటిని తొలగిస్తామన్నారు. ఎవరైతే ప్రభుత్వ భూములను కబ్జా చేశారో వారిపై ల్యాండ్ గ్రాబింగ్ చట్టం మేరకు కేసులు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూముల జోలుకొస్తే తాటతీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని కంచులు పక్కా భవనాలు ఏర్పాటు చేసుకున్న వాళ్లు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేకపోతే భారీ యంత్రాలను ఉపయోగించి తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో క్షేత్రస్థాయిలోని రెవెన్యూ సిబ్బంది నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ సర్వేయర్ తరుణ్, వీఆర్వోలు రాజశేఖర్, నరసింహులు, వెంకటరమణ, మల్లికార్జున్ రెడ్డి, ప్రదీప్ నాయుడు, ఝాన్సీ రాణి, సచివాలయ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన గ్రంథాలయ ఛైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డిని సన్మానించిన విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

గురువారం ఇటీవల డాక్టరేట్ పొందిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి తిరుపతిలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయానికి మొదటిసారి విచ్చేసిన సందర్భంగా స్థానికగ్రంథాలయ అధికారులు సిబ్బంది మరియు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున డాక్టర్ గురవా రెడ్డి గారిని వారి చాంబర్ నందు కలిసి శాలువాతో సత్కరించి వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి నిరంతరం కూడా గ్రంథాలయాల అభివృద్ధికి కష్టపడుతూ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు. మంత్రివర్యులు నారా లోకేష్. ఆలోచనలకు ఆశయాలకు అనుగుణంగా నిరంతరం పనిచేస్తూ చాలా సంవత్సరాలుగా ప్రజాసేవలో మమేకమై కృషి చేస్తున్న నాయకత్వం లక్షణాలు కలిగినటువంటి మహోన్నతమైన వ్యక్తి గురవా రెడ్డి. నిరంతరం కూడా గ్రంథాలయాల్లో మెరుగైన వసతులు కల్పించాలని రీడర్స్ తోను కంప్యూటర్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థిని విద్యార్థులతోలతో మమేకమై వారికి సంబంధించిన విషయాలను స్వయంగా తెలుసుకొని పరిష్కరించి ఆలోచన చేసేటటువంటి వ్యక్తి అయినటువంటి ఛైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి.కి భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారు వారి సేవలను గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం పై హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు ఈ చిరు సన్మానాన్ని వారి కార్యాలయంలో చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారులు మీనా కుమారి ధనంజయులు గోవిందరాజులు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వన్యప్రాణుల పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

**● ప్రకృతి, వినోదం, అడ్వెంచర్ -- అన్నీ ఒకే చోట ● సింగపూర్ నిపుణుల సలహాలతో కొత్త రూపంలో తిరుపతి జూ ● జంతువులకు రక్షిత నీటి సరఫరా -- భవిష్యత్తు ప్రణాళికలు ● ఆంధ్రప్రదేశ్ వన్య ప్రాణులు, పర్యావరణ కమిటీ ఛైర్మన్ మరియు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ● తిరుపతి జూ పార్క్ - సుస్థిర ఆదాయ వనరుల వైపు అడుగులు ● పునుగు పిల్లుల విశిష్టత - యాత్రికులకు కొత్త అనుభవం :జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

తిరుపతి ఎస్ వి జూ పార్కు అభివృద్ధికి అన్నీ విధాల సహకారం అందించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వన్య ప్రాణులు, పర్యావరణ కమిటీ ఛైర్మన్ మరియు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు వన్య ప్రాణులు, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా గురువారం తిరుపతి ఎస్ వి జూ పార్క్ అభివృద్ధి పై తీసుకోవలసిన చర్యల పై ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ వన్య ప్రాణులు, పర్యావరణ కమిటీ ఛైర్మన్ మరియు అసెంబ్లీ స్పీకర్ జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జనరల్ సెక్రెటరీ లెజిస్లేచర్ ప్రసన్న కుమార్ సూర్య దేవర లతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కమిటీ మెంబర్ లు తిరుపతి, చంద్రగిరి, శ్రీకాకుళం, బాపట్ల ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, గోండు శంకర్, వి. నరేంద్ర వర్మ, ఎం ఎల్ సి పాలవలస విక్రాంత్, జేసి ఆర్. గోవింద రావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వైల్డ్ లైఫ్ మరియు హెచ్ ఆర్ డి నాగేశ్వర రావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ తిరుపతి సర్కిల్ వై . శ్రీనివాసులు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సోషల్ ఫారెస్టరీ మరియు జూ పార్క్ బి ఎన్ ఎన్ మూర్తి, డిఎఫ్ఓ సాయిబాబా, డిఆర్ఓ జి. నరసింహులు, స్టేట్ సిల్వికల్చరిస్ట్, బయో ట్రిమ్ ఎం. బబిత, డివిజినల్ ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వన్య ప్రాణులు, పర్యావరణ కమిటీ ఛైర్మన్ మరియు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతిశీల రాష్ట్రం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చాలా తక్కువ రాష్ట్రాలలో మాత్రమే ఉన్న వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీని చట్ట సభల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా తిరుపతి






ఎస్ వి జూలాజికల్ పార్క్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం లో విశాఖపట్నం, తిరుపతి లలో జూ పార్క్ లు ఉన్నాయని, తిరుపతి ఎస్వి జూ పార్క్ 3100 ఎకరాలలో ఏర్పాటు చేయబడి విస్తరణ పరంగా ఆసియాలో అతిపెద్ద జూ పార్క్ గా పేరుగాంచినదన్నారు. ఎస్వి జూ పార్క్ అభివృద్ధికి దాదాపు రూ. 6 కోట్లు అవసరం అవుతుందన్న అంచనా ఉందని, ఇందులో రూ. 3 కోట్లు టిటిడి నుండి సమీకరించడం జరుగుతుందని, మిగిలిన రూ. 3 కోట్లను జిల్లా కలెక్టర్ సి ఎస్ ఐ ఆర్ నిధుల ద్వారా సేకరించవలసి ఉందన్నారు. వీటి తో పాటు ఎం ఎల్ ఏ లు, లోక్ సభ సభ్యుల ద్వారా మరింత నిధులు సమకూర్చే ప్రయత్నం చేస్తానన్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ సుమారు 95 వేల మంది భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుపతికి వస్తున్నారని, ఇందులో సరాసరి 4 శాతం యాత్రికులు మాత్రమే ఎస్వి జూ పార్క్ ను సందర్శిస్తున్నారని, కనీసం 8 శాతం మంది యాత్రికులు ప్రతి రోజూ ఎస్వి జూ పార్క్ ను సందర్శించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జూ పార్క్ లో అనుమతించిన మేర అడ్వెంచర్, ఎంటర్టైన్మెంట్ ఉండేలా చూడాలని తెలిపారు. జూ పార్క్ చుట్టూ 13 కి.మీ ల మేర కాంపౌండ్ వాల్ పడిపోయిందని, కాంపౌండ్ వాల్ పునర్నిర్మాణం చేయుటకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. విశాఖపట్నం, తిరుపతి జూ పార్క్ ల అభివృద్ధికి అవసరమైన నిధులను బడ్జెట్ ద్వారా కేటాయింపుకు కృషి చేస్తామన్నారు. తిరుపతి జూ పార్క్ కు కళ్యాణి డ్యామ్ నుండి నీటి కేటాయింపులు చేయుటకు ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని, వీటి అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. జంతువులకు అవసరమైన రక్షిత నీటి సరఫరాకు ఫిల్టర్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. విశాఖపట్నం జూ పార్క్ అభివృద్ధికి సింగపూర్ నుండి నిపుణుల బృందం రానున్నదని, వీరి ద్వారా తిరుపతి జూ పార్క్ అభివృద్ధికి అవసరమైన ఆలోచనలను సమకూర్చుకోవాలని సూచించారు. తిరుపతి జూ పార్క్ లో మంజూరైన పోస్ట్ ల భర్తీకి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ తిరుపతి జూ పార్క్ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించడంతో పాటు సుస్థిర ఆదాయ వనరుల ఏర్పాటు, నిధుల సద్వినియోగం పై చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. తిరుమల శ్రీవారికి కొన్ని విశిష్టమైన జంతువులతో ఉన్న అనుబంధాన్ని యాత్రికులకు అవగాహన కల్పించాలని, పునుగు పిల్లులు వంటి జంతువుల విశిష్టత ను ప్రజలకు తెలియజేయడం, ఎర్ర చందనం ఎక్స్పీరియన్స్ సెంటర్, ఎర్ర చందనం ఉత్పత్తుల సేల్స్ సెంటర్ ను ఏర్పాటు చేయడం ద్వారా మరింత మంది సందర్శకులు వచ్చే అవకాశం ఉందన్నారు. జంతువులకు ఎటువంటి ఇబ్బంది లేని విధంగా పిల్లలకు అడ్వెంచర్, ఎంటర్టైన్మెంట్ పార్క్ లు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఆర్ టి సి బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ నుండి కొన్ని ప్రత్యేక బస్సులను నడపడం ద్వారా కూడా సందర్శకులు పెరుగుతారన్నారు. బాపట్ల ఎం ఎల్ ఏ వి.నరేంద్రవర్మ మాట్లాడుతూ ఎస్ వి జూ పార్క్ నందు టాయ్ ట్రైన్స్, ఫుడ్ కోర్ట్స్, అడ్వెంచర్, మిమిక్రీ, వివిధ భాషలలో మాట్లాడగలిగిన గైడ్ లను ఏర్పాటు చేయడం వంటి అంశాలు ద్వారా సందర్శకులను ఆకర్షించగలమని సూచించారు. జూ పార్క్ లో జంతువుల సంఖ్య పెంచడంతో పాటు వైవిధ్యమైన జంతువులను జూ పార్క్ నందు ఉంచితే సందర్శకులు పెరుగుతారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కలలుగన్న 2047 స్వర్ణాంధ్ర ఏర్పాటులో టూరిజంతో పాటు ఫారెస్ట్ టూరిజం, జూ టూరిజంలు కూడా భాగమై ఉన్నాయన్నారు. అధికారులు చిత్తశుద్ధితో ఎస్ వి జూ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతి ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్వి యూనివర్సిటీ, అలిపిరి, జీవకోన, ఉపాధ్యాయ నగర్ ప్రాంతాలలో జింకలు, చిరుత పులుల సంచారం ఉన్నదని, దీని కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికావడం జరుగుతున్నదన్నారు. అలిపిరి నుండి ఎస్ వి జూ పార్కు, ఉపాధ్యాయ నగర్ వరకు కంచె నిర్మాణం చేయాలని కోరారు. శ్రీకాకుళం ఎం ఎల్ ఏ గోండు శంకర్ మాట్లాడుతూ డి ఈ ఓ సమన్వయం చేసుకుని పాఠశాల విద్యార్థులకు విహార యాత్రలాగా ఎస్ వి జూ పార్కు కు తీసుకు వచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ బృహ ద్వారాహిదేవి హోమం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంరాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు గురువారం శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి





పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యా నందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు శ్రీ బృహద్వారాహీ దేవి హోమము నిర్వహించారు. సాయంత్రం జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ పాతాళ శ్వేత వారాహీ దేవికి ప్రత్యేక పూజ మరియు దర్బారు సేవా. రెండవ రోజు సుమారు 7000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు

## 60 వ మహాభారత వార్షిక మహోత్సవాలకు వైభవంగా ధ్వజారోహనం

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం




రామచంద్రాపురం మండలం లోని ఎన్ ఆర్ కమ్మపల్లి లో వెలసి ఉన్న శ్రీకృష్ణ పాండవ సమేత ద్రౌపతి మాత ఆలయంలో 60వ వార్షిక మహాభారత ఉత్సవాలకు గురువారం వేకువజామున దివంగత అర్చకులు బ్రహ్మర్షి వెంకటరత్నం ఆచారి దివ్య ఆశీస్సులతో ప్రధాన అర్చకులు ఆచారి హరి ఆచారి బృందం కంకణదారులై వైభవంగా ధ్వజారోహణం నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణ పాండవ సమేత ద్రౌపతి మాత ఉత్సవ మూర్తులను పంబల మేళాలు,డప్పుల మోతలతో వేయించేపుగా తీసుకొని వెళ్లి గ్రామంలో దివంగత లెక్కల మార్కొండమ నాయుడు కుమారుడు లెక్కల హేమంత్ నాయుడు,వేదవతి కుటుంబ సభ్యులు అమ్మవారికి వడిబాల సాంగెం నిర్వహించారు.ఆలయ ధర్మకర్త దివంగత సంపత్ పిళ్లై,మణెమ్మల కుమారులు రమేష్ బాబు, రజనీ కాంత్, కిరణ్ కుమార్ ల కుటుంబ సభ్యులు ధ్వజారోహణ కార్యక్రమంకు ఉభయ దారులుగా వ్యవహరించారు. అర్చకులు హరి ఆచార్యులు, అరవిందాచార్యుల బృందం, ఘనాచార్యులు భటాచార్యులు వేదమంత్రాలతో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం స్వర్ణలత భాగవతారేణి వ్యాస జననం పంచమ వేద మహాభారత పుట్టుక హరికథ గానం చేశారు.భాష్యం వారి కండ్రిగ కుమార్ నాయుడు, జమున దంపతులు భక్తులకు మూడు పూటలా అన్న ప్రసాద వితరణ గావించారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి కిరణ్ బృందం శ్రీకృష్ణ లీలలు పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. ఉత్సవ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు గావించారు. ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు, ఆలయ ఆవరణం అంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో దేవళం పేటకు చెందిన ఖాయం భాష సాబ్జన్ సౌండ్ సర్వీసెస్ వారు అలంకరణ గావించారు. ఈ ఉత్సవాలు గురువారం నుంచి ఈ నెల 26వ తేదీ ఆదివారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త రమేష్ బాబు తెలియజేశారు పగటిపూట హరికథ, రాత్రిపూట పౌరాణిక నాటకాలు ప్రదర్శింప జేయనున్నట్లు వివరించారు. ప్రతిరోజు ఉభయ దాగులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్న ట్లు చెప్పారు.

## భూసార పరీక్షలతో భూమి సారం పెంపు - విద్యార్థులకు అవగాహన శిక్షణ

### - డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు




వాకాడులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి భూసార పరీక్ష కేంద్రం, జిల్లా వనరుల కేంద్రం తిరుపతి, వాకాడు మండల వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి సుధ మాట్లాడుతూ, భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో ఎలా సేకరించాలి, నమూనాలు సేకరించే సమయంలో రైతులు, విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ, భూమి సారాన్ని కాపాడుకోవడంలో భూసార పరీక్షల పాత్ర ఎంతో కీలకమని, పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టడం ద్వారా దిగుబడులు పెరగడంతో పాటు భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు.వాకాడు మండల వ్యవసాయ అధికారిణి దీప మాట్లాడుతూ, భూసార పరీక్షల ద్వారా పంట సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని, అవసరమైన ఎరువులను మాత్రమే వినియోగించడం వల్ల పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు ఈ విషయాలను తెలుసుకుని తమ కుటుంబ సభ్యులు, రైతులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 8వ, 9వ తరగతుల విద్యార్థులు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమం విద్యార్థుల్లో భూసార పరీక్షలపై అవగాహన పెంపొందించడంలో ఉపయోగకరంగా నిలిచింది.

## తిరుచానూరు అభివృద్ధికి తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి కృషి అభినందనీయం

### ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన , అమ్మవారి భక్తుడు, సీనియర్ జర్నలిస్టు మునిరామ్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి,

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి ప్రతిరోజూ వేలాదిగా వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తీసుకుంటున్న ప్రత్యేక చొరవను అభినందిస్తూ,డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి అత్యంత సన్నిహితుడైన,తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి భక్తుడు, సీనియర్ జర్నలిస్టు మునిరామ్ రెడ్డి గురువారం తుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డా. దివాకర్ రెడ్డిగారిని దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించిన మునిరామ్ రెడ్డి, శ్రీ పద్మావతి అమ్మవారి చిత్రపటం, అమ్మవారి ప్రసాదాలను అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మునిరామ్ రెడ్డి మాట్లాడుతూ, తిరుచానూరులో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి, విశాలమైన పార్కింగ్ సౌకర్యాల కల్పన వంటి పనులను వేగవంతం చేయడం ఎంతో స్వాగతించదగ్గ నిర్ణయమన్నారు. ఎన్నో ఏళ్లుగా నేను కూడా వీటిపై పోరాటం చేస్తున్నాను.



ప్రజలందరూ ఎదురుచూస్తున్న ఈ సమస్యల పరిష్కారానికి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారు చూపుతున్న చిత్తశుద్ధి, ప్రత్యేక చొరవ ప్రశంసనీయమని కొనియాడారు. "తిరుచానూరు అభివృద్ధి అంటే అమ్మవారి భక్తుల సౌకర్యం కోసం, స్థానిక ప్రజల కోసం మీరు చేపట్టిన ఈ కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ప్రజల తరపున, అమ్మవారి భక్తుడిగా మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని మునిరామ్ రెడ్డి పేర్కొన్నారు.అనంతరం అధికారిక కార్యక్రమాల నడుమ బిజీగా ఉన్నపటికీ కూడా ఇరువురు కొంతసేపు కుటుంబ యోగక్షేమాలు, తిరుచానూరుకు సంబంధించిన పలు అంశాలపై ఆప్యాయంగా చర్చించుకున్నారు.

## వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడమే వ్యాధి నివారణకు తొలిమెట్టు

### ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష శిబిరంలో టాటా ట్రస్ట్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ హేమంత్ కుమార్

✓జా భూమి ప్రతినిధి సత్యవేడు.




క్యాన్సర్కు సంబంధించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడమే వ్యాధి నివారణకు తొలిమెట్టు అని తిరుపతి టాటా ట్రస్ట్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ హేమంత్ కుమార్ అన్నారు. గురువారం సత్యవేడు మండలం శిరణంబుధూరు సబ్ సెంటర్లో దాసుకుప్పం ప్రాథమిక వైద్య కేంద్ర ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు రొమ్ము,గర్భాశయంకాన్సర్ వ్యాధి తలెత్తితే వెంటనే స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలన్నారు.ఈ నేపథ్యంలోనే టాటా ట్రస్ట్ గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తూ దీనిపై మహిళలు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రధానంగా క్యాన్సర్కి సంబంధించి లక్ష్యాలు కనిపిస్తే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలన్నారు.తొలి దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే పూర్తిగా నయం చేసుకునే అవకాశాలు ఉందన్నారు.25 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు ఈ అవకాశం వినియోగించుకోవాలని దాసుకుప్పం వైద్యులు డాక్టర్ క్రిస్టెల్ దాస్ పేర్కొన్నారు. తదనంతరం 60 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు,రెడ్డి కుమారి ,స్టాఫ్ నర్సు మెహతాజ్ ,మహేంద్ర సత్యవీడుపిహెచ్సి ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం,సూపర్వైజర్ మురళి,భానుప్రియ,లావణ్య పాల్గొన్నారు.

## పార్ణపల్లిలో విషాదం.. ఉరివేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాభూమి లింగాల




లింగాల మండలం పార్ణపల్లి గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఆవుల నారాయణ (75) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. లింగాల ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, పార్ణపల్లి నుంచి కోనకు వెళ్లే దారిలో రోడ్డుకు సమీపంలోని వంక వద్ద చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని గురువారం ఉదయం మేకలు మేపేందుకు వెళ్లిన ఓ వ్యక్తి గమనించి గ్రామస్థులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న లింగాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో సుమారు రెండు వారాల క్రితమే నారాయణ మృతి చెందినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఆవుల నారాయణకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారందరికీ వివాహాలు జరిగాయి. జీవనోపాధి కోసం ఆయన సమీపంలోని తమలపాకుల తోటల్లో ఆకులు కట్టే పనులు చేసేవారు. పనికి వెళ్లిన తర్వాత ఆరు నుంచి ఏడు రోజుల వరకు ఇంటికి రాకపోవడం ఆయనకు అలవాటని పోలీసులు తెలిపారు. ఇటీవల వయోభారం, అనారోగ్య సమస్యలతో నారాయణ తీవ్ర మనోవేదనకు గురయ్యాడని తెలిసింది. ఆయన భార్య కూడా గుండె శస్త్రచికిత్స చేయించుకోవడంతో పాటు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. తన ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఇబ్బందుల గురించి కుమార్తెలతో తరచూ ఫోన్లో మాట్లాడి బాధ వ్యక్తం చేసేవాడని పోలీసులు పేర్కొన్నారు. ఈ నెలకు సంబంధించిన వృద్ధాప్య పింఛన్ను కూడా ఆయన తీసుకోలేదని తెలిపారు. ఘటన స్థలం జనసంచారం తక్కువగా ఉండటంతో మృతదేహం చాలా రోజుల పాటు ఎవరికీ కనిపించలేదని, గురువారం ఉదయం గొర్రెల కాపరి గుర్తించిన తర్వాతే విషయం బయటపడిందన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు లింగాల ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

## వాకాడు హౌసింగ్ కార్యాలయంపై ఆకస్మిక తనిఖీ

### పనితీరుపై అధికారులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశయ్య సూచనలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు




గృహ నిర్మాణ శాఖ పనుల్లో పారదర్శకత, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో హౌసింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశయ్య గురువారం మధ్యాహ్నం వాకాడు హౌసింగ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయంలో జరుగుతున్న వివిధ పరిపాలనా కార్యకలాపాలను, లబ్ధిదారులకు అందుతున్న సేవలను, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా హౌసింగ్ పథకాల అమలు పురోగతి, పెండింగ్ దరఖాస్తుల స్థితి, గృహ నిర్మాణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యాలయంలోని ఫైళ్లు, నమోదు పుస్తకాలు, కంప్యూటర్ రికార్డులను పరిశీలించి పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల లక్ష్యాలు సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్యాలయ నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇంకా మెరుగైన పనితీరు కనబరచాలని సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా హౌసింగ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ పదవుల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలి

### - టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామిరెడ్డిని కలిసిన టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాభూమి, వేముల




తెలుగుదేశం పార్టీ పదవులతో పాటు స్థానిక సంస్థల పదవుల్లోనూ యువతకు ప్రాధాన్యత కల్పించి అవకాశాలు ఇవ్వాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి కోరారు. గురువారం కడపలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామిరెడ్డిని వేములకు చెందిన టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో యువతకు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువత కీలక పాత్ర పోషించిందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన యువతకు గుర్తింపు ఇచ్చి పదవుల్లో అవకాశాలు కల్పించాలని, పార్టీ బలోపేతంలో వారిని భాగస్వాములను చేయాలని కోరారు.

# వెంకటముని శెట్టి, మునిరత్నం సేవలను ప్రజలు మరిచిపోరు - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
మొదటి తుడా చైర్మెన్ వెంకటముని శెట్టి, వీరి కుమారుడు మాజీ మునిసిపల్ చైర్మెన్ మునిరత్నం సేవలను ప్రజలు ఎన్నటికి మరిచిపోరని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. తిరుపతి ప్రకాశం రోడ్డులో బస్ షెల్టర్ పునర్నిర్మాణం ప్రారంభ సందర్భంగా మునిరత్నం కుమారుడు పురంధర్ మాట్లాడుతూ తమ తాత మొదటి తుడా చైర్మన్ వి. వెంకటమునిశెట్టి జ్ఞాపకార్థంగా, ఆయన కుమారుడు, మా తండ్రి వి. మునిరత్నం, మాజీ మున్సిపల్ చైర్మన్, 1998లో ప్రకాశం రోడ్డులో ఈ బస్ షెల్టర్‌ను నిర్మించారని, అప్పటి నుంచి కాలానుగుణంగా దానిని సంరక్షిస్తూ వస్తున్నామన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సూచనల మేరకు, సుమారు రూ. 5 లక్షల వ్యయంతో సునీత,





పురంధర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ బస్ షెల్టర్‌ను అత్యాధునికంగా పూర్తిగా పునర్నిర్మించి, తిరుపతి ప్రజలకు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు అంకితం చేయడం మా కుటుంబానికి ఎంతో గర్వకారణమన్నారు. ఆరు తరాలుగా తిరుపతిలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో ప్రజాసేవ చేసే అవకాశం లభించడం మా కుటుంబం అదృష్టంగా భావిస్తోందన్నారు. ఈ బస్ షెల్టర్ పునర్నిర్మాణం ద్వారా తిరుపతి నగరానికి మరో చిన్న సేవ చేయగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, తిరుపతి మాజీ ఎమ్మెల్యేలు మోహన్, సుగుణమ్మ, మాజీ తుడా చైర్మన్ ఎన్.వి. ప్రసాద్, తిరుపతి తెలుగు దేశం పార్టీ జేబీ శ్రీనివాస్, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు పోకల్ అశోక్ కుమార్, మాజీ టిటిడి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిన్నంగారి రమణ, పులిగోరు మురళి, మబ్బు దేవనారాయణ రెడ్డి, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మెన్ మహేష్ యాదవ్, ఊకా విజయ్ కుమార్, అలాగే మిగిలిన పెద్దలకు, ఈ కార్యక్రమాన్ని మొదటి నుంచి విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన మాజీ కార్పొరేటర్ నరసింహాచారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు అని పురంధర్ తెలిపారు. అదేవిధంగా సునీత, పురంధర్ ట్రస్ట్ ద్వారా తమ సేవా కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెలుతామన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దేవర మనోహర్.!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి :
నియోజకవర్గ పరిధిలోని చెర్లోపల్లి వద్ద వెలసి ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలోజనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. వారు సంపూర్ణ ఆరోగ్యంతో, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకోవాలని, యథావిధిగా ప్రజాసేవను కొనసాగించాలని ఆకాంక్షిస్తూ చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహర్ స్వామివారికి ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి ఎంతో ప్రీతిపాత్రమైన సింధూరం, తమలపాకులతో అర్చకులు శాస్త్రోక్తంగా ఈ పూజా విధానాన్ని పూర్తి చేసి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవర మనోహర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తిరుపతి రూరల్ ఇంచార్జ్ యువరాజ్ మరియు గ్రామ కమిటీ





అధ్యక్షుడు గుత్తా కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ దేవర మనోహర్ మాట్లాడుతూ, కోట్ల మంది ప్రజల ఆశాజ్యోతి అయిన పవన్ కళ్యాణ్ పై ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలూ శ్రమిస్తున్న నాయకుడు మన పవన్ కళ్యాణ్ అని, ఆయన ఆరోగ్యం గురించి రాష్ట్ర ప్రజలంతా ప్రార్థిస్తున్నారని పేర్కొన్నారు. భుజం శస్త్రచికిత్స నుండి ఆయన చాలా వేగంగా కోలుకుని, మళ్లీ రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ పాత్ర అత్యంత కీలకమని, ఆయన తీసుకునే ప్రతి నిర్ణయం సమాజ హితాన్ని కోరేదేనని దేవర మనోహర్ కొనియాడారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్న ఆయన, మరింత శక్తితో ప్రజాసేవ చేసేందుకు ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. జనసేన సైనికులు, నాయకులు మరియు అభిమానులు అందరూ పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం నిరంతరం కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు ఆశ,విజయ నిర్మల,మండల అధ్యక్షులు నాని,జనసేన నాయకులు మురళి,సాయి,ప్రేమ్, చంద్రమౌళి, డాక్టర్ ఉమామహేశ్వరరావు,రఘు, రంజిత్, వేలు, మస్తానయ్య రవి, మురళి నాయుడు, చంద్ర ,రాజశేఖర్ మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం బిగ్ డెసిషన్.. భారీగా పెంపు.. ముంచుకొస్తున్న మరో ముప్పు..

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై కీలక నిర్ణయం తీసుకుంది. వీటి ఎగుమతులకు సంబంధించి తాజాగా బిగ్ డెసిషన్ తీసుకుంది. పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై విధిస్తున్న విండ్‌ఫాల్ పన్నులను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. 15 రోజులకు ఒకసారి వీటిపై కేంద్రం సమీక్ష నిర్వహిస్తూ ఉంటుంది. తాజాగా నిర్వహించిన రివ్యూలో డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ( ఏ టి ఎఫ్ ) ఎగుమతులపై విండ్‌ఫాల్ పన్నును పెంచాలని నిర్ణయించింది. ఇక పెట్రోల్ ఎగుమతులపై పన్నును తగ్గించింది. జూలై 16వ తేదీ నుంచి కొత్త ట్యాక్సులు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. పెట్రోల్‌పై ఎగుమతి సుంకాన్ని లీటరుకు రూ. 4 నుండి రూ. 2.5కు తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇక డీజిల్



ఎగుమతులపై లీటరుకు రూ. 7.5 ఇప్పటివరకు ఉండగా.. నేటి నుంచి రూ. 15.5కు పెంచారు. అలాగే ఏవియేషన్ టర్బైన్ ఇంధన ఎగుమతులపై కూడా రూ. 7.5 నుంచి రూ. 14.5కు పెంచారు. డీజిల్, ఏటీఎఫ్ ఇంధనంపై ఎగుమతి సుంకాన్ని దాదాపు రెట్టింపు చేశారు. అమెరికా-ఇరాన్ మధ్య వార్ మళ్లీ స్టార్ట్ కావడంతో పాటు గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్న సమయంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో భారీగా హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ఈ పరిణామాల మధ్య విండ్‌ఫాల్ పన్నులో కేంద్రం మార్పులు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్‌పై అమెరికా తిరిగి నావికా దిగ్బంధనాన్ని విధించింది. దీంతో హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాపై ఆందోళనలు పెరిగాయి. దీని ఫలితంగా బుధవారం బ్రెంట్ క్రూడ్ ధరలు దాదాపు 2 శాతం పెరిగి బ్యారెల్‌కు 84.73 డాలర్లకు చేరుకున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, చమురు ట్యాంకర్లపై దాడులు కూడా ధరల పెరుగుదలకు దోహదపడ్డాయని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆందోళనలు తదుపరి పెరుగుదలను పరిమితం చేశాయి. అటు రిటైల్ అవుట్‌లెట్లలో డీజిల్ అమ్మకాలు పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ ఆమోదించిన వాహన ఇంధన ట్యాంకులు లేదా కంటైనర్లకు మాత్రమే పరిమితం చేశారు. ప్రతి వినియోగదారుడు లేదా వాహనానికి రోజువారీ డీజిల్ కొనుగోలు పరిమితిని 200 లీటర్లుగా నిర్ణయించారు. ఈ ఆంక్షలు 90 రోజుల పాటు అమలులో ఉంటాయి. ఉత్తర్వు ద్వారా ప్రభుత్వం వీటిని పొడిగించవచ్చు. పశ్చిమ ఆసియా సంఘర్షణ కారణంగా తలెత్తిన అధిక ఖర్చుల నుండి వినియోగదారులను రక్షించడానికి ప్రభుత్వఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రిటైల్ ఇంధన ధరలను అదుపులో ఉంచాయి. అయితే టోకు వినియోగదారులు మార్కెట్‌కు అనుగుణమైన ధరలను చెల్లించడంతో ధరల్లో వ్యత్యాసం ఏర్పడింది.

# ఐక్యతకు నిదర్శనంగా వాకాడు ప్రెస్ క్లబ్ ఎన్నికలు

## రహస్య బ్యాలెట్‌తో నూతన కమిటీ ఎన్నిక

## 23 మంది విలేకర్ల ఓటింగ్

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
వాకాడు మండలంలో తొలిసారిగా జర్నలిస్టులందరూ ఒకే వేదికపైకి వచ్చి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలానికి చెందిన 23 మంది విలేకర్లు ప్రత్యక్ష రహస్య బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించి నూతన కమిటీని ఎంపిక చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగడం విశేషంగా నిలిచింది. మండలంలోని జర్నలిస్టులంతా విభేదాలకు తావులేకుండా ఐక్యంగా వ్యవహరించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు విలేకరుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు.



ఎన్నికైన నూతన కమిటీ:
- అధ్యక్షుడు: కుంచం కొండయ్య
- ఉపాధ్యక్షుడు: దామా విజయకుమార్
- ప్రధాన కార్యదర్శి: ఎంబేటీ సురేష్
- ట్రెజరర్ : బట్టా అనీల్ కుమార్
- కార్యదర్శి: మొద్రా రమణయ్య
- సహాయ కార్యదర్శులు: గురవయ్య, దాసరి వెంకటేష్
- పీఆర్‌ఓ: మునిరాజా

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలియజేస్తూ, ప్రెస్ క్లబ్‌ను ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

# పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ని మర్యాదపూర్వకముగా కలసిన పొదిలి హరిప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలనికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొదిలి హరి ప్రసాద్. ఈ రోజు తిరుపతిలో తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కారించి అనంతరం పార్టీ విషయాల గురించి కాసేపు చర్చించారు... వరదయ్యపాలెం మండలంలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను విజయం దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు నాయకులు,



కార్యకర్తలు అందరం సం సిద్ధంగా ఉన్నామని వరదయ్యపాలెం మండలం అభివృద్ధి కార్యక్రమల గురించి చర్చించినట్లు సమాచారం..

# బళ్లారి నుంచి చెన్నైకి వెళుతున్న ఆయిల్ లారీ బోల్తా

ప్రజా భూమి ప్రతినిధి నాగలాపురం.
తిరుపతి జిల్లా నాగలాపురం బైపాస్‌లోని నయారా పెట్రోల్ బంక్ సమీపంలో చెన్నై హైవే పక్కన ఆయిల్ లోడుతో వెళుతున్న బోల్తా పడింది. బళ్లారి నుంచి చెన్నైకి వెళుతున్న లారీ గురువారం వేకువ జామున



ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి గాయాలు తగలలేదు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సునీల్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు తెలుసుకొని విచారిస్తున్నారు.

# కడపలో వేగంగా రూపుదిద్దుకుంటున్న టీడీపీ నూతన కార్యాలయం

## టీడీపీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల
వైఎస్ఆర్ కడప జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న తెలుగు దేశం పార్టీ నూతన జిల్లా కార్యాలయ భవన నిర్మాణ పనులను గురువారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరిశీలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి,ఇతర ముఖ్య నేతలతో కలిసి



ఆయన నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి, పనుల ప్రగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఈ నూతన కార్యాలయం ఒక దేవాలయం లాంటిదని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటానికి ఈ అత్యాధునిక కార్యాలయం ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యాలయ పనులను నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, పర్యవేక్షకులకు సూచించారు. కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యాలయం కీలక భూమిక పోషిస్తుందని జిల్లా పార్టీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాబివుల్లా, మీడియా కోఆర్డినేటర్ శ్రీ జనార్దన్, ప్రముఖ నాయకులు కర్నాటి అమర్, ఇతర ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ఏ ఒక్కరికి ఓటుహక్కు

## రీ వెరిఫికేషన్ కార్యక్రమం వేగవంతం



## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: ఈనెల 31వ తేదీన ముసాయిదాను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ జజూా వివేక్ యాదవ్ పేర్కొన్నారు గురువారం అమరావతి నుండి రాష్ట్ర సీఈవో అన్ని జిల్లాల కలెక్టర్లతో సర్ పొడిగింపు పై రీ వెరిఫికేషన్ అమలపై సూచనలు జారీ చేశారు స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాల్గొన్నారు. రాష్ట్ర సీఈఓ జిల్లా వివరణ కోరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా జిల్లాలో మ్యాపింగ్ లేనివారు 53166 మంది ఉన్నారని, బెంగళూరు, చెన్నై , రాష్ట్రాలకు వలస వెళ్ళినవారు 4% ఉన్నారని, చనిపోయిన వారు 41730 ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు ఓటర్లను తొలగించడం జరిగింది. బూత్ స్థాయి అధికారులు (బీఎలు) ప్రతి కేసును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరికి ఓటు హక్కు రద్దు కాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం, ప్రతి ఇంటికి బిఎల్వలు మూడుసార్లు వెళ్లి సమాచారం సేకరిస్తున్నారని తెలిపారు, డూప్లికేట్ ఓటర్లు 17991 మందిని తొలగించడం జరిగింది . డబల్ ఎంట్రీలు, మృతి చెందిన వారు, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే తొలగించడం జరుగుతూ ఉందని తెలిపారు, ఆచూకీ లేని ఓటర్లను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మోహన్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్, పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలపై వైద్యులకు అవగాహన కల్పించిన డీఎస్పీ మురళి నాయక్

## కమాండ్ కంట్రోల్ సిస్టంకు రూ.లక్ష విరాళం అందించిన డాక్టర్స్ అసోసియేషన్

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సిస్టంపై డీఎస్పీ మురళి నాయక్ వైద్యులకు గురువారం అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళి నాయక్ కమాండ్ కంట్రోల్ రూంలోని సీసీ కెమెరాల పనితీరు, రికార్డింగ్ విధానం, అత్యవసర సమయంలో వాటి ఉపయోగాల గురించి వైద్యులకు వివరించారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో వాహనాల దొంగతనాలను అరికట్టి, దొంగలను గుర్తించినట్లు తెలిపారు. అలాగే మహిళలను వేధించే ఆకతాయిలకు సీసీ కెమెరాల ద్వారా గమనించి బుద్ధి చెప్పినట్లు వివరించారు. అనంతరం పులివెందుల డాక్టర్ అసోసియేషన్ సభ్యులు మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు రూ. లక్ష విలువైన చెక్కును డీఎస్పీ మురళి నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి, వేముల ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితర పోలీసులు పాల్గొన్నారు.

# దళితులపై ఎన్నాళ్ళీ వివక్ష!

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

తరాలుగా దళితులు వివక్షకు గురవుతున్నారనీ, దళిత వాడలు సమస్యల చట్రంలో మగ్గుతున్నాయంటూ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తొట్టంబేడు మండలంలోని బోను పల్లి దళితవాడలో బుధవారం రాత్రి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఏపీ రైతు సంఘం, వ్యవ సాయ కార్మిక సంఘాల నాయకులు సంయుక్తంగా



సామాజిక శంఖారావం పేరిట పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా దళితులతో ముఖాముఖి సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్లు కావస్తున్నా దళితులింకా అంటరానివారుగానే బతకాల్సి వస్తోందని పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. 90 శాతం దళితవాడలు నేటికీ మౌలిక వసతుల అభివృద్ధికి నోచలేదని వాపోయారు. శ్మశానాలు, శ్మశానదారులు లేక దళితులు నేటికీ అంతిమ కష్టాలు అనుభవిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దళితవాడలు, శ్మశానాల అభివృద్ధి పేరిట విడుదలవుతున్న సబ్ ప్లాన్ నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. అవన్నీ అగ్రవర్ణాల జేబుల్లోకి మళ్లుతున్నట్లుగా ఆరోపించారు. ఇకనైనా పాలక ప్రభుత్వాలు స్పందించి సబ్ ప్లాన్ నిధులను దళితవాడల అభివృద్ధికే ఖర్చు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే దళితులను ఐక్యం చేసి దశలవారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం నేత గంధం మణి, కేవీపీఎస్ నాయకులు పెనగడం గురవయ్య, చుట్టు గురవయ్య, రాజా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసిన యువతకు గుర్తింపు కల్పించాలి

## - మంత్రి నారా లోకేష్‌ను కోరిన తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
టీడీపీ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన యువతకు గుర్తింపు కల్పించాలని తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి మంత్రి నారా లోకేష్‌ను కోరారు. బుధవారం ప్రొద్దుటూరులో జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్‌ను గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం పనిచేస్తున్న యువతకు అవకాశాలు కల్పించి, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని కోరినట్లు తెలిపారు. యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు.



# విద్యా ప్రమాణాల పెంపునకు వినూత్న కృషి

**- పదో తరగతి విద్యార్థులకు హిందీ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ**
**- ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక అధ్యయన పుస్తకం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించేలా వినూత్న కృషితో అధ్యయన పుస్తకాలను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.కలెక్టర్ లక్ష్మీశ.. విద్యాశాఖ అధికా రులతో కలిసి గురువారం కలెక్టరేట్‌లో హిందీ స్టడీ మెటీరియల్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యా ర్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ముఖ్యమైన అంశాలను సమగ్రంగా పొందుపరిచిన ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఈ స్టడీ మెటీరి యల్‌ను కూడా క్రమం తప్ప కుం డా అభ్యసిస్తే హిందీ సబ్జెక్టులో మంచి మార్కులు సాధించ డంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యా యులు వినూత్న బోధనా పద్ధతులను అవలంబించడంతో పాటు ఇలాంటి నాణ్యమైన అధ్యయన సామగ్రిని రూపొం దించడం అభినందనీయమన్నారు. ఈ స్టడీ మెటీరియల్‌లో ముఖ్యమైన ప్రశ్నలు, సమాధానాలు, వ్యాకరణ అంశాలు, పరీక్షా విధానానికి అనుగుణమైన సూచనలు పొందుపరిచినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త రమేష్ బాబు, జిల్లా ఉమ్మడి పరీక్షల మండలి (DCEB) కార్యదర్శి ఉమర్ అలీ, హిందీ రిసోర్స్ పర్సన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎంహెచ్‌వో లోకనాథం దయాకర్



మచిలీపట్నం/ప్రజా భూమి ప్రతినిధి
కృష్ణాజిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ( డీఎ ంహెచ్‌వో) బాధ్యతలు స్వీకరించిన పి. లోకనా థం దయాకర్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన డీఎంహెచ్‌వోకు కలెక్టర్ అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం కావాలికలెక్టర్‌తో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో వైద్య సేవల బలోపేతం, ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాథమికంగా చర్చించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (PHC) పనితీరును మరింత మెరుగుపరచాలని, ప్రభుత్వ వైద్య సేవలు ప్రతి ఒక్కరికీ సులభంగా అందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ బాలాజీ దిశానిర్దేశం చేశారు.బాధ్యతాయుతంగా పనిచేస్తాం: డీఎంహెచ్‌వో లోకనాథం దయాకర్ఈ సందర్భంగా నూతన డీఎంహెచ్‌వో లోకనాథం దయాకర్ మాట్లాడుతూ... జిల్లాలో వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత బలోపే తం చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని హా మీ ఇచ్చారు. ఉన్నతాధికారుల సమన్వయంతో, సిబ్బంది సహకారంతో ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే తన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు అప్రమత్తతా చర్యలు తీసుకుంటామని వివరించారు.ఈ మర్యాదపూర్వక భేటీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# కృష్ణజిల్లా కలెక్టర్ డీకే బాలాజిని కలిసిన జిల్లా ప్రొబేషన్ అధికారి టి. జ్యోతి



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజిని జిల్లా ప్రొబేషన్ అధికారి టి. జ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆమె పుష్పగుచ్ఛం అందించి శుభాకాం క్షలు తెలిపారు.అనంతరం జిల్లాలో ప్రొబేషన్ శాఖ ఆధ్వర్యంలో సాగుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, సమాజంలో నేరాల నియంత్రణ, విడుదలైన ఖైదీల పునరావాసం మరియు జువైనల్ జస్టిస్ బోర్డు పరిధిలోని అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు.శాఖాపరమైన ప్రగతిపై చర్చఈ సమావేశంలో జిల్లా ప్రొబేషన్ అధికారి టి. జ్యోతి తమ శాఖ ద్వారా చేపడుతున్న ప్రధాన బాధ్యతలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా:నేరస్థుల ప్రవర్తనలో మార్పు: కోర్టుల ద్వారా ప్రొబేషన్‌పై విడుదలయ్యే నేరస్థులు తిరిగి నేరాల బాట పట్టకుండా వారి ప్రవర్తనను పర్యవేక్షించడం.కౌన్సిలింగ్ సేవలు: నేరాల బారిన పడుతున్న మైనర్లు (జువైనల్స్) మరియు వారి తల్లిదండ్రులకు సరైన కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వారిని సన్మార్గంలో పెట్టడం.పునరావాస కార్యక్రమాలు: శిక్షా కాలం పూర్తి చేసుకుని సమాజంలోకి అడుగుపెడుతున్న మాజీ ఖైదీలు గౌరవప్రదంగా జీవించేందుకు ఉపాధి అవకాశాలు కల్పించడం.కలెక్టర్ ఆదేశాలుజిల్లా ప్రొబేషన్ అధికారి అందించిన వివరాలపై కలెక్టర్ డీకే బాలాజి సానుకూలంగా స్పందించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, నేర రహిత సమాజ స్థాపనకు ప్రొబేషన్ శాఖ పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. యువత తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని, ముఖ్యంగా జువైనల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా అధికారికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. శాఖాపరంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ, కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# సీఈవోకు జిల్లా సర్ కార్యక్రమం పురోగతిని వివరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:



గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్ని కల అధికారి (సీఈవో) వివేక్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగ తిని వివరించారు.ఈ సమావేశంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్)-2026 పురోగతిని సమీక్షించారు. ప్రధానంగా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ (ఏఎస్డిడి) గుర్తించిన ఓటర్ల పునఃధృవీకరణ, నో మ్యాపింగ్ కేసుల పరిశీలన, అనమలీస్ కేసుల పరిష్కారం, ఓటర్ల ఫోటోల నవీకరణ, నాణ్యత తనిఖీ, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, బిఎల్ఓ లతో బుక్ ఏ కాల్ నిర్వహణ వంటి అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇన్చార్జి డిఆర్ఓ ఎస్ పోతురాజు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయి పురస్కారాలు

**- మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు - ఎంట్రీలు పంపేందుకు చివరితేదీ ఆగస్టు 5 - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రతి ఫ్రేమ్ ఒక జ్ఞాపకం.. కాలం మరచిపోయినా. .. ఫొటో మాత్రం ఆ క్షణాన్ని సజీవంగా ఉంచు తుంది. మధుర క్షణాలను శాశ్వతం చేసే ఫొటోగ్ర ఫీలో విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు ఆగస్ట్ 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ తెలిపారు.ప్రపంచ ఫొటోగ్రఫీ సంద ర్భంగా నిర్వహించే పోటీలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, ఫొటో జర్నలిస్టులతో కలిసి గురువారం కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లా పరిధిలోని ఫొటో జర్నలిస్టులు, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, స్టూడియో ఫొటోగ్రాఫర్లు పోటీల్లో పాల్గొనవచ్చునని.. ఫొటోగ్రా ఫర్లు ఆగస్టు 5వ తేదీలోగా తమ ఎంట్రీలు పంపాల్సి ఉంటుంద న్నారు. మూడు విభా గాల్లో పోటీలు నిర్వహించనన్నామని.. మొదటి విభాగంలో జిల్లాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వారసత్వం, పర్యాటకం, సంస్కృతి అంశాల్లో ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నారు. రెండో విభాగంలో యువత, పీ4, ఆర్థికాభివృద్ధి-సంక్షేమం అంశాలు, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతి గా రూ. 10 వేలు,ద్వితీయ బహుమతి కింద రూ. 7 వేలు తృతీయ బహుమతి గా రూ. 4 వేలు నగదు బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక విభాగం నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు విభాగాల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చన్నారు. 2025, జూన్ 12 నుంచి 2026, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలని.. ఫొటో సైజు 12X10 ఉండాలని, ఫొటోలు ఎన్‌టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలని వివరించారు. వాటర్ మార్క్, మార్ఫింగ్ వంటి వాటిని అనుమతించడం జరగదని.. ఉత్తమ ఫొటోల ఎంపిక విషయంలో న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని తెలిపారు. ఒరిజినల్ ఫొటో ఎంట్రీలను డీపీఆర్‌వో కార్యాల యం, స్టేట్ గెస్ట్ హౌస్, విజయవాడ-520002 చిరునా మాకు నేరుగా లేదా పోస్టల్ ద్వారా సమర్పించవచ్చన్నారు. ఇతర వివరాలకు కె.రవి, డివిజనల్ పీఆర్‌వో (9010156550)ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాల శాఖ డీఐపీఆర్వో కేవీ రమణ రావు, డీపీఆర్‌వో టి.నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, విశ్రాంత ఎ.వి.సూపర్వైజర్ వీవీ ప్రసాద్, ఫొటో జర్నలిస్టులు సీహెచ్ విజయభాస్కర్, సీహెచ్ నారాయణరావు, కేవీఎస్ గిరి, జీవీఎస్ రావు పాల్గొన్నారు.

# చంద్రబాబే రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ ఆయన కొడుకు లోకేష్ టీడీపీ పాలిట క్యాన్సర్ గడ్డ

**- వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు దొరికిన అమూల్యమైన ఆస్తి**
**- వైఎస్ జగన్ ని తిట్టడానికే నారా లోకేష్ ప్రొద్దుటూరు పర్యటన**
**- ఆయన పేరు తలచుకోకుండా తండ్రీకొడుకులకు రోజు గడవడం లేదు**
**- వైఫల్యాలకు సమాధానం చెప్పే ధైర్యం లేక వైఎస్ జగన్‌పై వ్యక్తిత్వ హననం**
**- పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమేస్తున్నది కూటమి నాయకులే**
**- నాడు దాల్మియా పెట్టుబడులపై విషం కక్కి ఇప్పుడు భేష్ అంటున్నారు**
**- పారిశ్రామికవేత్తలను ఎవరు వెళ్లగొట్టారో సజ్జన్ జిందాల్‌ని అడిగితే బాగా చెబుతారు**
**- లోకేష్ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలను రెఫరెండం కోరదామా? : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి,ప్రొద్దుటూరు:
వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు దొరికిన అమూల్యమైన ఆస్తి అని, చంద్రబాబు ఈ రాష్ట్రానికి, నారా లోకేష్ టీడీపీకి పట్టిన క్యాన్సర్ గడ్డలు అని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరులోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్ పేరు తలచకోకుండా తండ్రీకొడుకులకు రోజు గడవడం లేదని, వైఫల్యాలకు సమాధానం చెప్పే ధైర్యం లేక వైఎస్ జగన్‌పై వ్యక్తిత్వ హననం చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే నారా లోకేష్ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజల దగ్గర రెఫరెండం కోరదమా అని టీడీపీ నాయకులకు సవాల్ విసిరారు. జగన్‌ని తిట్టి, సొంత డబ్బా కొట్టుకోవడానికే లోకేష్ ప్రొద్దుటూరు పర్యటన పెట్టుకున్నాడని, ఆయన వల్ల నియోజకవర్గ ప్రజలకు ఒరిగింది శూన్యం అని చెప్పారు. రాయలసీమ పట్ల ఏమాత్రం ప్రేమాభిమానాలు లేని కుటుంబం చంద్రబాబుదని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగా రతనాల రాయలసీమ, రాళ్ల సీమగా మారుతోందని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని పండగ చేసి చూపించిన రైతు ప్రేమికుడు, రైతు బాంధవుడు జగనైతే, వ్యవసా యమే దండగ అనేలా రెండేళ్లుగా చంద్రబాబు పాలన సాగుతోందని విమర్శించారు. భూముల కోసం రైతులను వేధిస్తున్న కిరాతకుడు, కీచకుడు చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫైర్ అయ్యారు. "ముఖ్యమంత్రి కొడుకు నారా లోకేష్ ప్రొద్దుటూరికి వచ్చి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారి గురించి నోటికొచ్చినట్టు మాట్లాడేసి పోయాడు. ఆయన వచ్చి పోవడం వల్ల నియోజకవర్గ ప్రజలకు జరిగిన ప్రయోజనం మాత్రం శూన్యం. జగన్ గారి మీద నిందలు మోపి, సొంత డబ్బా కొట్టుకుని పోయాడు. రెండేళ్లుగా నిద్ర లేచించి మొదలు పడుకునే వరకు తండ్రీకొడుకులు జగన్ గారి పేరు ఎత్తకుండా చంద్రబాబు, లోకేష్‌లకు రోజు గడిచింది లేదు. వారికి జగన్ గారిని చూస్తే అంత భయంతో వణికి పోతున్నారు. జగన్ క్యాన్సర్ గడ్డ. జగన్ చిన్నాన్న వివేకానందరెడ్డిని చంపాడు. జగన్ రైతు ద్రోహి. జగన్ కారణంగా పరిశ్రమలన్నీ వెనక్కి పోయాయి. ఇవన్నీ ఆయన్ను తిట్టినవైతే. కూటమి అధికారంలోకి వచ్చాక రెండేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని, పెట్టుబడులు ప్రవాహం మొదలైంది, రైజింగ్ రాయలసీమ అని సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నాడు. జగన్ గారి మీద నిందలు మోపడం, వారి గురించి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆయన పర్యటన కారణంగా ఒరిగింది శూన్యం. పరిశ్రమలు వెళ్లిపోయాయని చెబుతున్న లోకేష్, అసలు దాల్మియాను ఎవరు తీసుకొచ్చారో తెలుసుకోవాలి. అలాంటి పరిశ్రమల మీద చంద్రబాబు, ఎల్లో మీడియా కక్షగట్టి కేసులు పెట్టిన గత చరిత్ర ఏంటో ప్రజలకు తెలుసు. ఆ రోజు దాల్మియా పెట్టుబడులపై విషం కక్కారు. ఇవాళ అదే దాల్మియాను భేష్ అంటున్నారు. పరిశ్రమలు వెళ్లిపోవడం గురించి సజ్జన్ జిందాల్‌ని అడిగితే లోకేష్ కి ఇంకా వివరంగా చెబుతారు. వివేకానందరెడ్డిని చంపాడని మొన్నటిదాకా ఎంపీ అవినాశ్‌రెడ్డి పేరుతో దుష్ప్రచారం చేసిన కూటమి నాయకులు ఇప్పుడు కొత్తగా వైఎస్ జగన్ పేరుతో తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. దేశంలోనే ప్రముఖ దర్యాప్తు సంస్థ సీబీఐ, సుప్రీంకోర్టు వంటి అత్యున్నత న్యాయస్థానం ఈ కేసు విషయంలో చాలా స్పష్టంగా స్పందించాయి. సునీత గారు కాలయాపన చేస్తూ పిటిషన్లు వేస్తున్నారని, ఇకపై దర్యాప్తు అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక ఎవర్నీ విచారించాల్సిన అవసరమే లేదని తేల్చిచెప్పాయి. ఇకపై దీనిపై పరిశోధన, దర్యాప్తు, విచారణ అవసరం లేదని సీబీఐ కూడా చెప్పింది. అయినా లోకేష్, చంద్రబాబు పదే పదే వైఎస్ జగన్ మీద నోటికొచ్చినట్టు మాట్లాడుతూ బురదజల్లుతున్నారు. పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి చంద్రబాబు తెలుగుదేశం పార్టీని లాక్కున్నాడనేది మాత్రమే నిజం. ఇది ప్రపంచం మొత్తానికి తెలిసిన నగ్న సత్యం. ఎన్టీఆర్‌కి ఎవరు వెన్నుపోటు పొడిచారో లోకేష్ చెప్పాలి. వంగవీటి మోహన రంగా, పింగళి దశరథరామ్, మల్లెల బాబ్జీ తదితరుల హత్యలకు కారకులెవరో చంద్రబాబుని అడిగి లోకేష్ తెలుసుకోవాలి. ప్రపంచం మొత్తానికి తెలిసిన నిజాలను కూడా వక్రీకరించడంలో వారు దిట్ట. చెట్టుపేరు చెప్పుకుని కాయలు అమ్ముకునే రకాలు తండ్రీకొడుకులు. జగన్ క్యాన్సర్ గడ్డ లేక రాష్ట్ర ప్రజల ఆశాకిరణమా అనే దానిపై ప్రజల రిఫరెండం కోరదామా? రాష్ట్ర ప్రజలకు దొరికిన అమూల్య సంపద జగన్. భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే నాయకుడు అనేది గత ఐదేళ్ల పాలనతో నిరూపితం అయ్యింది. రాష్ట్రానికి చంద్రబాబు, తెలుదేశం పార్టీకి లోకేష్ క్యాన్సర్ గడ్డలు. లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ పతనం కావడం ఖాయం. గడిచిన ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని పండగ చేసి చూపించిన నాయకుడు వైఎస్ జగన్. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఆర్బీకే సెంటర్లు, ఈ క్రాపింగ్, సున్నా వడ్డీ రుణాలు, క్రాప్ ఇన్సూరెన్స్, రైతు భరోసా, అగ్రి ల్యాబ్‌లు, ఆక్వా రైతుల కోసం అప్సడా, సీఎం యాప్.. వంటి ఎన్నో కార్యక్రమాలతో రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన రైతు ప్రేమికుడు జగన్. కానీ వ్యవసాయాన్ని సర్వనాశనం చేసింది, రైతు రుణమాఫీ పేరుతో వంచించింది, పోలవరం ప్రాజెక్టును ఏటీఎంగా వాడుకున్నది, రైతులకు గిట్టుబాటు ధరలు దక్కకుండా బినామీలతో దళారుల సిండికేట్‌లను నడుపుతున్నది చంద్రబాబు. ఆఖరుకి భూములు ఇవ్వడం లేదని అమరావతిలో రైతుల పొలాలను సర్వనాశనం చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి ఓటేసి తప్పు చేశామని రైతులు నెత్తీనోరు కొట్టుకుంటున్నారు. అధికారం ఉంది కాబట్టి ఏం మాట్లాడినా చెల్లుతుందని లోకేష్ భ్రమ పడుతున్నాడు. రాయలసీమ పట్ల ఏమాత్రం ప్రేమాభిమానాలు లేని కుటుంబం చంద్రబాబుది. సాగునీటి ప్రాజెక్టుల్లో చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగా రతనాల రాయలసీమ, రాళ్ల సీమగా మారుతోంది. రాయలసీమ ప్రజలను చంద్రబాబు సవతి తల్లి బిడ్డలుగా చూస్తున్నాడు. రాయలసీమకు వచ్చిన పరిశ్రమలన్నీ వైఎస్సార్సీపీ హయాంలో వైఎస్ జగన్ కృషితోనే వచ్చాయి. పరిశ్రమలు రాకపోయినా వచ్చినట్టు చంద్రబాబు భ్రమలు కల్పిస్తున్నాడు. సంక్షేమ పాలన అంటూ లోకేష్ చెప్పుకోవడం హాస్యాస్పదం. రెండేళ్లలో 5 లక్షల పింఛన్లు పీకేయడమే తప్ప ఒక్క కొత్త పింఛన్ ఇచ్చిన పాపానపోలేదు. ఆడబిడ్డ నిధి ఊసే లేదు. నిరుద్యోగ భృతి అడ్రస్ లేదు. 50 ఏళ్లకు పింఛన్ గురించి నోరెత్తడం లేదు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు మొదటి ఏడాది ఎగనామం పెట్టారు. కనీసం మూడు సిలిండర్లు కూడా ఇవ్వలేని ప్రభుత్వం సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. ఇవన్నీ చేయకపోగా కరెంట్ చార్జీలు, పెట్రోల్ ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి. ఇంటి పన్నులు పెంచారు. గ్యాస్ రేట్లు పెరిగాయి. వైఎస్సార్సీపీ హయంలో తీసుకొచ్చిన పోర్టులు, మెడికల్ కాలేజీలు, బస్టాండ్‌ల నిర్మాణాలు, ప్రభుత్వ బడుల ఆధునికీకరణ ఆపేసి అభివృద్ధి చేశామని ఎలా చెప్పుకుంటాడు? ఏ నియోజకవర్గంలో కొత్తగా ఏ ఒక్క పని జరగడం లేదు. జరిగేవి కూడా నత్తనడకన సాగుతున్నాయి. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, సాగునీరు.. ఇవన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయి. డాక్టర్ కావాలన్న ఎంతోమంది పేద విద్యార్థుల కలను మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చిదిమేశాడు. బడుల్లో కనీసం బాత్రూమ్‌లు కూడా కట్టడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అలాగే ఉన్నాయి. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మేం చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పే దమ్ము లేకనే వైఎస్ జగన్ గారి మీద వ్యక్తిత్వ హననానికి దిగుతున్నారని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఫైర్ అయ్యారు.

# కీసర రాంబాబు పరామర్శించిన నేతలు

**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిజెపి సీనియర్ నేత**



జగ్గయ్యపేట, ప్రజా భూమి
సీనియర్ బీజేపీ నాయకులు కీసర రాంబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. జయంతి పురం సమీపంలో స్కూటర్‌పై వెళ్తుండగా స్పీడ్ బ్రేకర్ వద్ద ప్రమాదానికి గురయ్యారు. స్పీడ్ బ్రేకర్‌కు హెచ్చరిక రంగు గుర్తులు లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇదే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరు గుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీసర రాంబాబు హెల్మెట్ ధరించి ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే ఆయన ఎడమ భుజం వద్ద ఎముక విరగడంతో గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అన్నెపాగ శ్రీకాంత్, జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు రాజా సంఘటన స్థలానికి చేరుకుని, ప్రాథమిక చికిత్స అనంతరం విజయవాడలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న కీసర రాంబాబును జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరాం , జిల్లా ఇన్‌చార్జ్ తాతాజీ , మన్నె శ్రీనివాసరావు , చైతన్య శర్మ , పైలా సురేష్





, శివ కేదార్ శర్మ తదితరులు పరామర్శించారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

## ముంపు ప్రాంతాల్లో అటవీశాఖ ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం

(ఐఎస్‌పీపీ) ముంపు ప్రభావిత ప్రాంతాల్లో గురువారం అటవీశాఖ ఉన్నతాధికారులు విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. వి.ఆర్.పురం, కూనవరం అటవీ పరిధి లోని ఐఎస్‌పీపీ ముంపు ప్రభావిత ప్రాంతాలను అధికారులు సందర్శించి, అక్కడి పరిస్థితులు, అటవీ సంపదపై ప్రాజెక్టు ప్రభావం, పరిరక్షణ చర్యలు, భవిష్యత్ నిర్వహణపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. అటవీ వనరుల సంరక్షణ, ముంపు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలు, సంబంధిత అధికారుల సమన్వయంతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు పలు సూచనలు చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనతో ముంపు ప్రాంతాల్లో అటవీ సంరక్షణ చర్యలు మరింత వేగవంతం కానున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిల్వీకల్చరిస్ట్, రాజమహేంద్రవరం ఆర్ఎఫ్ఆర్సీ అధికారి, చింతూరు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, కూనవరం సబ్-డీఎఫ్ఓ, కూనవరం ఇన్‌చార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, వి.ఆర్.పురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఇతర అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత నిధులు రూ.3లక్షలతో శానిటేషన్ పనులు : మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడు పట్టణంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో నూజివీడు మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది అదనంగా 65మంది శానిటేషన్ వర్కర్లు, ఆరు ట్రాక్టరు ఏర్పాటు చేసి గురువారం ఉదయం: 6 గంటల నుండి గురువారం అర్ధరాత్రి సమయం వరకూ జరుగుతున్న శానిటేషన్ పనులు పర్యవేక్షించిన మంత్రి రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు పట్టణాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ కు 6ట్రాక్టర్లకు మరియు అదనంగా 65 మంది వర్కర్లను అయ్యే పూర్తి ఖర్చు



నా సొంత నిధులతో ఈ ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ డ్రైవ్ లో నిర్వహించే శానిటేషన్ పనుల నిర్వహణ పర్యవేక్షణకు ఒక్కొక్క వార్డులో ఒక్కొక్క సచివాలయ సిబ్బందిని మరియు శానిటేషన్ మేస్త్రీని అదనపు వర్కర్లను పర్యవేక్షణకు ఏర్పాటు చేసినట్లు మంత్రివర్యులు తెలియజేశారు. నగరంలో ఉన్న కాలి స్థలాలను ఎస్సెన్డ్ భూములు శుభ్రం చేసి పార్కులను ఏర్పాటు చేస్తామన్నారు. శిథి లావ్యవస్థలో ఉన్న భవనాలు గుర్తించి వాటిని మరుమ్మత్తులు చేసి ఆధునిక భవనాలుగా తీర్చిదిద్దా లని అధికారులకు అదేదించారు. పట్టణంలో అన్ని వార్డుల్లో పూర్తిగా శానిటేషన్ చేసి ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పట్టణంలో మురుగు చెత్త, నిల్వలు ఉండకూడదని ఎప్పటికప్పుడు తర లించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని అన్నా రు. మున్సిపల్ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు రైతాంగం, తాగునీటి అవసరాలపై ఎమ్మెల్యే చింతమనేని సమీక్ష



ప్రజాభూమి - దెందులూరు

పోలవరం రైట్ మెయిన్ కెనాల్ విజయవాడ కార్యాలయానికి ఇటీవల పర్యవేక్షక ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గురువారం పెదవేగి మండలం జానంపేట వద్ద ఉన్న పోలవరం కుడి కాలువ ఆక్విడెక్ట్ వద్ద దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గ రైతులకు సాగునీటి లభ్యత, ఏలూరు రూరల్ మండల ప్రజలకు తాగునీటి అవసరాలపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యవేక్షక ఇంజనీర్‌తో చర్చించారు. రైతాంగానికి, గ్రామీణ ప్రజలకు మెరుగైన నీటి సౌకర్యాలు కల్పించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముద్రగడకు నివాళులు అర్పించిన డాక్టర్ చప్పిడి



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

ఉద్యమ నేత మాటకు కట్టుబడే మనస్తత్వం స్వతహాగా కొన్ని మంచి వ్యక్తిత్వ భావాలు ఉన్న మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభ రెడ్డి పరమపదించటం వారి కుటుంబానికి , అభిమానులకు తీరని లోటు అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు. చిన్నప్పటినుంచి ఆయన వారి తండ్రి వీర రాఘవరావు ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా రెండుసార్లు పనిచేశారని నేను కూడా వారి పక్క గ్రామం రామకృష్ణాపురంలో నివసించడం వల్ల వారి పరిచయం ఉన్నట్లు అప్పట్లో చాలామంది వెనుకబడిన బిసి విద్యార్థులకు ఆయన దారి చూపారని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. డాక్టర్ చప్పిడి వెంట తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వ కార్యదర్శి దేవు వెంకన్న పిల్లి శ్రీధర్ చప్పిడి మురళీకృష్ణ సురేష్ తదితరులు ఉన్నారు.

## ఆఖరి కౌన్సిల్ సమావేశంలో 17 అజెండా అంశాలకు ఆమోదం



ప్రజాభూమి - ఏలూరు

మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి (కౌన్సిల్) ఆఖరి సర్వసభ్య సమావేశం గురువారం కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మొత్తం 17 అంశాలతో కూడిన అజెండాపై సభ్యులు స్వల్ప వాదోపవాదాలు జరిపిన అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ఆధ్వర్యంలో నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రాబోయే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అలాగే నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కీలకమైన రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, జ్యూట్ మిల్ ప్రాంతం, శనివారపేట వంతెనల

### నగరాభివృద్ధికి అందరి సహకారమే కారణం: మేయర్



నిర్మాణ పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయని పేర్కొన్నారు. నగరాభివృద్ధిలో పాలకవర్గ సభ్యులందరూ రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేశారని మేయర్ అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఐదేళ్లపాటు కృషి చేశామని తెలిపారు. ఆఖరి కౌన్సిల్ సమావేశం కావడంతో సమావేశం ముగిసిన అనంతరం సభ్యులందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మేయర్ నూర్జహాన్ పెదబాబుతో ప్రత్యేకంగా ఫోటోలు దిగేందుకు సభ్యులు ఆసక్తి చూపించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందని, కలిసి పనిచేసిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

## కే.సత్యన్నారాయణ, వై, జ్యోతి కుటుంబాల పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు కె సత్యన్నారాయణ నూజివీడు పట్టణ మాజీ కౌన్సిలర్ భార్య జ్యోతి ఇటీవల స్వర్గస్తులైన సంగతి తెలుసుకొని, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తన స్వగ్రామానికి స్వయంగా ఇంటీకివెళ్లి తమ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పిన మంత్రివర్యులు. కుటుంబానికి అన్ని విధాలుగా అండ దండగా ఉంటానని, పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. సత్యనారాయణ, జ్యోతిల మరణం తీరని లోటని మంత్రివర్యులు తెలిపారు. కుటుంబానికి తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. పార్టీ అన్ని వేళలా ఆదుకుంటుందని మంత్రివర్యులు అన్నారు. సత్యనారాయణ పార్టీకి ఎనలేని సేవ చేసారని గుర్తుచేశారు. మంత్రివర్యుల వెంట కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జి.ఎస్.రావు కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఇటీవల మరణించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జి.ఎస్.రావు గారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా జి.ఎస్.రావు గారి కుమారుడు గెద్దం శ్రీనివాస నాయుడు, కుటుంబ సభ్యులు గెద్దం సీతారాం, గెద్దం సాయిబాబా, గెద్దం దుర్గాప్రసాద్‌లను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి టీవీ రామారావు, కళ్లేపల్లి ప్రభాత్, నామన చిన్న బురయ్య, కల్లూరి సుబ్రహ్మణ్యం, ఆచూత రాయుడు, రాగు వీర్రాజు, అయితం మణికంఠ, కుప్పల సత్యనారాయణ, ముప్పనపల్లి వీరబాబు, జవ్వాది మణి, బుద్ధల గాంధీ, విజయ్ భాస్కర్, జవ్వాది నాగేంద్ర తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## హైడ్రామా నడుమ అబ్బిరాజుపాలెం ఫెర్రీ వేలంపాట

- టిడిపి,వైసిపి నాయకుల సిండికేట్
- మూడోసారి ఫెర్రి వేలంపేట నిరవధిక వాయిదా
- ఈసారి పోలీస్ ప్రొటెక్షన్‌తో జరుపుతామని ఎంపీడీవో ప్రసాద్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అబ్బిరాజుపాలెం గోదావరి రేవు ఫెర్రీ వేలంపాట లో ఆది నుంచి కూడా హైడ్రామా చోటు చేసు కుంటోంది . మొదటిసారి ఈనెల 9వ తేదీన రూ 13 లక్షలు నుంచి రూ.7: 50 లక్షల వరకు వెళ్లిన ఫెర్రీ వేలంపాట పాడడానికి ఎవరు ముందుకు రాలేదు.. దీంతో పదో తేదీకి వాయిదా వేశారు. 10వ తేదీన సిరిగినీడి శ్రీనివాస్ అనే వ్యక్తి రు.8 లక్షల పదివేల కి ఫెర్రీ వేలం పాట పాడుకున్నారు. అయితే మరుసటి రోజున 10 లక్షలకు పైబడి పాడతానని మరొకరు టెండర్ వేయడంతో మళ్లీ పాట పెడతామని ఇన్చార్జ్ ఎంపిడిఓ జెడివి ప్రసాద్ తెలిపారు. ఆమెరకు 16వ తేదీన మధ్యాహ్నం వేలంపాట నిర్వహిస్తున్న సమయంలో కొందరు వాగ్వాదానికి దిగడంతో వేలంపాటను వాయిదా వేస్తున్నట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో జెడ్ వి ప్రసాద్ ప్రకటించారు. ఆ గ్రామ







కార్యదర్శి బదిలీపై వెళ్లిపోతున్నందున, మళ్లీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన తర్వాత వేలం పాట నిర్వహిస్తామని, ఈసారి అవసరమైతే పోలీస్ ప్రొటెక్షన్ మధ్య వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ ఎంపీడీవో ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు.

**వేలంపాటలో బద్ధ శత్రువులైన పార్టీల సిండికేట్లు :** అబ్బిరాజుపాలెం గోదావరి రేవు ఫెర్రీ వేలంపాట చిత్ర విచిత్రంగా కనిపిస్తోంది. రాజకీయంగా టిడిపి, వైసిపిలు బద్ధ శత్రువులు. అయితే ఫెర్రీ వేలంపాటకు వచ్చేసరికి ఆ రెండు పార్టీలు నేతలు ఒకటైపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది అంటున్నారు. అదే విధంగా బిజెపి, జనసేన పార్టీలు నేతలు కూడా మరో సిండికేట్ గా ఏర్పడి వేలంపాటలో పాల్గొనటం మరో విశేషం.

## కొమ్మ కత్తిరింపులతో మామిడి దిగుబడి పెరుగుతుంది





ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో గురువారం మామిడి రైతులకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్ఎస్ నూజివీడు శాస్త్రవేత్త డాక్టర్ శాలి రాజు మాట్లాడుతూ 10 సంవత్సరాలకు పైబడిన మామిడి తోటల్లో ఎండు కొమ్మలను తొలగించి గొడుగు ఆకారంలో కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచించారు. కత్తిరింపుల అనంతరం కాపర్ ఆక్సీక్లోరైడ్ పిచికారీ చేయడంతో పాటు యూరియా, ఎస్ఎస్‌పీ, పొటాష్, సూక్ష్మ పోషకాలు, ట్రైకోడెర్మా వంటి ఎరువులను శాస్త్రీయ మోతాదులో వినియోగించాలని తెలిపారు. కలుపు మొక్కల నివారణ, వేపనూనె పిచికారీ, జిగురు అట్టలు వంటి సమీకృత సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా పురుగుల నివారణతో పాటు దిగుబడి, పండ్ల నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె. షాజా నాయక్ రైతులకు ఉద్యాన శాఖ పథకాలపై అవగాహన కల్పించారు. మండల ఉద్యానాధికారి కే. జ్యోతి ప్రియాంక, వీహెచ్ఏ నాగాంజనేయులు, ఆర్ఎస్కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

## తల్లాడ శ్రీనివాసరావు దంపతులకు ఘన సన్మానం

చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో నూజివీడు నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమావేశంలో నూజివీడు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షుడుగా ఎన్నికైన తల్లాడ శ్రీనివాసరావు దంపతులను రాష్ట్ర గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చలపాటి వెంకటేశ్వరరావు రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పోసిన చెంచు రామారావు రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మరీదు శివరామకృష్ణ రాష్ట్ర గౌడ సంఘం యూత్ అధ్యక్షులు చింత అనిల్ కృష్ణారావు పాలెం ఎంపీటీసీ చింత గుంట్ల వెంకటేశ్వరరావు చాట్రాయి మండలం గౌడ సంఘం అధ్యక్షులు భూబత్తుల చెన్నారావు గౌడ పెద్దలు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గౌడ సంఘ పెద్దలు మాట్లాడుతూ తల్లాడ శ్రీనివాసరావు నాయకత్వంలో నూజివీడు నియోజకవర్గం గౌడ సంఘం బలోపేతం అవుతుందని వారు తెలిపారు.

## అట్టహాసంగా "కోనసీమ క్వాయర్ కాంక్లేవ్"ని ప్రారంభించిన కలెక్టర్ : ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామంలోని వేదిక కన్వెన్షన్ హాల్లో సదస్సును నిర్వహించడం జరిగినది. కోనసీమలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం స్థానిక రైతులకు, పారిశ్రామికవేత్తలకు కొత్త మార్కెట్ అవకాశాలను చూపడం ఈ సదస్సు యొక్క ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వివరించడం జరిగింది. జిల్లాలో తయారవుతున్న కొబ్బరి ఉత్పత్తులను ఆన్లైన్ వేదిక ద్వారా దేశవ్యాప్తంగా విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే ఉత్సవాల్లో ప్రత్యేక ప్రదర్శన ద్వారా స్థానిక ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా కడియం నర్సరీలకు అవసరమైన కొబ్బరి పొట్టు ఉత్పత్తిని పెంచేందుకు పరిశ్రమలను స్థాపించే వారికి ప్రభుత్వం తర



పున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కొబ్బరి ఉత్పత్తుల ప్రదర్శన ఈ సదస్సులో ఏర్పాటుచేసిన కొబ్బరి ఉత్పత్తుల ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. డిఆర్‌డిఏ, హార్టికల్చర్ విభాగాల సహకారంతో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొబ్బరి పీచుతో చేసిన గృహాలంకరణ వస్తువులు పర్యావరనహిత ఉత్పత్తుల గురించి నిర్వాహకులు సందర్శకులకు వివరించారు. ఈ కీలక సదస్సుకు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ వైకోం నైధియా దేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు కేరళ క్వాయర్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ మరియు సమీర్ కృష్ణ తమిళనాడుకు చెందిన పారిశ్రామికవేత్త అజిత్ ముందాయి ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సూచనలు అందించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాతో పాటు పరిసర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు తరలివచ్చారు. కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ పి. దామోదర్ రెడ్డి ఇన్స్టలేషన్ అధికారిగా విచ్చేసి రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లుకు 2026-27 సం.నికి అధ్యక్షులుగా గుడాల హరిబాబు, కార్యదర్శిగా ఎస్. ఎస్. ఆర్. నాగార్జున రావు. కోశాధికారిగా ఆరుమిల్లి సురేష్ మరియు ఇతర కార్యవర్గ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పోలియో మహమ్మారిని భూమి పై నుండి పారద్రోలడానికి సమాజ సంక్షేమానికి రోటరీ క్లబ్బులు ఎనలేని సేవలు చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు చేగొండి హరి రామ జోగయ్య మాట్లాడుతూ రోటరీ సేవలు అభినందనీయమని వీటిని అన్ని ప్రాంతాలకు విస్తృతపరచడం ఎంతైనా అవసరం





అని ఈ సేవా కార్యక్రమాల్లో తన వంతుగా పేద విద్యార్థిని చదివించుటకు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి. వృద్ధులకు నూతనవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి కిరణ్ కుమార్. డి జి ఎన్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్, అసిస్టెంట్ గవర్నర్ మైగాపుల రాంబాబు. పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ కోసూరు రామకృష్ణ ఆనందరాజు, పాస్ట్ సెక్రెటరీ పోతాబత్తుల సత్యనారాయణ. పాస్ట్ కోశాధికారి గన్న బత్తుల శ్రీనివాసరావు, క్లబ్ పూర్వాధ్యక్షులు మద్దాల రాంప్రసాద్, షేక్ పీర్ సాహెబ్, కావలి నగేష్, ఇమ్మిడి రాజేష్, కటారి నాగేంద్ర కుమార్, పెనుమాక రామ మోహన్ రావు, మద్దాల వాసు, ముత్యాల శ్రీనివాస్, కోటి రామచంద్ర రాజు, జక్కంపూడి కుమార్ పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
శుక్రవారం 17, జూలై 2026

# దంపతుల మధ్య ఘర్షణ.. భర్త ప్రాణాలు కోల్పోయిన ఘటన

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామంలో దంపతుల మధ్య జరిగిన ఘర్షణలో భర్త ప్రాణాలు కోల్పోయిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కనక లింగేశ్వరరావు తన సోదరుడితో కలిసి ఉదయం గిత్తలు కొనుగోలు చేసేందుకు వెళ్లగా, పిల్లల ఫీజులు, ఇంటి ఖర్చులు ఉన్నందున గిత్తలు కొనవద్దని భార్య నాగసాయి గంగాభవాని సూచించింది. అయినప్పటికీ గోపాలపురంలో రెండు గిత్తలు కొనుగోలు చేసి ఇంటికి రావడంతో ఈ విషయమై భార్యాభర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని పెనుగులాటకు దారితీసింది. ఈ క్రమంలో గంగాభవాని చేతిలో ఉన్న కూరగాయలు కోసే చాకు లింగేశ్వరరావు ఎడమ రిబ్స్ భాగంలో గుచ్చుకోవడంతో తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే అతడిని బండారుగూడెంలోని ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు, అనంతరం చిన్న ఆవుటపల్లిలోని పిన్నమనేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం 1.10 గంటలకు మృతి చెందినాడు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దేశానికే దిక్సూచిగా 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'

- మంత్రి కందుల దుర్గేష్
- ఢిల్లీ 'ఫెయిత్' కాన్ క్లేవ్-2026లో ఏపీ టూరిజం వైభవం..జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రగతి ప్రస్థానాన్ని చాటిచెప్పిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- భారత దేశంలో అన్ని అద్భుతాలు ఏపీలో కొలువయ్యాయి అంటూ ఫెయిత్ కాన్ క్లేవ్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఆంధ్రప్రదేశ్.. జీడీపీ వృద్ధి, ఉద్యోగాలే లక్ష్యంగా మంత్రి కందుల దుర్గేష్ రోడ్ మ్యాప్ ప్రకటన
- పెట్టుబడుల స్వర్గధామంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు రండి.. భాగస్వామ్యాలు నెలకొల్పండి..







ప్రజాభూమి ప్రతినిధి – న్యూఢిల్లీ/అమరావతి

సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు అన్నట్లుగా.. "పర్యాటకమే భవిష్యత్ ప్రగతి చక్రం" అని నమ్ము తూ ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. జులై 16,17 తేదీల్లో న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌లో ఇన్ క్రెడిబుల్ ఇండియా..ఇన్ వ్యాలబుల్ ఎకనా మిక్స్ అంశంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న "ఫెయిత్ టూరిజం కాన్ క్లేవ్ 2026" సదస్సులో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని ప్రసంగించారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధు,జమ్మూ అండ్ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా,అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక, విద్యా, గ్రామీణ పనులు, పార్లమెంటరీ వ్యవహారాలు మరియు గ్రంథాలయాల శాఖ మంత్రి పాసాంగ్ దోర్జీ సోనా, కేంద్ర పర్యాటక శాఖ అదనపు కార్యదర్శి ఓ డైరెక్టర్ జనరల్ సుమన్ బిల్లా మరియు జాతీయ, అంతర్జాతీయ పర్యాటక రంగ విధాన నిర్ణేతలు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు హాజరైన ఈ ఉన్నత స్థాయి వేదికపై ఆంధ్రప్రదేశ్ అద్భుత పర్యాటక సామర్థ్యాన్ని, భవిష్యత్ కార్యాచరణను ఆయన అత్యంత సమర్థవంతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో రూపొందించిన 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047' ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పర్యాటక పటంలో అగ్రగామిగా నిలపడమే తమ సంకల్పమని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న 'వికసిత్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా, స్థానిక సమాజాల భాగస్వామ్యంతో పర్యావరణహిత, సుస్థిర పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక వైవిధ్యాన్ని వివరిస్తూ, భారతదేశంలోని అన్ని అద్భుతాలు ఏపీలో కొలువై ఉన్నాయని ("ఎవ్రీ బిట్ ఆఫ్ ఇండియా ఈజ్ ఇన్ ఆంధ్రప్రదేశ్")పేర్కొన్నారు. 1,054 కి.మీ.లతో దేశంలోనే 3వ అతిపెద్ద సముద్ర తీరం, 283 బీచ్ లున్నాయని,తిరుమల సహా 80,000కు పైగా దివ్య ఆలయాలు తమ సొంతమని పేర్కొన్నారు. అంతేగాక 13 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, 3 జాతీయ పార్కులు, దేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వ్, విస్తారమైన బ్యాక్ వాటర్స్ (దేశంలో 2వ స్థానం) కలిగిన రాష్ట్రం ఏపీ అని తెలిపారు.లేపాక్షి, తిరుమల కొండలు, ఎర్రమట్టి దిబ్బలు వంటి ప్రాంతాలు యునెస్కో తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకున్నాయని వివరించారు. ప్రధానంగా ఆధ్యాత్మిక (తిరుపతి, అహోబిలం, శ్రీశైలం, సింహాచలం), బౌద్ధ (అమరావతి, నాగార్జునకొండ, తొట్ల కొండ, బొజ్జన కొండ), వారసత్వ (లేపాక్షి, గండికోట, ఉండవల్లి గుహలు, చంద్రగిరి కోట), ఎకో టూరిజం (అరకు, మారేడుమిల్లి, కొండకర్ల ఆవ,పులికాట్ సరస్సు), అరుదైన రుచులు (పూతరేకులు, చేపల పులుసు, రాగి సంగటి, బొంగు చికెన్), కళలు-చేనేత (కొండపల్లి బొమ్మలు, కలంకారీ, నిమ్మలకుంట తోలుబొమ్మలాట,కోనసీమ ప్రభల తీర్థం), సాహస క్రీడల్లో భాగంగా రాక్ క్లైంబింగ్, స్కూబా డైవింగ్, సర్ఫింగ్, బౌల్డరింగ్, బీచ్ టూరిజం(సూర్యలంక, విశాఖ, పేరుపాలెం,సీతపాలెం, కోనసీమ బ్యాక్ వాటర్) వంటి సకల పర్యాటక అనుభూతుల సమాహారమే ఆంధ్రప్రదేశ్ అని మంత్రి కందుల దుర్గేష్ ఢిల్లీ వేదికగా గర్వంగా ప్రకటించారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వ తీసుకున్న విప్లవాత్మక చర్యల వల్ల పర్యాటకుల రాక రికార్డు స్థాయికి చేరిందని మంత్రి కందుల దుర్గేష్ గణాంకాలతో వివరించారు.2023--24లో 28.58 కోట్లుగా ఉన్న పర్యాటకుల సంఖ్య, 2025--26 నాటికి 36.42 కోట్లకు చేరిందని తెలిపారు. దేశీయ పర్యాటకుల సంఖ్య 28.56 కోట్ల నుండి 36.39 కోట్లకు పెరిగిందని, దేశంలోనే 4వ స్థానంలో ఉన్నామన్నారు. విదేశీ పర్యాటకుల సంఖ్య 1.70 లక్షల నుండి రికార్డు స్థాయిలో 2.72 లక్షలకు పెరిగిందని, గత ఏడాదిలోనే ఏకంగా 48.63% వృద్ధి నమోదు కావడం విశేషమని పేర్కొన్నారు. ఏపీలో టూరిజం ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించడంతో పాటు, అత్యంత పారదర్శకమైన 'నూతన పర్యాటక పాలసీ 2024-29'ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ. 19,693 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించగా.. ఇప్పటికే రూ. 9,200.73 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులు మంజూరయ్యాయని తద్వారా 7,994 క్లాసిఫైడ్ హోటల్ గదులు అందుబాటులోకి రానున్నాయని స్పష్టం చేశారు..క్యాపిటల్ సబ్సిడీ, 100% స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్, 100% భూ మార్పిడి ఛార్జీల మినహాయింపు, పారిశ్రామిక ధరలకే విద్యుత్ సరఫరా, జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, సింగిల్ విండో అనుమతులను అందిస్తున్నామన్నారు. పర్యాటక రంగాన్ని అన్ని రంగాలతో అనుసంధానిస్తూ దేశంలోనే మొట్టమొదటిసారిగా సమగ్ర పాలసీ వ్యవస్థను తీసుకొచ్చినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అడ్వెంచర్ టూరిజం గైడ్‌లైన్స్ 2025 ద్వారా ల్యాండ్, వాటర్, ఎయిర్ స్పోర్ట్స్ కోసం కఠినమైన భద్రతా ప్రమాణాలు తెచ్చామని, క్యారవాన్ టూరిజం పాలసీ ద్వారా 25 క్యారవాన్ పార్కుల నిర్మాణం, 150 క్యారవాన్ల మొబిలైజేషన్ ద్వారా 5,000 స్థానిక ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. హోమ్‌స్టేలు మరియు బీడబీ పాలసీ ద్వారా ఐదేళ్లలో 10,000 హోమ్‌స్టేల ఏర్పాటు, 50,000 ఉద్యోగాలు, 20,000 కుటుంబాలకు ఉపాధి నైపుణ్యాల శిక్షణ అందించనున్నామన్నారు. ఎంప్లాయ్‌మెంట్ ఇన్సెంటివ్ పాలసీ ద్వారా రాబోయే ఐదేళ్లలో పర్యాటక రంగాన్ని నమ్ముకుని 3 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. పర్యాటక రంగంలో కొత్తగా ఉద్యోగాలు కల్పించే సంస్థలకు, ఆయా సంస్థలు చెల్లించాల్సిన ఈపీఎఫ్, ఈఎస్ఐ యజమాన్య వాటాను ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుందని తెలిపారు. ఇవే గాక బీచ్ షాక్స్ పాలసీ, రాష్ట్రంలో పెద్ద ఎత్తున అంతర్జాతీయ, జాతీయ సంగీత కచేరీలు, ఈవెంట్లను నిర్వహించడానికి కాన్సెర్ట్ పాలసీ, ఫిల్మ్ టూరిజం పాలసీ, చారిత్రక కట్టడాల పరిరక్షణలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ అడాప్ట్ ఎ మాన్యుమెంట్ గైడ్‌లైన్స్ మరియు పర్యాటక ప్రాంతాల సహజ సిద్ధమైన అందాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ల్యాండ్‌స్కేప్‌ను కాపాడుతూ డెస్టినేషన్ వ్యూ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.పర్యావరణానికి హాని కలగకుండా పర్యాటకాన్ని ప్రోత్సహించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పర్యాటకులకు స్థానిక సంస్కృతిని దగ్గరుండి పరిచయం చేసే గైడ్‌లు/హోస్ట్‌ల వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు.పర్యాటక రంగంలో ఉన్న ఏజెన్సీలు, ఆపరేటర్లను నేరుగా పర్యాటక శాఖతో అనుసంధానం చేస్తూ ఒక అధికారిక "వెరిఫైడ్ పార్ట్నర్ నెట్‌వర్క్"ను ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకులు ఎక్కువ రోజులు రాష్ట్రంలో గడిపేలా విశాఖపట్నం, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలను ఏడు ప్రధాన 'యాంకర్ హబ్‌లుగా' మార్చామని మంత్రి దుర్గేష్ తెలిపారు. టెంపుల్, క్రూయిజ్, బౌద్ధ, ఎకో, బీచ్, రివర్ మరియు సీప్లేన్ సర్క్యూట్ల ద్వారా పర్యాటకాన్ని సుసంపన్నం చేస్తున్నామన్నారు. అదే విధంగా చేనేత, జియోగ్రాఫికల్ ఇండికేషన్ (+×) ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ క్రమంలో ధర్మవరం, మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ చీరలు, శ్రీకాళహస్తి-మచిలీపట్నం కలంకారీ కళలు, ఏటికొప్పాక-కొండపల్లి బొమ్మలు, బొబ్బిలి వీణ, అరకు కాఫీ, ఆత్రేయపురం పూతరేకులు వంటి జీఐ గుర్తింపు పొందిన మన సంస్కృతీ వారసత్వ ఉత్పత్తులను పర్యాటక అనుభూతిలో భాగం చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 3 అంతర్జాతీయ (విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి), 3 దేశీయ (రాజమహేంద్రవరం, కడప, కర్నూలు) విమానాశ్రయాలతో పాటు, 700కు పైగా రైల్వే స్టేషన్లు, బలమైన జాతీయ రహదారుల నెట్‌వర్క్ ఉందన్నారు. కృష్ణా, గోదావరి నదులపై రివర్ క్రూయిజ్ టూరిజంను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సంవత్సరమంతా పర్యాటక పండుగ వాతావరణం ఉండేలా క్యాలెండర్‌ను సిద్ధం చేశామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. "హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్" ప్రచారంలో భాగంగా... వెడ్డింగ్స్ (డెస్టినేషన్ వెడ్డింగ్స్), ఎక్స్పీరియన్సెస్, కల్చరీ (వంటకాలు), మరియు మైస్ (వీ×జజు – మీటింగ్స్) అనే నాలుగు ప్రధాన స్తంభాలపై దృష్టి పెట్టామన్నారు. "ఆంధ్రప్రదేశ్ కేవలం చూడదగిన ప్రదేశం కాదు.. అదొక పరిపూర్ణ జీవన అనుభూతి. ఆధ్యాత్మికత, సముద్రతీరం, సంస్కృతి, ప్రకృతి సంపద, రుచులు మరియు వ్యాపార అనుకూలత కలిసిన అద్భుత వేదిక. ఆంధ్రప్రదేశ్‌కు రండి.. భాగస్వామ్యాలు నెలకొల్పండి.. ప్యాకేజీలు రూపొందించండి.. పెట్టుబడులు పెట్టండి. మీతో కలిసి ప్రయాణించేందుకు ఏపీ టూరిజం సిద్ధంగా ఉంది" అని మంత్రి కందుల దుర్గేష్ ఢిల్లీ వేదికగా ఇన్వెస్టర్లను ఆత్మీయంగా ఆహ్వానించారు.

# పారా లీగల్ వాలంటీర్స్ కోసం దరఖాస్తు

ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారు రూపొందించిన పారా లీగల్ వాలంటీర్స్ పథకం కింద ఒక సంవత్సరం కాలం పారా లీగల్ వాలంటీర్స్ గా పని చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని రామచంద్రపురం అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి బి హెచ్ వి లక్ష్మీ కుమారి పేర్కొన్నారు ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రపురం అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు పరిధిలో గల స్త్రీ పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాసుదారులు మెట్రిక్యులేషన్, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి 18 సంవత్సరాలు నిండినవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 18ఆగస్టు 2026 తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ఎంపిక జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, వివరాలు కొరకు చైర్మన్ మండల న్యాయ సేవాధికార సంస్థ రామచంద్రపురం వారిని సంప్రదించాలని ఈసందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# ఏఎస్ డి జాబితాలోని పేర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్, మాపింగ్ ఈనెల 18వ తేదీలోగా నూరుశాతం పూర్తి చేయాలి
- ఎస్ ఐ ఆర్ పై అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్, మాపింగ్ ఈనెల 18వ తేదీలోగా నూరుశాతం పూర్తి చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమం ప్రగతిపై ఈఆర్ఓ లు, ఏ ఈఆర్ఓ లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమంలో భాగంగా ఏఎస్ డి (అబ్సెంట్, షిఫ్టింగ్, డెత్) జాబితా ఓటర్ల జాబితాలో 5. 7 శాతం వరకు ఉన్నాయని, ఆయా పేర్లకు సంబంధించి వివరాలను వెంటనే సేకరించి తగు చర్యలు తీసుకోవాలని జేసీ ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. జిల్లాలో 16 లక్షల 44 వేల 193 మంది ఓటర్లకు గాను 94. 25 శాతం మేర 15 లక్షల 49 వేల 511 ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటైజేషన్ చేయడం జరిగిందన్నారు. ప్రతీ బి ఎల్ ఓ దగ్గర వారి పరిధిలోని ఓటర్ల జాబితా సిద్ధంగా ఉండాలని, జాబితాలో ఎన్యూమరేషన్ ఫారంల డిజిటైజేషన్, మాపింగ్ వివరాలు నమోదు చేసి ఉండాలన్నారు. అన్ని నియోజకవర్గాలలో బి ఎల్ ఓ స్థాయిలో తయారుచేసిన (ఎస్ ఎ డి ) రిజిస్టర్ను సంబంధిత బిఎల్ఓ., తహసీల్దార్, ఎంపిడిఓ లు సంతకం చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, స్వర్ణ గ్రామ/వార్డ్ సచివాలయాలు ప్రత్యేక అధికారి నాయుడు, ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, బిఎల్ఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ర్యాలి గ్రామాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ప్లాస్టిక్ ఫ్యాక్టరీ కాలుష్యం

- అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు దుర్వాసన, పొగతో గ్రామ ప్రజల తీవ్ర ఇబ్బందులు
- కాలుష్య నియంత్రణ అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని గ్రామస్థుల డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి-అంకంపాలెం రహదారిపై ఉన్న ప్లాస్టిక్ సంచుల తయారీ ఫ్యాక్టరీ నుంచి రాత్రిపూట విడుదలవుతున్న పొగ, దుర్వాసన కారణంగా ర్యాలీ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అర్ధరాత్రి తర్వాత నుంచి తెల్లవారు జాము వరకు ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న పొగ గ్రామమంతా వ్యాపించి, మంచులా కమ్మేస్తోందని వారు చెబుతున్నారు. ఈ కాలుష్యం ప్రభావం మెర్ల వీధి, గుడిమేరక, వెంకటేశ్వర నగర్, బుల్లియ్య రేవు పిటకా వీధి తదితర ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇళ్లలో కిటికీలు, తలుపులు మూసుకున్నప్పటికీ దుర్వాసన లోపలికి వస్తోందని, శ్వాస తీసుకోవడమే ఇబ్బందిగా మారుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారిపై ఈ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. దీర్ఘకాలం ఇలాంటి కాలుష్య వాతావరణంలో జీవిస్తే శ్వాస సంబంధిత సమస్యలు, అలర్జీలు, చర్మ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తచేస్తున్నారు. పర్యావరణానికి హానికరమైన పరిశ్రమలు నివాస ప్రాంతాలకు దూరంగా, నిర్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు, కాలుష్య నియంత్రణ శాఖ, స్థానిక ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపించడం వల్ల ఫ్యాక్టరీ నిర్వాహకులు నిర్లక్ష్యంగా కాలుష్యాన్ని బయటకు విడుదల చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫ్యాక్టరీలో కాలుష్య నియంత్రణ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? వ్యర్థ వాయువులను శుద్ధి చేసే వ్యవస్థ ఉందా? పర్యావరణ ప్రమాణాలను పాటిస్తున్నారా? అనే అంశాలపై సంబంధిత శాఖలు వెంటనే తనిఖీలు నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, రెవెన్యూ, పరిశ్రమల శాఖలు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పెద్దఎత్తున ప్రజా ఉద్యమానికి దిగాల్సి వస్తుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే పరిశ్రమల లాభాలు ముఖ్యమా? లేక కాలుష్య రహిత గ్రామం కోసం అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగంలో దళితులకు అన్యాయం

- చట్టం ముందు అందరూ సమానమే.. దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగాలి
- నిందితులందరిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి – జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెం గ్రామంలో యువకుడు అనెం సాయిపై జరిగిన అత్యంత దారుణ హత్య రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని, గంజాయి మత్తులో ఉన్న కొందరు వ్యక్తులు అత్యంత కిరాతకంగా ఈ హత్యకు పాల్పడడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. కుటుంబానికి అండగా నిలిచిన ఏకైక వ్యక్తి అనెం సాయిని ఇంటి నుంచి బయటకు పిలిచి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనను అత్యంత తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు పలుమార్లు న్యాయం కోరుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఒక వ్యక్తిపైనే కేసు నమోదు చేసి, మిగిలిన అనుమానితులను వదిలేయడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఇంతటి ఘోరమైన ఘటనను ఒక్క వ్యక్తి చేయడం సాధ్యమేనా అనే సహజ సందేహానికి కూడా పోలీసులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పేద కుటుంబానికి చెందిన బాధితుడి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ధనికులు లేదా పలుకుబడి ఉన్నవారికి ఒక విధంగా, సామాన్యులకు మరో విధంగా చట్టం అమలు చేస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించే ఈ కేసులో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమగ్ర దర్యాప్తు చేపట్టి, కుట్రలో



పాల్గొన్న ప్రతి ఒక్కరినీ వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే జిల్లా ఎస్పీని కలిసి, న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని చిర్ల జగ్గిరెడ్డి హెచ్చరించారు.